ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
11-9-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 224 పేజీలు: 12 వెల: 6.50

మణిపూర్‌లో మళ్లీ పెరుగుతున్న హింస

సుప్రీం ఉత్తర్వులను ధిక్కరించిన వైద్యులు

5లో


విజయవాడ- హైదరాబాద్ 65వ జాతీయ రహదారిపై ఐతవరం వద్ద మున్నేరు వరద దృశ్యం(ఫైల్)


## విజయవాడ- హైదరాబాద్ 65వ ఎన్‌హెచ్ ఎత్తుపెంపు

### వరదబారిన పడకుండా చర్యలు
### హైదరాబాద్ వైపు స్తంభిస్తున్న రాకపోకలు

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ- హైదారాబాద్ 65వ జాతీయ రహదారి ఎత్తు పెంపునకు జాతీయ రహదారుల ప్రాధి కార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) నిర్ణయించుకుంది. మున్నేరు వరద వచ్చిన ప్రతిసారీ నందిగామ శివారు అయితవరం వద్ద విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారి ముంపుకు గురవుతుంది. 2003లో జాతీయరహదారిని నాలుగులైన్లుగా విస్తరించినప్పుడు డిజైనింగ్‌లోపం కారణంగా అయితవరం వద్ద తరుచు రోడ్డు ముంపునకు గురవుతుందనే విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో వరద ముంపునకు >>2

# చెరువులను మింగితే ఖబడ్దార్

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చెరువులు,వాగులు,కాల్వల స్థలాలను కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై చర్యలుంటాయని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.కబ్జాచేసిన భూముల్లో కట్టడాలపై విచారణ చేయిస్తామని,వాటి కూల్చి వేయడానికి వెనుకంజ వేయమని స్పష్టం చేసారు. విజయవాడ నగరానికి తీవ్ర నష్టం కలిగించేందుకు చేసిన కుట్రదారులు తప్పించుకోలేరన్నారు. గత ప్రభుత్వం బుడమేరుపై అనుసరించిన విధానాలతో లక్షలాది మంది ప్రజలు బాధలు పడ్డారన్నారు.గత ప్రభుత్వాదినేత పాపాలు శాపాలుగా మారాయని పునరుద్ఘాటించారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయవాడలో వరదలపై యుద్ధం చివరి దశకు వచ్చిందన్నారు. నేటి సాయంత్రానికి ముగిస్తే,ఇక రాష్ట్ర పునర్నిర్మాణంపై దృష్టిపెడతామన్నారు.10రోజుల్లో విజయవాడ నగరాన్ని సాధారణ స్థితికి తీసుకుని వచ్చామన్నారు.సింగ్‌నగర్‌లో వరద వచ్చిన మొదటి రోజు తాను పర్యటించినప్పటికి, ఇప్పటి పరిస్థితుల్లో చాలా పురోగతికి కల్పించిందన్నారు. మొదటి రోజున ప్రజలు చాలా బాధగా ఉండటం తాను చూసానన్నారు.ఇప్పుడు ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న పూర్తి నమ్మకం తాను చూస్తున్నానన్నారు.ప్రజలు సర్వస్వం కొల్పోయారు. వారిని ఆదుకుంటామన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో చాలా గృహాలు దెబ్బ తిన్నాయన్నారు. దగ్గరదగ్గర 1.50లక్షల ఇళ్ళు కొంత మేరకు దెబ్బతిన్నట్లు తెలిపారు.ఇళ్ళలో చెడిపోయిన వస్తువులు రిపేర్ చేసేందుకు అవసరమైన ప్లంబర్, ఎలక్ట్రీషియన్,కార్పెంటర్ తదితరులు కావాలంటే



### వాగులు, కాల్వల స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు
### అక్రమ కట్టడాలను వదిలిపెట్టం
### గత ప్రభుత్వ తప్పిదాలే విజయవాడకు శాపం
### వరద బాధలు తగ్గాయి, ఇక రాష్ట్ర పునర్నిర్మాణంపై దృష్టి: సిఎం చంద్రబాబు

ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సెల్‌ఫోన్ వినియోగించడం నేర్చుకోవాలన్నారు. అర్బన్ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతామన్నారు. తద్వారా ఇంటి వద్దే అన్ని సేవలు అందుతాయన్నారు.వరదల వల్ల కట్టు బట్టలు తప్ప అన్ని పోగొట్టుకోవడం శోచనీయ మన్నారు.ఆప్కో, ఇతర త్రా సంస్థల దగ్గర ఎన్ని దుస్తులు ఉంటే అన్ని తెప్పించి ఇస్తామన్నారు.ఇంట్లో ఉండే వారికి తలా ఒక జత దుస్తులు అందజేస్తామన్నారు.ఎప్పుడు లేని విధంగా ఇళ్ళలో ఫైర్ ఇంజిన్లతో బురద తొలిగిస్తున్నామన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలన్నారు. ఎవ్వరు అధైర్యపడవద్దన్నారు. విజయవాడను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుంటామన్నారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు హెలికాప్టర్లు,డ్రోన్లు ద్వారా ఆహారం సరఫరా చేసామని తెలిపారు. సకాలంలో నిత్యావసర వస్తువులు డ్రైఫుడ్ అందించామన్నారు. కూరగాయలు రూ.2,రూ.5, రూ.10కే కిలో ఒక్కొంటికి అందిస్తున్నామన్నారు. ప్రజలు కష్టాలో ఉన్నప్పుడు వారికి శక్తిని, భరోసాను ఇస్తామన్నారు.విపత్తు సమయంలో డబ్బులు గురించి కాదు, మానవత్వం గురించి,మనిషి గురించి ఆలోచిస్తామన్నారు. చివరికి ప్రతి వ్యక్తి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌కు ప్రజల స్పందించాలని కోరారు. ప్రజలు అభిప్రాయం తోలిపితేనే తమకు వాస్తవాలు తెలుస్తాయన్నారు. తద్వారా నాణ్యమైన సేవలు అందించేందుకు ఐఏఎస్ అధికారులు, పోలీసులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది రేయింబవళ్ళు సేవలందిస్తున్నారన్నారు. వారం >>2

# కరెంటు వస్తువులకు రిపేర్లు చేయిస్తాం

### వరదలతో కలిగిన నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేస్తుంది..
### సరకుల పంపిణి కూడా త్వరగా పూర్తి
### 10వ రోజు వరద ప్రాంతాల్లో పర్యటించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదలకు విద్యుత్తు వినియోగ వస్తువులను కొల్పోయిన వారికి వాటిని మరమ్మత్తులను ప్రభుత్వమే రాయితీపై చేయిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.వీటితో పాటు ఇతరంశాల్లోను ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందన్నారు. వివిధ రకాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో విజయవాడలోని ఏన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు.వరదలతో ప్రజల ఇళ్ళలోని ఎలక్ట్రానిక్ వస్తువులు బాగు చేసేందుకు ముందుకు రావాలన్నారు.స్పేర్ పార్ట్స్ రాయితీపై అందించాలన్నారు.ఎలక్ట్రానిక్ కంపెనీల సేవల బృందాలు ఒకే వేదిక మీదకు వచ్చి సర్వీస్ అందిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. మీరు స్పందించే సేవలతో కష్టమర్ల >>2


మంగళవారం బుడమేరు ప్రాంతంలో పనులు పరిశీలిస్తున్న చంద్రబాబు



### ఐదు జిల్లాలకు భారీ వర్ష సూచన
### బలహీనపడిన వాయుగుండం

**విజయవాడ, సెప్టెంబరు10 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం బలహీన పడింది. రాబోయే 12 గంటల్లో మరింత బలహీనపడి అల్పపీడనంగా మారనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం పశ్చిమ వాయువ్య దిశగా చత్తీస్ గఢ్ వైపు వాయుగుండం ప్రయాణిస్తుంది. దీని ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఉత్తరాంధ్రలోని పలు జిల్లాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం హెచ్చరించింది. మంగళవారం ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడనున్నాయి. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం,విశాఖపట్టణం, అల్లూరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశంఉందని వాతావరణశాఖ అధికా >>2

# ప్రకాశం బ్యారేజీకి నష్టం కలిగించిన వారిని వదలం

### రాష్ట్ర హోంమంత్రి అనిత

**విజయవాడ,సెప్టెంబర్10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి నష్టం కలిగించిన వారిని వదిలిపెట్టేది లేదని ఏపీ హోంశాఖ,విపత్తుల నియంత్రణశాఖల మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ కేసులో కొందరు నిందితులను అరెస్ట్ చేసామన్నారు. ఒకొక్కక్కటి నిజాలు బయట పడుతున్నాయన్నారు.ఈ ఘటన సూత్రదారులేవ్వరైనా వదిలేది లేదన్నారు.ఇంత పెద్దకుట్రకు తెరలేపిన వారిపై దేశద్రోహం నేరం కేసు నమోదు చేయాలన్నారు.ఈ ఘటనలో మాజీ ఎంపీ నందిగం సురేష్,మాజీ సీఎం జగన్ సన్నిహితుడు ఎంఎల్‌సీ తలశిల రఘురామ్‌ల అనుచరుల ప్రత్యక్షప్రమేయం ఉందన్నారు.విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో క్షుద్ర రాజకీయాలు చేయడం దారుణమన్నారు. ప్రజల్లోకి వచ్చి వారికి భరోసా నివ్వాలిగాని.బురద జల్లేందుకు ఆనకట్టను దెబ్బతీయాలను కోవడం దుర్మార్గమన్నారు. వరద ముంపు బాధితులకు ఆహారం,మంచినీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. నగరంలో ఇంకా పలు ప్రాంతాల్లో కొంత వరద నీరు ఉందన్నారు. వాటిని తొలిగించే దిశలో యంత్రాంగం పని చేస్తుందన్నారు.ఉదయం అల్పాహారం, మంచినీరు, పాలపాకెట్లు సరఫరా చేస్తున్నా మన్నారు. విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీ నేతలపై తీవ్ర విమర్శలు చేసారు.ముంపు కాలనీల్లో తమ ప్రభుత్వం



చేస్తున్న సాయంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. విజయవాడ ముంపు కాలనీల్లో 170 వాటర్ ట్యాంకులతో మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు.ఆ వాహనాలు వందల ట్రిప్పులు తిరుగుతున్నాయి. ఇప్పటి వరకు 27వేలకు పైగా ఇళ్ళలో బురదను అధికారులు తొలిగించారు. డ్రోన్లుతో ఆహారం సరఫరాపాటు క్లోరినేషన్ చేపట్టామన్నారు.సీఎం చంద్రబాబు పండుగ కుడా జరుపుకోకుండా శ్రమిస్తున్నారు. కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారన్నారు. మంత్రి నిమ్మలరామానాయుడు మూడు రోజుల పాటు బుడమేరు వద్దే కూర్చునున్నారు, నిద్రాహారాలు లేకుండా గండ్లను పూడ్చివేయించారు.వైకాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రం పేటీఎం బ్యాచ్‌ను దింపు విష ప్రచారం చేయిస్తున్నారు. జగన్ సొంత డబ్బుతో కనీసం పులిహోరా ప్యాకట్ కుడా ఇవ్వలేదన్నారు.బెంగళూరులో కూర్చుని >>2

### సర్వీసు రికార్డు ఆధారంగా
# డిఆర్‌ఎం పోస్టులు



### తదుపరి ఆదేశాలిచ్చే దాకా ఎక్కడి డిఆర్‌ఎంలు అక్కడే
### రైల్వే బోర్డు చరిత్రాత్మక నిర్ణయం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే బోర్డు తాజాగా మరో నూతన చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో రైల్వే వ్యవస్థలో అత్యంత కీలకమైన డిఆర్‌ఎం పోస్టుల కేటాయింపు ఆయా విభాగాలలో పని చేస్తున్న అధజకారుల వార్షిక పనితీరు అయిన నివేదిక, సర్వీసు రికార్డు, విజిలెన్స్ క్లియరెన్స్‌ల ఆధారంగా డిఆర్‌ఎంలను నియమించాలని ఈ మేరకు రైల్వే బోర్డు నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన విధి విధానాలను ఈ నెల 03న రైల్వే బోర్డు రూపొందించినట్లు సమాచారం. దేశ వ్యాప్తంగా 68 డివిజన్లలోని ఐఆర్ఎస్ఇ, ఐఆర్‌టిఎస్, ఐఆర్ఎస్ఎంఇ విభాగాలకు సంబంధించి ఒక్కొ క్యాడర్‌లో 14 మంది చొప్పున మొత్తం 42 మందికి, ఐఆర్ఎస్ఇఇ-10, ఐఆర్ఎస్ఎస్ఇ-06, ఐఆర్ఏఎస్, ఐఆర్ఎస్ఎస్ క్యాడర్‌లలో ఒక్కొ క్యాడర్‌కు నాలుగేసి చొప్పున, ఐఆర్‌పిఎస్ క్యాడర్‌కు ఇద్దరు చొప్పున మరో 26 మందితో కలిపి వెరసి మొత్తం 68 డిఆర్‌ఎం పోస్టులను భర్తీ చేయనున్నారు. వీరిలో రైల్వేలో 15 సంవత్సరాల సర్వీసు కలిగి, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ హోదాలో పని చేస్తూ, ప్రతి ఏడాది డిసెంబర్ 31 నాటికి విజిలెన్స్ క్లియరెన్స్‌తోపాటు, అరవై శాతం వార్షిక పనితీరు అంచనా నివేదిక ఆధారంగా ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు కఆన్ఫిడెన్షియల్ ప్రతిపాదనలను ప్రతియేటా జనవరి ఒకటి నాటికి రైల్వే బోర్డుకు సమర్పించాల్సి ఉంటుంది. వీటి ఆధారంగా రైల్వే బోర్డు చైర్మన్ /సిఇఒ, రైల్వే మంత్రి సంబంధిత రైల్వే బోర్డు సభ్యులు, కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం అదనపు కార్యదర్శిళతో కూడిన నియామకాల కమిటీ డిఆర్ ఎం పోస్టుకు అర్హులైన అభ్యర్థుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదం నిమిత్తం సిఫార్సు చేసినాంతరం రాష్ట్రపతి ఆమోద ముద్రతో అర్హులైన అభ్యర్థులకు డిఆర్‌ఎంలుగా నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేస్తోంది. ఈ విధానం ఈ ఏడాది నుంచే అమల్లోకి వచ్చినందున ఈ ప్రక్రియ అమల్లోకి వచ్చిన నాటి నుంచి దాదాపు మరో ఏడాది పెట్టవచ్చునని రైల్వే బోర్డు అధికార వర్గాల అభిప్రాయ పడుతున్నాయి. దీంతో భారతీయ రైల్వేలో ప్రస్తుతం డిఆర్‌ఎంలుగా విధులు నిర్వర్తిస్తున్న వారు రైల్వే బోర్డు తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆయా డివిజన్‌లలోనే డిఆర్‌ఎంలుగా కొనసాగాల్సి ఉంటుంది.

### గ్రామాలను ముంచెత్తుతున్న
# గోదావరి-శబరి నదులు

### పునరావాస కేంద్రాలకు తరలుతున్న బాధితులు
### జాతీయ రహదారులతో పాటు రోడ్లన్నీ వరదనీటిలోనే
### బాహ్య ప్రపంచంతో ఆ గ్రామాలకు సంబంధాలు కట్
### నాలుగు రాష్ట్రాల మధ్య నిలిచిన రాకపోకలు

**చింతూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం వందల గ్రామాలను ముంచెత్తింది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 48 అడుగులు దాటటంతో రెండవ ప్రమాద హెచ్చరికను జారిచేశారు.ఈ రాత్రికి భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక స్థాయి 53 అడుగులు దాటవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 45 అడుగులు దాటింది.శబరి నది వరద ఉధృతితో చింతూరు,కూనవరం, ఎటపాక, వి.ఆర్.పురం మండలాలతో పాటు తెలంగాణ నుంచి ఛత్తీస్‌ఘడ్‌ను కలిపే జాతీయ రహదారి యన్. హెచ్.30,ఎపి నుంచి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 >>2


కాలువలను తలపిస్తున్న రహదారులు

### ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

### గణేశ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** వాతావరణ శాఖ హెచ్చరికల గోదావరికి వరద హెచ్చరికల నేపథ్యంలో లో తట్టు, ముంపు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగానికి పూర్తి స్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నుండి ఈ మేరకు ఒక వీడియో సందేశం ఇవ్వడం జరిగింది. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తమై పునరావాస కేంద్రాలకు తరలింపు, వరద నీరు చేరే మార్గాలలో హెచ్చరికలు జారీ చేసి ప్రజలను అప్రమత్తం చెయ్యడం >>2


బుడమేరు కట్ట ఎత్తు పెంపుపనులను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

### బుడమేరు గట్టు ఎత్తును పెంచుతున్నాం
### మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ సెప్టెంబరు10, ప్రభాతవార్త ప్రతినిధి:** బుడమేర గండ్లు పూడ్చిన గండ్ల దగ్గర గట్టు ఎత్తును పెంచుతున్నట్లు ఏపీ ఇరిగేషన్ శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. గట్టు నుంచి వెళ్తున్న కొద్దిపాటి సీపేజ్‌ను కుడా నియంత్రించేలా మెటల్,జియోటెక్స్ ట్రైల్ టెక్నాలాజీని వాడుతున్నట్లు తెలిపారు.రెండు గండ్ల మధ్యన నల్లరేగడి మట్టితో గట్టును బలోపేతం చేస్తున్నామన్నారు.భవిష్యత్తులో వరద పెరిగినా పట్టిసీమకు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.బుడమేరు గట్టు పెంచే పనులను దగ్గరుండి చేయిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ విజయవాడ వరద ముంపుకు కారణమైన బుడమేరు గట్టుకు పడిన మూడు గండ్ల పూడిక పనులు పూర్తవ్వగా ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గట్టును మరింత పట్టిష్టం చేస్తున్నామన్నారు.బుడమేరు ఎడుగట్టు ఎక్కడెక్కడ బలహీనంగా >>2



మంగళవారం ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధుల సమావేశంలో సీఎం చంద్రబాబు

# కరెంటు వస్తువులకు రిపేర్లు చేయిస్తాం

>> లో మీ బ్రాండ్ స్థిరపడుతుందన్నారు. వారం రోజులు టార్గెట్ పెట్టుకుని పని పూర్తి చేయాలన్నారు. ఇక వరద ప్రభావిత ప్రాంతాల్లో 10వ రోజున సీఎం చంద్రబాబు నాయుడు సంబంధిత విస్తృతంగా పర్యటించారు. ఆయా ప్రాంతాల ప్రజలకు సహాయక చర్యలు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన అధి కారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలు, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేద్కర్‌కోనసీమ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి భారీవర్షాలు ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్లు అధికారులకు కీలక సూచనలు చేశారు సీఎం చంద్రబాబు. వరద ముంపుపై ఎన్యుమరేషన్ రేపు సాయంత్రానికి పూర్తి చేయాలి. ఏ ఒక్కరూ మిస్ అవ్వకుండా ఎమ్యునరేషన్ జాగ్రత్తగా చేయాలన్నారు చంద్రబాబు ఈ రోజు సాయంత్రానికి వీధుల్లో నీళ్లన్నీ క్లియర్ అయిపోయినట్లు. పారిశుధ్యం పనులు నిరంతరం కొనసాగాలన్న ఆయన నిత్యవసర సరుకులు పంపిణీ బాగా జరుగుతోంది. నేటి సాయంత్రానికి సరుకుల పంపిణీ కూడా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సరుకుల పంపిణీ సందర్భంలోగాని బాధితులకు సేవలు అందించేటప్పుడు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఏ ఒక్క బాధితుడు తనకు సాయం అందలేదనే ప్రశ్న రాకూడదన్నారు. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటే ప్రాణ ఆస్తి నష్టాన్ని తగ్గించగలు గుతాం. మనది తుఫాన్లు అధికంగా ఉండే ప్రాంతం దానికి అనుగుణంగా సమర్థవంతంగా ఎదుర్కొనేలా వ్యూహం సిద్ధం చేసుకోవాలన్నారు. ఇక వర్ష సూచన ఉన్నజిల్లాల అధికారులను ముందుగానే అలెర్ట్‌చేయడం వల్ల ప్రాణనష్టం తప్పిందని సీఎం చంద్రబాబుకు తెలిపారు. ఆయా జిల్లాల అధికారులు. ఉత్తరాంధ్ర జిల్లాలు, ఈస్ట్, అంబేద్కర్ కోనసీమ, అల్లూరిసీతారామరాజు, కాకినాడ జిల్లాల్లో ముందస్తు చర్యలతో పరిస్థితులు సాధారణంగానే ఉన్నాయనా ఆయా జిల్లాల కలెక్టర్లు వెల్లడించారు. అయితే జిల్లా కలెక్టర్లు అప్రమత్తత కొనసాగాలన్న సీఎం చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతాల్లోవర్షాలు, వాగులు, వంకల పరిస్థితిపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**బుడమేరు గట్టు ప్రాంతంలో కాలినడకన పర్యటించిన సీఎం చంద్రబాబు**

ఏపీ సీఎం చంద్రబాబు బుడమేరు గట్టు ప్రాంతంలో కాలినడకన పర్యటించారు. గట్టుపై జరుగుతున్న గండ్ల సీపేజ్ నియంత్రణ, కట్ట ఎత్తు పెంపు కార్యక్రమాలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ బుడమేరు వరదకు శాశ్వత పరిష్కారం చేపడతామన్నారు. బుడమేరు విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా కారణంగానే విజయవాడ ప్రజలకు తీరని నష్టం వాటిల్లిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విజయవాడలో 6.5లక్షల మంది ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. వరద విపత్తుల నుంచి విజయవాడ ప్రజలు, అధికారుల సహకారంతో బయటపడ్డామన్నారు. అధికార యంత్రాంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు తెలిపారు.

# చెరువులు మింగితే ఖబడ్దార్

>> దరికి ధన్యవాదాలు తెలిపారు. ఇటు వంటి పరిస్థితుల్లో బోట్ల ద్వార ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించే కుట్రకు కొందరు ప్రయత్నించారు. వారికి చట్టం, కాలం గట్టి సమాధానం చెబుతుందన్నారు. ఇటువంటి సమయంలో ఆ కుట్రదారులు తమపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గత అయిదేళ్ళలో ఎలాంటి పాలన జరిగిందో ప్రజలు ఆలోచించాలని కోరారు. నేరస్తులను నమ్మితే నాశనమే ఎదురవుతుంది. ప్రజలంతా తిరిగి కోలుకోనేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఏ ఒక్కరికి అన్యాయం జరుగకూడదని తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు టెక్నాలాజీని వినియోగించుకోవాలన్నారు. టెక్నాలాజీతో ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రాబోయే మన జీవితంలో టెక్నాలాజీ వలన మార్పులు వస్తాయన్నారు. అందుకే ప్రతి ఒక్కరు సెల్ ఫోన్ వాడకం ద్వారా తమ పనులన్ని అయ్యే విధంగా శ్రీకారం చూడతామన్నారు. ఇంట్లో ఉంటూనే ప్రపంచంతో మమేకం అవ్వోచ్చునన్నారు. తక్కువ సమయం పనిచేసి ఎక్కువ ఉపాధి సృష్టించుకోవచ్చునన్నారు. కష్టపడి సంపాదించడం ద్వారా రోజు చేసేదే కాని తెలివితేటలతో సంపాదించవచ్చని సూచించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు మంచి సేవలు అందించాలన్నదే మా తపన అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# 65వ ఎన్‌హెచ్ ఎత్తుపెంపు

>> తరచు ఐతవరం వద్దనే రోడ్డు భారీ కోతకు గురవుతూ వచ్చేది., ఈ దీనికి శాశ్వత పరిష్కారం ఈ ప్రాంతంలో వంతెన నిర్మించాలనే ప్రతిపాదనలు వచ్చాయి. అనంతర క్రమంలో రోడ్డు ఎత్తు పెంచి తూములు వేసినా ఫలితం ఉండటం లేదు. దాదాపు ప్రతి ఏటా ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం సమీపంలో మున్నేరు పొంగి ప్రవహించినప్పుడల్లా వరద నీరు 65వ జాతీయ రహదారిపైకి చేరుతుంది. దీంతో విజయవాడ– హైదారాబాద్ మధ్య వాహనాలు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇటీవల వరదలకు ఇదే పరిస్థితి. జాతీయరహదారిపై నాలుగు అడుగులపైన రహదారి వరద ప్రవహించింది. త్వరలో హైవేను ఆరు వరుసలుగా విస్తరించే ప్రతిపాదనకు కేంద్రం ప్రతిపాదనలు కోరింది. ఈ ప్రతిపాదనలతో పాటుగా ఐతవరం వద్ద హైవే ఎత్తు పెంచేలా ప్రతిపాదన రూపొందించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు నిర్ణయించినట్లు కీలక సమాచారం. ఆ దిశలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసారు. ఇదే సందర్భంలో కరకట్టలేక పోవడంతో వరద నీరు పక్కన జాతీయ రహదారిపైకి వస్తుందని ఎన్‌హెచ్ఏఐ అధికారులు గుర్తించారు. గరిష్టంగామూడు నుంచి నాలుగు అడుగులు ఎత్తు వరకు నీరు ప్రవహిస్తుండటంతో, సమస్యాత్మక ప్రాంతాల్లో 5 నుంచి 6 అడుగుల వరకు హైవే ఎత్తు పెంచాలని అధికారులు భావిస్తున్నారు. డీపీఆర్‌ను రూపొందించేటప్పుడు ఐతవరం వద్ద హైవే ఎత్తు పెంచే ప్రతిపాదన చేయనున్నారు.

## ప్రకాశం బ్యారేజీకి నష్టం కలిగించిన వారిని వదలం

>> పులిహోర కబుర్లు మాత్రం చెబుతున్నారు. ప్రకాశం బ్యారేజ్‌లోకి కొట్టుకొచ్చిన బోట్లపై అనుమానాలు ఉన్నాయి, సోషల్ మీడియాలో జరుగుతున్నట్లు మండపాలకు డబ్బులు వసూలు చేయొద్దన్నారు. ఇప్పటికై విపక్ష విషప్రచారం మానుకోవాలన్నారు. విపక్షనేత జగన్ వరద సహాయక చర్యలపై చేతగాని తనంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.



కూనవరం వద్ద వంతెనను తాకి ప్రవహిస్తున్న వరద

## గ్రామాలను ముంచెత్తుతున్న గోదావరి-శబరి నదులు

>> వరదనీటి మునిగిపోయాయి. దాంతో వందలాది గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోవటంతో పాటు జోరున వానకురుస్తుండటంతో ముంపు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు. ఈ ఏడాదిలోనే దాదాపు నాలుగుసార్లు గోదావరి, శబరి నదులకు వరదలు ముంచెత్తాయి అంటె పరిస్థితి ఎంత భయానకంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. సీలేరునదిపై ఎగువన ఉన్న ప్రాజెక్టులన్ని నిండుకుండలను తలపిస్తున్నాయి. తుఫాను ప్రభావం కాస్త తగ్గటంతో డొంకరాయి డ్యాం గెట్లను మూసి వేశారు. అయినా శబరి నదిలోకి ఛత్తీస్‌ఘఢ్– ఒరిస్సా ప్రాంతాల నుంచి వరద తాకిడి పెరిగింది. చింతూరు డివిజన్ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలన్ని నీటము నిగాయి. ఈ రాత్రికి ఏదైనా విపత్తు జరిగితె భారీ ప్రమాదమని భావిస్తున్న అధికారులు పోలీసులను రంగంలోకి దింపి లోతట్టు ప్రాంతాల ప్రజలను బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారు. 2006లో సెప్టెంబర్ నెలలోనే శబరి నదికి భారీగ వరదలు వచ్చి తీవ్ర నష్టం వాటిల్లింది. అదే పరిస్థితి ఈ ఏడాది కూడా పునరావృతం అయ్యింది. ఇండ్లు అన్ని నీటము నగటంతో ప్రజలు పిల్లాపాపలతో తట్టబుట్ట సర్దుకోని పునరావాస కేంద్రాలకు తరలిపో తున్నారు. చింతూరు నుంచి ఒక్క రాజమండ్రి ఘాట్ రోడ్డు రహదారి తప్ప మిగత రహదా రులన్ని వరదనీటిలో మునిగిపోయాయి. భద్రా చలం నుంచి కూనవరం–వి.ఆర్.పురం మండలాలను కలిపే రహదారి పోచవరం, రాయనపేట వద్ద నీటమునిగిపోయింది. చింతూరు నుంచి వి.ఆర్.పురం మండలాన్ని కలిపే రహదారి మొత్తం మునిగిపోయింది. దాంతో వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అత్యవసర పరిస్థితులు ఎదురైతె పడవలపై ప్రయాణం తప్ప మరో ప్రత్యన్మయం లేదు. అయితె శబరి నది ఉదృతి కారణంగా పడవలపై దాటే పరిస్థితి కూడా లేదు. గోదావరి–శబరి నదుల ఉగ్రరూ పంతో వేలాది కుటుంబాలు కంటిమీద కునుకు లేకుండా బిక్కు బిక్కు మంటున్నాయి. ఏక్షణా ఏం జరుగుతుందోనన్న భయంమాత్రం అందరి ముఖాల్లో కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది.

## ఐదు జిల్లాలకు భారీ వర్ష సూచన

>> రులు తెలిపారు. తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్రను వణికించింది. ఇవాళ కూడా వర్షాలు పడుతుండటంతో అల్లూరి జిల్లాల్లో విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాలు కారణంగా జిల్లాల్లో విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో వాగులువంకటు పొంగిపొర్లుతున్నాయి. దీంతో ఏజెన్సీ ప్రాంతాల్లోకి రాకపోకలు నిలిచిపోయాయి. ఘాట్ రోడ్ లో వాహనాలరాకపోకల నిషేదం కొనసాగుతోంది. రిజర్వాయర్లకు వరద తాకిడితో రైవాడ మినహా అన్ని జలాశయాల గేట్లను ఎత్తారు. నదులు, వాగులు వరదతో పోటె త్తాయి. దీంతో అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో సుమారు 3500 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది.

## బుడమేరు గట్టు ఎత్తును పెంచుతున్నాం

>> ఉందో పరిశీలించామన్నారు. ఈలప్రోలు దగ్గర గద్దె కాలువ లాకులకు ఇరువైపులా కోతకు గురైన గట్టును పరిశీలించామన్నారు. కట్టను బలోపేతం చేసేందుకు అధికారులను దేశించినట్లు తెలిపారు. పూడ్చిన రెండు, మూడు గండ్ల గట్టునుంచి వస్తున్న సీపేజ్ నీటిని నియం త్రించే విధంగా పనులు జరుగుతున్నాయన్నారు. ప్రకాశం బ్యారేజీ గేట్లును పడవలతో ఢీకొట్టించిన వ్యక్తులకు రాజకీయ నేపథ్యం ఉందన్నారు. ఇందులో కుట్ర కోణం ఉందన్నారు. ఇప్పటికే ఈ కేసులో కొందరిని అరెస్ట్ చేసి పోలీసులు విచారిస్తున్నారు. మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్, ఇరిగేషన్ ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావులు మంత్రితో ఉన్నారు.

# ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

>> జరుగుతోందని తెలిపారు. భద్రాచలం వద్ద 47.50 అడుగులు రెండవ ప్రమాద స్థాయిలో వరద నీరు చేరడంతో దిగువ ప్రాంతానికి గోదావరి జిల్లాలను విడుదల చేస్తున్నారని, ఈ నేపథ్యంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద ప్రస్తుతం 8.36 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నామన్నారు. మంగళవారం సాయంత్రానికి 10లక్షలు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరుగుతుందన్నారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద రేపు ఉదయానికి 12 నుంచి 13 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరే అవకాశం ఉన్న దృష్ట్యా రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మత్స్యకారులు ఎవరు గోదావరిలోకి వెళ్లవద్దని, వరద ప్రవాహాన్ని చూసేందుకు, సెల్ఫీలు దిగేందుకు ఎవరు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. గోదావరి చాలా ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఎవ్వరూ గోదావరిలోకి వెళ్లవద్దని, ముఖ్యంగా పిల్లలు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారు అధికారులు సూచనలు పాటించి పునరావాస కేంద్రాలకు తరలిరావాలన్నారు.

**గణేష్ నిమజ్జనంకు ఏర్పాట్లు పూర్తి..**

గణేష్ నిమజ్జనంకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. వరద ఉధృతి నేపథ్యంలో గణేష్ నిమజ్జనం సాధారణ పౌరులను అనుమతించమని, ఆయా ప్రదేశాల్లో ఘాట్ల వద్ద ఉన్న జిల్లా యంత్రాంగంకు విగ్రహాలు అందజెయ్యాలన్నారు. రాజమహేంద్రవరం కొవ్వూరు తాడిపూడి సీతానగరం తదితర ప్రాంతాల్లో గుర్తించిన ఘాట్లో వద్ద విగ్రహాల నిమజ్జనం చేపట్టనున్నట్లు తెలిపారు. గోదావరి వరద ఉదృతి స్థాయిలో ప్రవహిస్తు న్న దృష్ట్యా జిల్లా యంత్రాంగం సూచనలను పాటించాలన్నారు. మొదటి ప్రమాద హెచ్చరికను అనుసరించి బోట్లను గోదావరిలోకి అనుమతించమని మత్స్యకారులు సహకరించాలన్నారు. దయచేసి చేపల వేటకు కానీ నదిలో పూజలు చేయడానికి చూడటానికి కానీ రావద్దని విజ్ఞప్తి చేయడం జరుగుతోందన్నారు. విపత్తు నిర్వహణ శాఖ, జిల్లా యంత్రాంగం సూచనలను పాటించాలని గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో సందర్శించడంస్నానాలు చేయరాదని కోరుతున్నామన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 607353
2nd Prize Rs.7000/- 95675
3rd Prize Rs.3500/-
02464 11103 21105 26900 45254
49173 82502 92821 96542 97387
4th Prize Rs.200/-
0437 3696 4694 5536 5663
5740 5753 8599 8696 9419
5th Prize Rs.100/-
0382 2061 3025 3400 3752
3827 4147 5281 8451 9881
6th Prize Rs.50/-
0093 2084 3183 5532 7139 9127
0109 2373 3224 5581 7156 9164
0292 2517 3341 5614 7196 9219
0326 2530 3498 5704 7277 9271
0499 2579 3661 5810 7334 9290
0642 2587 3774 5862 7538 9375
0656 2731 4123 5894 7750 9384
0796 2746 4144 6082 8008 9572
1004 2758 4526 6099 8032 9657
1200 2806 4531 6117 8065 9704
1308 2902 4594 6307 8390 9765
1371 3065 4641 6525 8486 9793
1453 3093 4784 6635 8632 9797
1649 3114 5084 6683 8764 9811
1796 3121 5097 6819 8909 9837
1897 3133 5249 6869 9032
1923 3181 5325 6987 9056

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 569210
2nd Prize Rs.7000/- 92651
3rd Prize Rs.3500/-
18074 22523 30251 35228 43239
47122 64104 72555 81527 97486
4th Prize Rs.200/-
0608 1403 3079 3198 3600
4431 5374 6839 7577 9052
5th Prize Rs.100/-
0014 1516 1646 4852 5070
6158 6316 7896 9031 9321
6th Prize Rs.50/-
0001 2049 3328 5653 7089 8279
0034 2099 3380 5660 7136 8287
0114 2171 3420 5704 7172 8486
0174 2187 3612 5807 7535 8574
0534 2208 3685 6184 7554 8764
0629 2370 3838 6371 7762 8884
0693 2590 3889 6439 7763 8887
0918 2660 3990 6592 7778 9053
0993 2671 4089 6638 7820 9239
1114 2687 4247 6645 7826 9403
1337 2728 4586 6738 7835 9424
1405 2754 4631 6754 7875 9755
1698 2804 5006 6784 7957 9814
1887 2924 5112 6791 8038 9954
1983 3022 5133 6803 8104 9988
2014 3111 5336 6931 8116
2039 3179 5571 7013 8271

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 693873
2nd Prize Rs.7000/- 09507
3rd Prize Rs.3500/-
21519 29446 33154 54934 67809
75559 78423 91425 99321 99780
4th Prize Rs.200/-
2010 2190 3194 3317 4739
6461 7446 8767 9143 9168
5th Prize Rs.100/-
0310 1635 3188 5052 5751
6972 7058 7125 9229 9795
6th Prize Rs.50/-
0476 1770 3128 5235 7330 8743
0501 1837 3314 5309 7378 8819
0802 1989 3340 5323 7428 8834
0953 2089 3719 5331 7467 9093
0957 2107 3741 5410 7584 9182
1060 2155 3902 5453 7669 9290
1156 2223 3994 5915 7952 9478
1179 2250 4082 6047 7954 9519
1187 2328 4084 6101 7989 9574
1342 2339 4230 6186 8168 9744
1388 2543 4529 6189 8199 9816
1432 2684 4564 6259 8219 9871
1485 2766 4655 6283 8276 9926
1489 2964 4692 6388 8497 9966
1528 2986 4765 6442 8499 9983
1695 3010 4782 7097 8542
1745 3058 5067 7290 8623

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 778843
2nd Prize Rs.7000/- 74059
3rd Prize Rs.3500/-
02715 17509 48540 49317 60936
60956 69702 72495 86475 91666
4th Prize Rs.200/-
1472 2352 2431 2529 3600
4608 5822 6113 6161 9913
5th Prize Rs.100/-
0658 1740 2169 2287 3864
5279 5298 8738 9295 9446
6th Prize Rs.50/-
0063 1169 2788 4377 6220 8318
0071 1190 2847 4561 6287 8362
0209 1196 2880 4602 6655 8370
0217 1252 3143 4663 6690 8381
0323 1452 3145 5006 6931 8396
0435 1569 3170 5024 7043 8627
0638 1793 3324 5104 7145 9298
0693 1895 3467 5129 7152 9328
0789 1930 3544 5259 7153 9365
0862 1986 3560 5314 7159 9403
0889 2219 3726 5500 7185 9498
0921 2339 3804 5504 7294 9543
0926 2372 3977 5661 7568 9562
0971 2386 4050 5697 7688 9674
1003 2459 4124 5923 7815 9912
1108 2631 4180 6156 7978
1126 2706 4189 6206 8082

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 128196
2nd Prize Rs.7000/- 17592
3rd Prize Rs.3500/-
01375 05244 12588 13450 13503
33643 34068 47794 92509 97172
4th Prize Rs.200/-
1359 1970 2044 2572 2978
4850 5404 5446 9395 9733
5th Prize Rs.100/-
0397 2096 3070 3512 4275
4672 5580 5656 8022 8687
6th Prize Rs.50/-
0000 1779 3910 5304 6436 8724
0007 1907 3973 5330 6624 8747
0062 2005 4118 5388 6626 8755
0083 2088 4173 5477 6916 8814
0086 2176 4243 5512 7093 9038
0156 2243 4305 5549 7237 9087
0183 2252 4350 5672 7248 9211
0572 2364 4409 5718 7390 9299
0746 2855 4548 5808 7434 9304
0764 2909 4834 5811 7734 9442
0835 3067 4853 5815 7849 9452
1049 3261 5115 5886 7858 9564
1172 3546 5136 5933 7935 9726
1254 3617 5143 5993 7956 9913
1272 3642 5164 5994 8161 9921
1399 3654 5232 6105 8173
1728 3657 5302 6248 8711

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 861728
2nd Prize Rs.7000/- 47728
3rd Prize Rs.3500/-
15610 24218 32280 44097 44328
45399 72773 79008 81850 99817
4th Prize Rs.200/-
0490 1118 1888 6017 7026
7481 7922 8117 9030 9746
5th Prize Rs.100/-
0912 1074 3618 4071 4670
4897 5269 6586 8925 9383
6th Prize Rs.50/-
0003 1468 2755 4712 7564 9206
0008 1504 2976 4785 7674 9274
0327 1527 3176 5017 7719 9345
0372 1532 3235 5054 7789 9471
0429 1542 3699 5107 7798 9531
0489 1767 3712 5136 7866 9630
0549 1842 3825 5153 8113 9631
0597 1887 3880 5295 8118 9645
0682 1893 3911 5550 8314 9720
0704 2034 4091 5593 8458 9740
0852 2097 4250 5608 8679 9781
0875 2451 4345 5779 8690 9807
0892 2486 4350 6002 8757 9825
0919 2506 4365 6438 8867 9904
1218 2572 4452 6653 8934 9942
1388 2584 4589 7113 9074
1452 2685 4615 7293 9188

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 518921
2nd Prize Rs.7000/- 41457
3rd Prize Rs.3500/-
01351 17375 26904 32899 42713
56851 67991 80560 96509 96932
4th Prize Rs.200/-
0590 0652 0923 3105 4053
4131 4298 6331 6527 8128
5th Prize Rs.100/-
0116 0525 1291 1577 1791
2864 3493 3667 7797 8460
6th Prize Rs.50/-
0136 1606 3496 5793 7263 8479
0359 1620 3589 5909 7329 8509
0401 1767 3725 6084 7394 8526
0439 1783 3811 6216 7577 8612
0678 1808 3818 6238 7688 8641
0741 1886 3828 6507 7715 8829
0760 1954 4025 6689 7814 8984
0786 2076 4047 6705 7842 9125
0827 2220 4146 6783 7910 9197
0948 2366 4519 6911 7926 9411
0972 2471 4696 7153 8121 9420
1091 2675 4735 7169 8138 9602
1111 2769 4824 7179 8158 9765
1134 2884 4888 7180 8198 9772
1368 3059 5123 7222 8223 9840
1419 3193 5436 7225 8247
1485 3204 5747 7257 8284

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 826299
2nd Prize Rs.7000/- 96513
3rd Prize Rs.3500/-
28101 43687 45390 47747 50236
52469 96266 96709 98186 99398
4th Prize Rs.200/-
0498 2685 3219 3635 3780
4206 5093 6638 8365 9362
5th Prize Rs.100/-
0576 1027 3617 3648 4033
4284 5876 6408 8111 9773
6th Prize Rs.50/-
0054 1822 3339 4685 5920 7916
0072 1843 3365 4902 6202 8026
0234 1945 3389 5035 6407 8231
0438 2095 3453 5126 6508 8406
0840 2110 3497 5150 6532 8832
0892 2176 3600 5216 6748 8890
0964 2230 3649 5258 6751 9199
0997 2391 3660 5269 6899 9271
1070 2412 3717 5296 6925 9609
1161 2494 3794 5308 6926 9693
1316 2542 4283 5373 6976 9697
1324 2806 4349 5376 7198 9827
1431 2928 4353 5531 7369 9837
1457 2929 4384 5605 7425 9842
1485 2987 4417 5657 7477 9971
1507 3033 4557 5742 7545
1688 3113 4573 5896 7549

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 778252
2nd Prize Rs.7000/- 81999
3rd Prize Rs.3500/-
20901 22542 27675 36270 36464
42063 45891 51808 60727 83803
4th Prize Rs.200/-
0555 0891 2197 2384 3374
4931 5488 5507 5849 8816
5th Prize Rs.100/-
1316 2855 3620 4068 4149
5366 6930 7139 8547 9218
6th Prize Rs.50/-
0059 1966 3619 4772 6899 8504
0211 2024 3820 4778 6909 8573
0231 2142 3874 4932 7060 8827
0248 2144 3879 4955 7080 8877
0432 2192 4046 5128 7422 8933
0700 2247 4062 5150 7490 8939
0728 2441 4095 5197 7645 9116
0730 2452 4124 5314 7706 9158
0807 2605 4272 5865 7766 9172
0880 2937 4291 5883 7895 9236
0961 3094 4301 5949 7926 9305
1167 3106 4323 6066 7978 9472
1192 3125 4365 6090 7990 9587
1195 3163 4410 6462 8055 9602
1644 3395 4451 6642 8281 9627
1673 3471 4662 6788 8351
1889 3531 4731 6798 8410

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 742889
2nd Prize Rs.7000/- 97159
3rd Prize Rs.3500/-
18378 18762 29225 31235 42223
53748 64356 75209 75405 86516
4th Prize Rs.200/-
0189 1603 1979 2258 4285
6727 7177 9329 9385 9890
5th Prize Rs.100/-
1293 2722 5295 5497 6046
6846 7206 8544 8884 9197
6th Prize Rs.50/-
0058 1746 3366 4827 6384 8255
0233 1974 3409 4896 6414 8421
0247 2099 3462 5142 6430 8626
0328 2122 3546 5312 6591 8788
0365 2198 3600 5436 6854 8936
0417 2260 3626 5488 6929 9026
0493 2266 3634 5640 7014 9073
0496 2423 3654 5755 7100 9170
0532 2707 3930 5797 7236 9351
0612 2743 3936 5808 7302 9371
0805 2764 3978 5813 7468 9490
0858 2769 4035 5880 7545 9525
1081 2866 4125 5962 7832 9742
1269 2874 4222 6016 7886 9858
1467 2929 4333 6104 8084 9933
1497 3021 4368 6187 8103
1547 3279 4456 6270 8143

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 952616
2nd Prize Rs.7000/- 74626
3rd Prize Rs.3500/-
17443 28317 28908 39697 41527
52184 63110 74314 85190 96476
4th Prize Rs.200/-
0567 2353 4593 5107 6003
6488 7284 7286 9190 9296
5th Prize Rs.100/-
0924 4647 4710 5186 5243
6755 6908 7016 7226 8819
6th Prize Rs.50/-
0025 2216 3491 4516 6169 8585
0081 2258 3496 4575 6210 8719
0131 2275 3578 4605 7058 8777
0185 2327 3597 4656 7062 8783
0305 2484 3654 4742 7124 8876
0465 2487 3830 4981 7182 8923
0643 2639 3911 5059 7428 8955
0670 2642 3945 5193 7554 8965
0870 2654 3977 5268 7761 9110
0874 2668 4033 5385 7897 9350
1068 2670 4059 5450 8054 9417
1340 2694 4177 5668 8115 9491
1364 2766 4197 5790 8134 9807
1615 2929 4409 5869 8233 9845
1651 2972 4456 6031 8445 9856
1857 3112 4474 6091 8508
1897 3346 4488 6110 8572

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 269908
2nd Prize Rs.7000/- 26403
3rd Prize Rs.3500/-
07405 09433 14464 23166 23305
34394 60772 81141 83387 96500
4th Prize Rs.200/-
0655 1523 4234 4255 4263
4363 5596 6380 7083 9361
5th Prize Rs.100/-
1297 1588 1596 1933 2131
4034 5942 6401 6432 9416
6th Prize Rs.50/-
0104 1998 4613 6076 7679 8771
0270 2287 4632 6097 7706 8850
0342 2373 4635 6143 7797 9145
0507 2402 4643 6209 7895 9414
0540 2857 4660 6299 7927 9446
0553 3081 4741 6364 7958 9451
0607 3168 4766 6425 7969 9515
0620 3597 5126 6452 7990 9575
0673 3866 5237 6475 8081 9617
1093 3949 5294 6538 8230 9716
1187 3951 5559 6630 8243 9752
1532 4003 5663 6679 8246 9873
1538 4059 5702 6697 8255 9878
1666 4139 5785 6823 8260 9885
1767 4261 5838 6973 8368 9914
1819 4281 5954 7105 8536
1825 4292 6063 7530 8749

# అంచనాలకు మించి వరద నష్టం

## 48కి చేరిన మృతులు, 4.90 లక్షల హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు, 4,300 కిలో మీటర్ల రోడ్లకు నష్టం

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు వరదలు అపార నష్టాన్ని మిగిల్చాయి. ముఖ్యంగా విజయవాడను అతలాకుతలం చేశాయి. అయితే ఏపీలో అంతకంతకు పెరుగుతోంది వరద నష్టం. ప్రాథమిక అంచనా ప్రకారమే రూ.6882 కోట్ల మేర నష్టం వాటిలినట్టు కేంద్రానికి ఏపీ సర్కార్ ఇప్పటికే నివేదిక పంపింది. మరోవైపు వ్యవసాయం, ఉద్యాన పంటలు సహా రోడ్లు, ఇతర ఆస్తి నష్టాలపై పూర్తిస్థాయి నివేదిక కోసం ఎన్యూమరేషన్ కొనసాగుతోంది. ఇప్పటికే 48 మంది మృతి చెందినట్టు అధికారికంగా ప్రకటించారు. వీరిలో ఇద్దరు గల్లంతయ్యారు. అంతకంతకు వ్యవసాయ, ఆస్తి నష్టం అంచనాలు పెరిగిపోతున్నట్టుఅధికారులు చెబుతున్నారు. ప్రతిఇంటికీక జరిగిన డ్యామేజ్ లెక్కిస్తే భారీగా వరద నష్టం ఉంటుందని అధికారులకు అం చనాలు ఉన్నాయట. రాష్ట్రంలో జరిగిన వరద నష్టం విషయానికి వస్తే 4.90 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలకు, 49 వేల హెకార్టుల్లో ఉద్యాన పంటలకు, 200 ఎకరాల్లో సెరికల్చర్‌కు నష్టం జరిగిందట. ఏపీలో మొత్తంగా 5921 కిలో మీటర్ల మేర రహ దారులు దెబ్బతిన్నాయి. 4203 కిలో మీటర్ల మేర స్టేట్ హైవేస్ దెబ్బతింటే పంచాయతీల పరిధిలో 1160 కిలో మీటర్లు, పట్టణాల పరిధిలో 558 కిలో మీటర్ల మేర రోడ్డులు డ్యామేజ్ అయ్యాయట ఇక 540 పశువులు మృత్యువాత పడగా కిలో మీటర్ల మేర 11 కేవీ లైన్లు, ఎల్టీ లైన్లు దెబ్బతిన్నాయి. 76 సబ్ స్టేషన్లు ముంపు బారిన పడిపోయాయి. వరదలకు 1283 ఎల్టీ ఎలక్ట్రిక్ పోల్స్, 1668 11 కేవీ ఎలక్ట్రిక్ పోల్స్ దెబ్బతిన్నాయి.

బుడమేరు సహా వివిధ ప్రాంతాల్లో భారీ గండ్లు పడి అపార నష్టాన్ని మిగిల్చాయి. మొత్తంగా 405 చోట్ల కాల్వలకు చెరువులకు గండ్లు పడి నట్టు అధికారులు చెబుతున్నారు. ఇలా అంతా లెక్కిస్తూ పోతుంటే వరద నష్టం భారీగా పెరు గుతుందని అధికారులు. అంచనా వేస్తున్నారు.



చింతూరులో జలదీక్ష చేస్తున్న వరద బాధితులు

## ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలంటూ జలదీక్షకు దిగిన వరద బాధితులు

**చింతూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్లె మాబ్రతుకులు వరదలపాలు అయ్యాయి. ప్రతి ఏటా వరదలు రావటం. మేము నిండామునగటం. అధికారులు వచ్చి తులమో ఫలమో ఇవ్వటం తప్ప తమకు ఒరిగింది ఏమిలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి తమను ఈ ప్రాంతం నుండి పంపించి వేసి ఈ నరకం నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ పీకలలోతు వరద నీటిలో సంతపాకలకు చెందిన కుటుంబాలు ఆడమగ తేడా లేకుండా జలదీక్షకు దిగారు. ముఖ్యమంత్రి రావాలని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాంతో స్పందించి పివో అపూర్వభరత్ జలదీక్ష జరుగుతున్న ప్రాంతానికి నడుములలోతు వరదనీటిలో వెళ్ళి ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఆర్ అండ్ ఆర్ అందించటానికి కావలసిన ఏర్పాట్లను పరిశీలిస్తామని, పరిస్థితి యొక్క తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోతామని పివో హామి ఇవ్వటంతో జలదీక్షను విరమించారు. పివో ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసు అధికారులు సంతపాకలు, శబరి ఒడ్డు వాసులను బలవంతంగా ఖాళీ చేయించి ట్రాక్టర్ల సహాయంతో వరదనీటిలోనే సామాన్లను వరద భాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. 1986 నుంచి ఐదారు సంవత్సరాలకు ఒకసారి వచ్చే వరద పోలవరం కాఫర్ డ్యాం వల్ల వర్షకాలం మొత్తం నరకం చూడాల్సి వస్తుందని, మీ బియ్యం, ఉప్పు, పప్పులు మాకొద్దు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజే ముద్దు అన్నట్టు రంపచోడవరం సబ్‌కలెక్టర్ కల్పశ్రీను సంతపాక వాసులు విన్నవించారు. కన్నీటి పెటు్టకుంటూ తాము చూస్తున్న నరకాన్ని ప్రత్యక్షంగా చూడాలని, చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతాన్ని సందర్శించి తమకు ఆర్ అండ్ ఆర్ ఇచ్చి న్యాయం చేయాలని వందలమంది మహిళలు డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 11-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
అష్టమి రా.11.47
జ్యేష్ఠ రా.9.21
వర్జ్యం : లేదు
దు.ఉ.11.48-12.37
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** వత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. స్వల్ప ధనలాభం.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాలలోనివారికి అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంతానంనకు నూతన అవకాశాలు.

**సింహం:** నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వాహనయోగం.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. వస్తు, వస్త్రా సేకరణ.

**తుల :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**వృశ్చికం:**భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు. పట్టింది బంగారంగా వుంటుంది.

**ధనుస్సు:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** ఉద్యోగాలలో ఉన్నత హోదాలు పొందుతారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

**కుంభం:** రుణాలు తీరి ఊరటచెందుతారు. వాహనాలు, గృహాలు కొనుగోలుచేస్తారు.

**మీనం :** సన్నిహితులనుండి కీలక సమాచారం అందుకొంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# లక్షల మంది జలసమాధి అయ్యేలా జగన్ కుట్ర: మంత్రి నారా లోకేశ్

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ముంపునకు ప్రభుత్వమే కారణమంటూ వైకాంగ్రెస్ పార్టీవిష ప్రచారం చేస్తోందని మంత్రి నారాలోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా కుట్రలు బయటపడకుండా ఆ పార్టీనేతలు ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. లక్షలాది మంది జలసమాధి అయ్యేలా సైకో జగన్ పన్నిన కుట్ర బట్టబయలైందన్నారు. ఈ మేరకు ఎక్స్ లో ఆయన పోస్ట్ చేశారు. అధికారం అండతో సైకో జగన్ ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి 50 మందిని చంపారు. 5 ఊళ్లను నామరూపాలు లేకుండా చేశారు. ఇదే ప్లాన్ ప్రకారం ఇనుప పడవలతో ప్రకాశం బ్యారేజీని ఢీకొని కూల్చేయాలని కుట్ర చేశారు. విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాల నామరూపాలు లేకుండా చేసి లక్షల మంది జలసమాధి అయ్యేలా జగన్ పన్నిన కుట్ర బట్టబయలైంది. దీన్ని ప్లాన్ చేసింది సైకో జగన్ అయితే అమలు చేసింది. వైకాపా ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎంపీ నందిగం సురేశ్ అని లోకేశ్ పేర్కొన్నారు.

# వివాహిత దారుణ హత్య

## - క్షణికావేశంతో భార్యను గొంతు కోసిన భర్త

**సైదాపురం,(నెల్లూరు) సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వివాహితను కట్టుకున్న భర్తే దారుణంగా గొంతు కోసి హత్య చేసి నేరుగా పోలీసు స్టేషన్‌లో లొంగిపోయిన సంఘటన సైదాపురం మండలంలో చోటు చేసుకుంది. రాపూరు సీఐ విజయ్‌కృష్ణ వివరాల మేరకు.. మండల పరిధిలోని గంగదేవిపల్లి గ్రామంలోని హరిజనవాడకు చెందిన చింతలపూడి మహేంద్రకు అదే గ్రామానికి చెందిన లావణ్య(30)తో పదేళ్ల క్రితం వివాహమైంది. ఈ దంపతులకు వరుణ్(10), జయవర్ధన్(8) వయస్సు ఉన్న ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే ఏడాది నుండి భార్య భర్తల మధ్య తరచుగా కుటుంబ కలహాల నేపథ్యంలో వివాదాలు జరుగుతున్నాయి. దీంతో పలు మార్లు స్థానిక పెద్దలు, బంధువులు సర్దిచెప్తూ కాపురం చేసుకోమని చెప్తూ వచ్చారు. అయితే సోమవారం రాత్రి వారి మధ్య మళ్లీ వివాదం చోటు చేసుకుంది. దీంతో లావణ్య మంగళవారం తెల్లవారుజామున 1.30 ప్రాంతంలో బట్టలు సర్దుకుని అలిగి ఇంటి నుంచి వెళ్తుండగా భర్త ఆమెను అడ్డుకుని సర్దిచెప్పే క్రమంలో క్షణికావేశంతో అందుబాటులో ఉన్న సూరికత్తి తీసుకుని తలమీద కొట్టి అనంతరం ఆమె గొంతు కోసి హత్య చేసి వెంటనే పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. దీంతో సీఐ విజయ్‌కృష్ణ, ఎస్సై కాంతికుమార్‌లు సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. మృతి చెందిన లావణ్యను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయ్‌కృష్ణ తెలిపారు.

# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన యువకుడు అరెస్టు

**ఉలవపాడు,(నెల్లూరు) సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** రాష్ట్రంలో బాలికలపై అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయి. ప్రమోన్మాదుల దాడులు ఒక వైపు, అత్యాచారాలు మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వణికిస్తున్నాయి. ఏపీలో మహిళల, బాలికల రక్షణ కరువు అవుతుందని ఏపీ సర్కార్ మహిళల రక్షణపై దృష్టి సారించడం లేదని పెద్దఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. రోజుకో చోట బాలికలపై అత్యాచారాలు చోటు చేసుకోవడం ప్రజలను ఆందోళనలకు గురి చేస్తోంది. బాలికలు, మహిళలు రక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టినప్పటికి బాలికలు, మహిళల రక్షణ ప్రశ్నార్ధకంగానే మారుతుంది. తాజాగా నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం మన్నేటికోట శంకర్ నగర్ కాలనీలో అభంశుభం తెలియని చిన్నారిపై ఓ కామాంధుడి కన్ను పడింది. 9 ఏళ్ల బాలికపై ఓ మానవమృగం చెడుకు పాల్పడింది. వరుసకు బాబాయి అయ్యే వ్యక్తి సమాజం ఛీ కొట్టే పనికి ఒడిగట్టాడు. తుమ్మల కార్తీక్(22) అనే మానవ మృగం సోమవారం పసి బిడ్డను నమ్మబలికి తిను బండారాలు కొనిస్తానని చెప్పి తర్వాత వాడి విషపు బుద్దిని బయటపెట్టాడు. గాయానికి గురైె బాలిక బిగ్గరగా ఏడవడంతో అక్కడ నుండి కామాంధుడు పరారయ్యాడు. ఆ మానవ మృగం ఈ మధ్య కాలంలోనే వివాహం చేసుకొని హైదరాబాద్‌లో నివాసం ఉంటు న్నాడు. వినాయక చవితి సందర్భంగా ఆ కీచకుడు ఆ గ్రామానికి వచ్చాడు. ఇటువంటి మానవ మృగాలను సమాజంలో తిరగనియ్యకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మైనర్ బాలిక తల్లిదండ్రులు చుట్టు పక్కల వారు ఉలవపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## తెలుగు రాష్ట్రాలు సహా రైల్వేలో

# కార్మిక సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



రైల్వే కార్మిక సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిశోర్‌బాబు, జిఆర్‌ఎస్ రావు, మురళీధర్..

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** :తెలుగు రాష్ట్రాలతో సహా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వేలో కార్మిక సంఘాల గుర్తింపుకై ఎన్నికల నోటిఫికేషన్‌ను రైల్వే జోనల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.కిశోర్‌బాబు, విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా రైల్వేలో మూడోసారి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలునిర్వహించేందుకు రైల్వే బోర్డు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం రైల్ నిలయంలోని తమ కార్యాలయంలో సంబంధిత ఉన్నతాధికారులు జీఆర్‌ఎస్ రావు, యం.బాలమురళీధర్‌లతో కలిసి ఆయన నోటిఫికేషన్‌ను ఎన్నికల విధి విధానాలు వెల్లడించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లతోపాటు, లాలాగూడ, మెట్టుగూడ, తిరుపతి, రాయనపాడు వర్క్‌షాపులతో, సికింద్రాబాద్‌లోని ఇరిసెట్‌లలో పని చేస్తున్న రైల్వే సిబ్బంది 2013 ఎన్నికల నిబంధనల మేరకు ఓటు వేసేందుకు, పోటీ చేసేందుకు, గుర్తింపు పొందేందుకు అర్హులు. ఈ

## - పోలింగ్ ఓపెన్ లైన్ సిబ్బందికి డిసెంబర్ 04, 05 తేదీల్లో.. - రన్నింగ్ సిబ్బందికి 06న పోలింగ్.. - కౌంటింగ్, ఫలితాలు డిసెంబర్ 12న

నెల 23లోగా ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించి ఏమైనా ఆక్షేపణలున్నచో అక్టోబర్ 01న తెలపాలని, 18న ఓటర్లు తుది జాబితాను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. నామినేషన్ల దాఖలుకై అక్టోబర్ 25 చివరి తేది, నవంబర్ 11న నామినేషన్ల పరిశీలన, నవంబర్ 14న నామినేషన్ల ఉపసంహరణ, పోటీలలో ఉన్న సంఘాల వివరాలు ప్రకటన, ఎన్నికల ప్రక్రియలో తదితర కార్యకలాపాలను నవంబర్ 26 వరకు పూర్తి చేసిన పిదప,జోన్ పరిధిలోని ఓపెన్ లైన్‌లో డిసెంబర్ 04, 05 తేదీల్లో రెండు రోజులపాటు పోలింగ్ ప్రక్రియను నిర్వహిస్తారు. అనంతరం డిసెంబర్ 06న రన్నింగ్ సిబ్బందికి ప్రత్యేకంగా పోలింగ్‌ను నిర్వహిస్తారు. పోలింగ్ జరిగే రోజుల్లో ప్రతి రోజు ఉదయం 8:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తార. అవసరం/రిటర్నింగ్ సిఫార్సుల మేరకు డిసెంబర్ 10న రీ-పోలింగ్ అనంతరం డిసెంబర్ 12న ఎన్నికల కౌంటింగ్, ఫలితాలను వెల్లడిస్తామని వారు తెలిపారు.

# ఐటీసర్వ్ సదస్సుకు ముఖ్యఅతిథిగా చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** అమెరికాకు చెందిన ఐటీ కంపెనీల కన్సార్షియం ఐటీసర్వ్ అలయెన్స్ తమ వార్షిక సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించింది. సదస్సుకు ప్రత్యేక అతిథిగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి నారా లోకేశ్ ఆహ్వాన పత్రం అందించింది. సినర్జీ పేరుతో నిర్వహించే ఈ సదస్సు అక్టోబరు 29,30 తేదీల్లో లాస్‌వెగాస్‌లోని సీజర్ ప్యాలెస్‌లో జరగనుంది. ఐటీసర్వ్ అలయెన్స్ గవర్నింగ్ బాడీ చైర్మన్ అమరేశ్వరరావు వరద , సభ్యుడు వినోద్‌బాబు ఉప్పు, ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడు సురేష్ మానుకొండ సోమవారంచంద్రబాబు, లోకేశ్‌లను కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సదస్సుకు తాను హాజరవుతానని మంత్రి లోకేశ్ ప్రతినిధులకు హామీనిచ్చారు. ఐటీసర్వ్ అలయెన్స వార్షిక సదస్సులో 2500కు పైగా డేటా, సైన్స్, క్లౌడ్ వంటి కొత్త టెక్నాలజీలకు సంబంధించిన అంశాలపై లోతైన చర్చలు జరుగుతాయని సంస్థ ప్రతినిధులు వారికి వివరించారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.10 లక్షల చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. ఐటీసర్వ్ అలయెన్స్ సుమారు 2500 చిన్న, మధ్యతరహా ఐటీ స్టాఫింగ్, సర్వీసెస్ కంపెనీలతో ఏర్పాటైన కన్సార్షియం. ఈ కన్సార్షియంలోని కంపెనీల మొత్తం వార్షిక ఆదాయం 1000కోట్ల అమెరికా డాలర్లు. ఈ సంస్థకు అమెరికాలోని 21 రాష్ట్రాల్లో చాప్టర్లు ఉన్నాయి. అమెరికాతోపాటు, భారత్‌లోనూ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. భారత్‌లోని ఐటీసర్వ్ అలయెన్స్‌కు అనుబంధంగా ఉన్న కంపెనీలు హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై, బెంగళూరు, నోయిడా వంటి నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ఐటీసర్వ్ నేషనల్ ప్రెసిడెంట్ జగదీష్ మొసాలి, ప్రతినిధులు రఘు చిట్టిమళ్ల, సురేష్ పొట్లూరి ఆహ్వాన పత్రంలో పేర్కొన్నారు.

# కోర్టులో లొంగిపోయిన మేయర్ భర్త

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** నెల్లూరు నగర పూర్వ కమిషనర్ సంతకాల ఫోర్జరీ కేసులో ముఖ్య నిందితుడైన జయవర్ధన్ మంగళవారం జిల్లా కోర్టులో లొంగిపోయారు. అనంతరం కోర్టు అతనికి 14 రోజుల రిమాండ్ విధించింది. నెల్లూరు నగర మేయర్ పి. స్రవంతి భర్త అయిన జయవర్ధన్ నెల్లూరు కార్పొరేషన్‌లో అచ్చులను సృష్టించిన అధికారుల ఫోర్జరీ సంతకాల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతని కోసం పలు ప్రాంతాల్లో పోలీసులు దర్యాప్తు చర్యలు చేపట్టినప్పటికీ, తృటిలో తప్పించుకున్నాడు. ఉన్నత న్యాయస్థానాలు జయవర్ధన్ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించడంతో చేసేదేమీ లేక అతను జిల్లా కోర్టులో లొంగిపోయాడు.

# చంద్రబాబు లేకుంటే ఎక్కువ ప్రాణ నష్టం చూడాల్సి వచ్చేది

## - విజయవాడ వరదల్లో ఆయన కృషి బాధితుల కళ్లల్లో కనిపిస్తోంది - బాధితులకు నిత్యావసరాలు, కూరగాయలు పంపిణీ - ఆధైర్యపడవద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుంది: ఎమ్మెల్యే సునీత



బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** విజయవాడలో వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లేకుంటే ఎక్కువ ప్రాణ నష్టాన్ని చూడాల్సి వచ్చేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆమె 61వ డివిజన్ బాధ్యతలు తీసుకున్నారు. మంగళశారం ఉదయం నుంచి ఆమె విజయవాడలోని శాంతినగర్‌లో విస్తృతంగా పర్యటించారు. ఐఏఎస్ అధికారి సూర్యతేజ, పలువురు మున్సిపల్ కమిషనర్లు, కార్పోరేటర్ అభ్యర్థి ఉదయశ్రీ, టిడిపి నాయకులు ఎమ్మెల్యే సునీత వెంట వచ్చారు. సాయంత్రం జరిగిన పర్యటనలో మాజీ మంత్రి పీతల సుజాత, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్‌శర్మ, ఆలపాటి రాజా, ఎమ్మెల్యే, శ్రణ్‌కుమార్‌లు కలిసి పలు కాలనీల్లో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిభిరాలను పరిశీలించారు. ఈ పర్యటనలో ఏ ఇంట చూసినా క న్నీరే కనిపించింది. ర్పతి ఇంటి ముందు నీటితో తడిచిన, బురద మయమైన వస్తువులే కనిపించాయి. ఇంట్లో ఉన్న ఆధార్‌కార్డు మొదలు మొత్తం సర్వం కోల్పోయామని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి సంపాదించుకున్న డబ్బు, డాక్యుమెంట్లు, ఇతర వస్తువులన్నీ నీళ్ల పాలయ్యాయని కన్నీరు పెట్టుకున్నారు. బాధితుల ఆవేదన చూసి పరిటాల సునీత చలించిపోయారు. ఆ తర్వాత ఉదయం నుంచి రాత్రి వరకు పలు కాలనీల్లో పర్యటిస్తూ బాధ జతులకు నిత్యా వసరాలు, కూర గాయలు ఇతర వస్తువుల్ని పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా సునీత మాట్లాడుతూ.. బాధితుల ఆవేదన చూస్తుంటే.. చాలా బాధగా ఉందన్నారు. వారు సర్వం కోల్పోయి, సాయం కోసం చూస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 10 రోజుల నుంచి చంద్రబాబు రేయింబవళ్లు బాధజతులకు అండగా నిలిచారన్నారు. ఎవరు చూసినా వారి కష్టం చెప్పడంతోపాటు చంద్రబాబు సాయం గురించి మాట్లాడుతున్నా రన్నారు. వందేళ్ల క్రితం కూడా చూడని వరదలు వచ్చిన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుతో వ్యవహరించకపోయి ఉంటే ఇంకా ఎక్కువ ప్రాణ నష్టం జిగేదన్నారు. ప్రస్తుతం బాధితులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు. బాధితులు ఎక్కువగా వాహనాలు, టివిలు, ఫ్రిడ్జిలు వంటి వాటిని నష్టపోయారన్నారు. వాటిని రిపేరి చేయించే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మరోవైపు కాలనీల్లోనూ, ఇళ్లల్లో బురద చేరిపోయిందని, వాటిని ఫైర్ ఇంజన్ల ద్వారా శుభ్రం చేస్తున్నామని, ఇది ఇవాళ రేపు కొనసాగుతుందన్నారు. రెండు మూడు రోజుల్లో సాధారణ పరిస్థితి వస్తుందని, అప్పుడు నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేస్తామన్నారు. ఎక్కువగా ఇళ్లు, ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు, ఇతర ఆస్తుల డాక్యుమెంట్లు కోల్పోయారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని సునీత అన్నారు. బాధితులు పూర్తి స్థాయిలో కోలుకొని, పునఃస్థితికి వచ్చే వరకు మేము అండగా ఉంటామని సునీత అన్నారు.

# సాధనలో చెమటోడ్చిన ఆటగాళ్లు

## - 12 నుంచి రెండు మైదానాల్లో టోర్నమెంట్ - ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్

**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ కోసం ఇండియా ఏ,బి,సి,డి టీమ్ సభ్యులు జోరుగా సాధన కొనసాగించారు.మంగళవారం స్థానిక ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ఇండియా ఏ జట్టుకు చెందిన మయా ంక్ అగర్వాల్,రియాన్ వ రాగ్ , ఎన్ . కె. ర షీ ద్ , తి ల క్ వర్మ,శివందేబేతో పాటు మిగతా సభ్యులు ఇండియా బి జట్టుకు చెందిన అభిమన్యూ ఈశ్వరన్,రింకూ సింగ్,నవతీప్ సైనీ,వాషింట్టన్ సుందర్,ముఖేష్ తదితరులతో పాటుఇండియా సి,డి జట్టకు చెందిన ఈటగాళ్ళు ప్రాక్టీస్ చేశారు.మైదానంలో కసరత్తు చేసిన తరువాత నెట్స్ లో బ్యాటింగ్,బౌలింగ్ చేశారు.రెండో రౌండ్ పోటీలు ఈ నెల 12 నుంచి 15వ తేది వరకు నిర్వహిస్తారు.టీమ్ ఏ,టీమ్ డి జట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో బీ గ్రౌండ్‌లో,అదేవిధంగా టీమ్ బి,టీమ్ సీ జట్లు ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో బీ గ్రౌండ్‌లో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.తరువాత మూడో రౌండ్ పోటీలు ఈ నెల 19వ తేది నుంచి 22వ తేతి వరకు కొనసాగుతున్నాయి.ొరెండో రౌండ్ పోటీలు రెండు మైదానాల్లో నిర్వహించనున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ సిబ్బంది తెలయజేశారు.మంగళవారం ఆయన స్టేడియాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు



చేశారు.ప్రేక్షకులకు ఎలాంటి అబ్బందులు రాకుండా చూడాలని అందురు అవసరమైన సహకారం అందించాలని ఆయన పోలీసులకు సూచించారు.మ్యాచ్ ప్రశాంతంగా న్విహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.బీసీసీఐ మేనేజర్ అమిత్‌సిద్ధేశ్వర్,ఏసిఏ మహిళ క్రికెట్ వింగ్ ఆపరేషన్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి,ఏసీఏ లాజిస్టిక్ మేనేజర్ గౌరీ శంకర్,అడ్మిన్ మేనేజర్ ఆదిత్య వర్మ,రాహుల్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.

# బెంగళూరు, చిక్బల్లాపూర్‌లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు, చిక్బల్లాపూర్ నందు ఆది యోగి ఇషా ఫౌండేష న్‌ను నంది హిల్స్‌లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. ఆధ్యాత్మిక, ప్రకృతి సౌందర్యాలను ఆరాధించే పర్యాట కులను బెంగళూరులోని చిక్బల్లాపూర్ ఆది యోగి ఇషా ఫౌండేషన్, నంది హిల్స్‌లోని పర్యాటక ప్రాంతాలు ఎంతగానో ఆకట్టు కుంటాయి. పర్యాటకులకు ఎంతో భక్తి శ్రద్ధలతో చిక్కబళ్లాపూర్ జిల్లాలో, ఇషా ఫౌండేషన్ వారి ఈశా యోగా సెంటర్ ఆశ్రమంలో ఆదియోగి శివుని విగ్రహం, ఆశ్రమం జీవన కళ, సాంస్కృతిక సంప్రదాయాలను, ఆధ్యాత్మికతను ప్రోత్సహించడానికి నిలువుటద్దంగా నిలుస్తోందని, ఈ పవిత్ర ప్రదేశానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు మహా శివ విగ్రహాన్ని చూసేందుకు మరియు పూజించడానికి సందర్శిస్తారు. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు నగరానికి చేరువలో ఉన్న చిక్కబళ్ళాపూర్ జిల్లాలో నంది కొండలు ఒక అందమైన పర్వత ప్రాంతం. ఈ కొండలపై నుండి సూర్యోదయాన్ని తిలకించే పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందిస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవ స్థానంకు అనుబంధంగా తిరుచానూరు లోని పద్మావతిఅమ్మవారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈనెల 16వతేదీ నుండి 18వరకు మూడు రోజులు జరగనున్న అమ్మవారి పవిత్రో త్సవాలు పురస్కరించుకుని మంగళ వారం ఉదయం ఆలయంలో శుద్ధి చేపట్టారు. వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. అనంతరం ఉదయం 7గంటల నుండి 9.30గంటల వరకు ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధిచేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణంతో సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో కల్యాణతోత్సవం, ఊంజల్‌సేవ రద్దయ్యింది. ఈ కార్యక్రమంలో పద్మావతిఅమ్మవారి ఆలయ ఎఇఒ రమేశ్, సూపరింటెండెంట్ శేషగిరి, అర్చకుడు బాబుస్వామి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు సుభాష్, గణేశ్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికి మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అనంతరం హైదరాబాద్‌కు చెందిన స్వర్ణకుమార్‌రెడ్డి 11పరదాలను ఆలయానికి విరాళంగా అందించారు. ప్రతి ఏటా భక్తుడైన దాత ఈ విరాళం అందించడం ఆనవాయితీ. కాగా 16వతేదీ నుండి మొదలయ్యే పవిత్రోత్సవాల్లో తొలిరోజు పవిత్ర ప్రతిష్ట, 17న పవిత్ర సమర్పణ, చివరిరోజు 18న మహాపూర్ణాహుతి చేపడతారు.

## సిఎం చంద్రబాబు అనుభవంతోనే వరదబాధితులకు సత్వర సాయం :ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేదస్సు, పరిపాలన అనుభవంతోనే విజయవాడ వరద బాధితులను అన్ని విధాలా ఆదుకోగలిగారని టిడిపి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఎంతోమంది నిరాశ్రయులకు, బాధితులకు నిత్యావసరాలు అందించడం ఆయన శ్రమకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలోని యంత్రాంగం పూర్తిగా విజయవాడలోనే ఉండి సేవలు చేయడం అభినందనీయమన్నారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'హెల్మెట్ ధరించి' కొండెక్కుదాం

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుపతినుండి తిరుమలకు వచ్చే ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు తప్పని సరిగా "హెల్మెట్"ధరించి రావాలని తిరుమల పోలీసులు హితవు చేశారు. అంతేగాక ఘాట్‌లో హెల్మెట్ దరించి వాహనాలు నడుపుతామని తిరుమల పోలీసులు వాహనదారులతో ప్రమాణం చేయించారు. తరచూ తిరుమల రెండో, మొదటి ఘాట్‌లో ప్రమాదాలు జరుగుతుండటం, ద్విచక్రవాహనదారులు గాయాలకు గురవడం జరుగుతోంది. అంతేగాక ఘాట్‌లో అధికవేగంగా ప్రయాణిస్తూ రైలింగ్‌లను, పిట్టగోడలను ఢీ కొంటున్నారు. ఈ ప్రమాదాలపై జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ ఆదేశాలతో ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్ మంగళవారం ఉదయం తిరుమల రెండోఘాట్‌లో హరిణి శిబిరం వద్ద ఆకస్మిక తనిఖీలు చేశారు. తిరుపతి నుండి తిరుమలకు వచ్చే ద్విచక్రవాహనదారులు అలిపిరి టోల్‌గేట్‌లో తనిఖీ సమయంలో మాత్రమే హెల్మెట్ దరించి ఆ తరువాత వాహనాలకు తగిలిస్తున్నారు. దీనివల్ల అదుపుతప్పి ద్విచక్రవాహనం ప్రమాదానికి గురైతే క్షతగాత్రులవుతూన్నారు. దీన్ని నియంత్రించడానికి ఘాట్‌లో మద్యమధ్యన ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు.


**VMRDA విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ**

**పత్రికా ప్రకటన**

**Online No.1167/0037/LP/VMRDA/2024/L8, Dt.10/09/2024**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **చాగంటి దేవలపర్స్, ముమ్మనేని రవి చంద్**, చీడిపాలెం గ్రామం, ఎస్.కోట మండలం, విజయనగరం జిల్లా, నందలి సర్వే సంఖ్య 48/1 లలో ఎకరములు 4.9506 సెంట్లు గల లే-అవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం **ఫైల్ ఆన్‌లైన్ నెం.1167/0037/LP/VMRDA/2024, తేది.04.09.2024** నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగి యున్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 7 రోజులలోపు విఎంఆర్‌డిఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి, సదరు ధరఖాస్తు పై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటిన్ కమీషనర్, VMRDA

**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (NIELIT)**
**NIELIT భవన్, ప్లాట్ నం.3, PSP పాకెట్, సెక్టార్-8, ద్వారకా, న్యూఢిల్లీ - 110077**

रा.इ.सू.प्रौ.सं NIELIT

**బహిరంగ ప్రకటన**

భారత ప్రభుత్వం, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (MoE & IT) మంత్రిత్వ శాఖ పాలనా స్వాధీన అధీనంలోని ఒక స్వతంత్ర ప్రతిపత్తిగల శాస్త్రీయ సంస్థ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (NIELIT) (పూర్వపు DOEACC సొసైటీ) దాని "O" లెవెల్ (IT) కోర్సు "A" లెవెల్ (IT) కోర్సులు, కంప్యూటర్ కాన్సెప్ట్‌పై కోర్స్ (CCC), బేసిక్ కంప్యూటర్ కోర్స్‌లు (BCC) పై కాపీ రైట్ కలిగి ఉన్నదని ఇందుమూలముగా ప్రజానీకానికి ప్రకటిస్తోంది.

పైన పేర్కొనబడిన కోర్స్‌లు నిర్వర్తించడం/నడిపించడానికి నాన్ ఎక్రిడిటెడ్ సంస్థలు అనుమతించబడవు. వారి ప్రదేశాలలో ఈ పై కోర్సులను నిర్వర్తించడం/నడపటం చేయాలంటే ఆ సంస్థ సంబంధిత కోర్సు కొరకు NIELIT యొక్క ఎక్రిడిటేషన్ తప్పనిసరిగా కలిగి ఉండవలెను.

NIELIT వెబ్‌సైట్‌పై గుర్తింపు పొందిన సంస్థల జాబితా అందుబాటులో ఉంది. మరియు ఎప్పటికప్పుడు సవరించబడుతోంది.

NIELIT యొక్క ఎక్రిడిటేషన్ లేకుండా ఈ కోర్సులను నడుపుతున్నట్టు బాధ్యులైన సంస్థలు ఉన్నట్లయితే, NIELIT యొక్క కాపీ రైట్ ఉల్లంఘన కారణంగా వారిపై కఠినమైన చట్టపరమైన చర్య తీసుకోబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

CBC 06102/12/0008/2425

రిజిస్ట్రార్

**FORM NO.14**
**{See Regulation 33(2)}**

**OFFICE OF THE RECOVERY OFFICER-II**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.66 of 2016 in OA No.43 of 2012

**Union Bank of India (e-Andhra Bank), Dwarakanagar Branch, Visakhapatnam**
**Versus**
**Sri Upadhyayula Ramalinga Sastry & Another**

To

**(CD 1) Sri Upadhyayula Ramalinga Sastry, S/o Sri Sree Rama Murthy,** Flat No.407, A Block, LIC Jeevan Visakha Apartments, Seethammadhara, Visakhapatnam.

**(CD 2) Smt Upadhyayula Hema, W/o Sri Ramalinga Sastry,** Flat No.407, A Block, LIC Jeevan Visakha Apartments, Seethammadhara, Visakhapatnam.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/43/2012** an amount of **Rs. 15,48,145/- (Rupees fifteen lakhs forty eight thousand one hundred forty five only)** along with pendentellite and future interest @ 14.00% p.a. with half yearly rests w.e.f. **27.09.2012** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 22-10-2024 at **10:30 a.m**. for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

**Given under my hand and the seal of the Tribunal, on this date: 26.03.2024**

(B.N.S.V.S.K. Bangarraju)
Recovery Officer

**ignou THE PEOPLE'S UNIVERSITY Indira Gandhi National Open University (IGNOU)**
Regional Centre, Visakhapatnam
II Floor, VMRDA Complex, Ushodaya Junction, MVP Colony, Visakhapatnam.
Ph: 0891-2511200. email: rcvisakhapatnam@ignou.ac.in
website: www.ignou.ac.in / www.rcvishakhapatnam.ignou.ac.in

A++ NAAC

**Corrigendum**

With reference to our tender notice for office space published on 06.09.2024, Bidders are hereby informed that the last date to submit the complete tender documents is extended as given below ;

Submission of complete tender document - 17.09.2024 at 3.00 pm
Bids opening date & time - 17.09.2024 at 3.30 pm

Other terms and conditions will remain the same.

Regional Director

119Pg6exHMNWJQE.qxd:119Pg6exHMNWJQE.qxd 1/1/02 6:26 AM Page 1



# పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు



వరద సహాయక చర్యల్లో మంత్రి అచ్చెన్నాయుడు

## - వ్యవసాయ, మార్కెటింగ్ మంత్రి అచ్చెన్నాయుడు
## - మార్కెటింగ్ శాఖ, సిసిఐ పరిధిలో 50 పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్తి కొనుగోళ్ళ ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మార్కెటింగ్ శాఖ,కాటన్ కార్పొరేషన్ అధ్వర్యంలో రాష్ట్రంలో మొదటి దశలో 50 కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వం గరిష్టంగా రూ.7521 మద్దతు ధరకు కొనుగోళ్ళు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు,కొనుగోలు ప్రక్రియకు నూతన మార్గదర్శకాలు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఈ ఏడాది 5.79 లక్షల హెక్టార్లలో 6 లక్షల టన్నుల దిగుబడిని అంచనా వేసినట్లు తెలిపారు. సీసీఐ,మార్కెటింగ్ శాఖ గుర్తించిన మార్కెట్ యార్డులు,జిన్నింగ్ మిల్లుల్లోనే కొనుగోళ్ళు జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్వర్యంలో కొను గోళ్ళ ప్రక్రియ జరగడంతో పాటు అసైన్డ్ కొనుగోలు విధానం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు సిసి కెమేరాల ఏర్పాటు,భీమా సదుపాయం కల్గి ఉండాలని అధికారులను ఆదేశించామన్నారు. పత్తి సేకరణకు కొనుగోలు కేంద్రాల్లో ప్రతిరోజు సాయంత్రం 5 గంటల వరకు అనుమతినిచ్చామని, రైతుల ప్రయోజనం కోసం సాయంత్రం 6 గంటల వరకు అంటే అదనంగా ఒక గంట గ్రేస్ పిరియడ్‌గా కేటాయించామన్నారు.

పత్తి కొనుగోలు కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్, మార్కెటింగ్, వ్యవసాయం అధికారులు,పోలీసు,అగ్నిమాపక అధికారులతో కలిసి కమిటీ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. విజయవాడలో మంగళవారం అచ్చెన్ననాయుడు వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు.



# పెరుగుతున్న వరద ఉధృతి
## - నీట మునిగిపోతున్న పంట పొలాలు
## - పర్యవేక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** ఏలేరు నుండి దిగువకు విడుదల చేసు_న్న వరద నీటి కారణంగా మండలంలో పలు గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. ముంపు గ్రామంలోని ప్రాంతాల్లో అధికారులు, ప్రజా ప్రతి నిధులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా వరద ప్రభావం అధికంగా ఉన్న పాత, కొత్త ఇసుకపల్లి, నాగులా పల్లి, రమణక్కపేట గ్రామాల్లో ముందస్తుగా అప్రమత్తం చేశారు. అవసరం అయితే పునరా వాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికార యంత్రాంగం తెలిపారు. పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాష్ట్ర డాక్టర్స్ సెల్ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ తదితరులు మునిగిన పంటలను పరిశీలించారు. తహసీల్దార్ చిన్నారావు, ఎంపిడీఓ వెంకట నారాయణ, వ్యవసాయశాఖ అధికారి జోగిరాజుతో పాటు పలువురు మండల స్థాయి అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ఇప్పటి వరకూ మండల పరిధిలో 100 హెక్టార్లలో వరి పంట వరద నీటిలో మునిగినట్లు వ్యవసాయ అధికారి జోగిరాజు తెలిపారు. కాలువలకు గండ్లు పడే ప్రమాదం ఉన్న ప్రదేశాల్లో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. మట్టి బస్తాలను సిద్ధం చేశారు.

# అమరావతిలో హ్యాపీ నెక్స్ట్ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం అనుమతి

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త ప్రతినిధి:**రాజధాని పరిధిలో నివాస సముదాయాల ప్రాజెక్ట్ హ్యాపీనెస్ట్‌కు సవరించిన అంచనాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.930 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అనుమతిని మంజూరు చేసింది. ఈ మేరకు పనులను ప్రారంభించేందుకు సిఆర్డీయే సిద్ధమైంది. ప్రాజెక్ట్‌పై పడే రూ.216.61 కోట్ల అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుండి ఇచ్చేందుకు గతంలో సిఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన సిఆర్డీయే అథారిటీ సమావేశంలో ఆమోదం తెలియచేసింది.

సిఆర్‌డియే అథారిటీ సమావేశంలో ప్రాజెక్ట్ నిర్మాణానికి అయ్యే అదనపు వ్యయానికి ఇప్పటికే ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో హ్యాపీనెస్ట్ పనులు చేపట్టక పోవడంతో రూ.216 కోట్లకు పైగా ప్రాజెక్ట్ వ్యయం పెరిగింది. ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు వీలుగా టెండర్లను సీఆర్డీయే జ్యుడీషియల్ ప్రీవ్యూకి పంపించింది. ఈ మేరకు ప్రాజెక్ట్ నిర్మాణం కోసం త్వరలో సిఆర్డీయే టెండర్లను పిలువనుంది. 12 టవర్లుగా జీ ప్లస్ 18 ప్రాతిపదికన నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం 1200 ఫ్లాట్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# వేనాడు దీవిలో ఘనంగా అల్లాతాత గంధోత్సవం
## - భారీగా తరలివచ్చిన జనం - పులికాట్ సరస్సులో వాహనాల బారులు
## - పటిష్టమైన పోలీసు బందోబస్తుతో ఉత్సవం



**తడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** శతాబ్దాల చరిత్ర కలిగిన తడ మండలం వేనాడు దీవిలో మంగళవారం గంధోత్సవం ఘనంగా ముగిసింది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వేనాడు దర్గాకు విశేష ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ షేక్ దావూద్‌షావలి అల్లాతాతగా పూజలందుకుంటున్నారు. హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ ఈ దర్గాకు సాధారణ రోజుల్లోను జనం తండోపతండాలుగా వస్తున్నారు. ఈసారి మంగళవారం 29వ గంధోత్సవం సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు వాయువ్య దిశలో, పులికాట్ సరస్సు మధ్యలో వేనాడు దీవి ఉంది. సూళ్లూరుపేట, శ్రీహరికోట మార్గం నుంచి అటకానితిప్ప చీలురోడ్డు ద్వారా వేనాడు దీవికి భక్తులు చేరుకున్నారు. వన్యమృగసంరక్షణ చట్టం వల్ల వేనాడు దీవికి ఇప్పటికీ మంచి రహదారి నిర్మించలేకపోతున్నారు. ఈసారి కూడా గతుకుల రోడ్డు ప్రయాణం తప్పలేదు. ఆర్టీసీ బస్సులు, ఆటోలు, జీపులు ఎక్కువగా వచ్చాయి. వీటికితోడు దూరప్రాంతాల నుంచి ఖరీదైన వాహనాలు కూడా ఈ మార్గం బాట పట్టాయి. వేనాడు దీవి ప్రధాన గ్రామానికి కొంతదూరంలో అటవీ ప్రాంతాన చిన్నచిన్న గుబురు మొక్కలు, ఇసుక మధ్య ఏర్పడిన ఈ అల్లాతాత సమాధిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. 144 అడుగుల పొడవైన ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమాధి ఇక్కడ ఉంది. ఎందరో విఐపిలు, సినీ నేపథ్యం కలిగిన వారు ఈ సమాధి, దర్గాల వద్ద మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా మారింది. మంగళవారం అదే రీతిలో అనేకమంది ప్రముఖులు వచ్చి బాబాను దర్శించుకున్నారు. వేనాడు దీవిలోని హిందువులు దగ్గరుండి గంధోత్సవం జరిపించారు. ముజావర్లు, ముస్లిం మతపెద్దలు వివిధ ప్రాంతాల నుంచి చేరుకున్నారు. దర్గాను విద్యుద్దీపాలంకరణలతో అందంగా అలంకరించగా, గ్రామస్థులు కూడా ఇది తమ పండుగగా భావించి వారికి తోచిన విధంగా తమ ఇళ్లను, వీధులను అలంకరించుకున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తుల వినోదం కోసం ఖవ్వాలి కార్యక్రమాలు, మేళతాళాలు, భజంత్రీలు వంటివి ఏర్పాటు చేశారు. రాత్రి పొద్దుపోయే దాకా ఇక్కడ పలువురు ప్రముఖులు వస్తున్నారు. తిరుపతి జిల్లా నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులు పెద్దసంఖ్యలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఉచిత వైద్యశిబిరాలు, అన్నదాన శిబిరాలు గ్రామస్థుల, దాతల సహకారంతో ఏర్పాటు చేశారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడంలో పలువురి సహకారం తీసుకున్నారు. ఈసారి హుండీలో మాత్రమే మొక్కులు నగదు చెల్లించాలని, ఎవరికీ నగదు ఇవ్వవద్దని గ్రామపెద్దలు బోర్డుల ద్వారా తెలియజేశారు. ఆ మేరకు ఇక్కడ హుండీలలో చకచకా నగదు వేస్తున్నారు.

ఈ మొత్తాన్ని దర్గా అభివృద్ధికి వెచ్చిస్తామని గ్రామపెద్దలు తెలిపారు.



పిసిసి ఉపాధ్యక్షునిగా ఎన్నికైన న్యాయవాది గుర్నాథంను సత్కరిస్తున్న దృశ్యం

# పిసిసి ఉపాధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది గురునాథం నియామకం

పిసీసీ ఉపాధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది, బెజవాడ బార్ మాజీ అధ్యక్షులు వివి గురునాథంను నియమిస్తూ ఎఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ఆదేశాలు జారీ చేశారు. ఆ నియామకపు ఉత్తర్వులు ఆయనకు అందాయి.రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సూరాబత్తుల మల్లేశ్వరరావు,సీనియర్ న్యాయ వాదులు పడవల ఏడుకొండలు, రాజశేఖర్, గుంటూరు న్యాయవాది విజయానంద్,సురేష్ తదితరులు ఆయనను సత్కరించారు.

# వరద బాధితులకు ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ పరామర్శ

**కుప్పం,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** విజయవాడ నగరం పరిధిలో ఉన్న 30వ డివిజన్ బుడమేరు వాగు, కోడూరు వారి వీధిలో వరద ముంపు ప్రాంతాల్లో మంగళవారం తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం తెదేపా సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. ఈసందర్భంగా నీట మునిగిన ఇళ్లను పరిశీలించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి జరిగిన వరద నష్టం గురించి అడిగి తెలుసుకున్నారు. ముంపు ప్రాంతాల్లో తక్షణం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. ఇళ్ల వద్ద ఉన్న మురుగునీరు తక్షణం తొలగించాలన్నారు. అలాగే అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చేయాలని సూచించారు. ముంపు ప్రాంతాల్లో నష్టపోయిన ప్రజలకు ఆయన ధైర్యం చెప్పారు. సిఎం చంద్రబాబునాయుడు తప్పకుండా బాధిత కుటుంబాలను ఆదుకుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున అందిస్తున్న నిత్యావసరాల రేషన్ కిట్లు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బాధిత ప్రజలకు ప్రభుత్వం తరపున యుద్ధప్రాతిపదికన నిత్యావసరాలు అందించాలని, అలాగే వరద నష్టపరిహారం సైతం బాధితులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. నివాస ప్రాంతాల్లో వరదల కారణంగా పేరుకుపోయిన బురద మట్టిని తొలగించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను సూచించారు.



పారిశుద్ధ్య కార్మికులకు తగు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

# వరద బాధితులకు విరాళాలు

## సిఎం చంద్రబాబుకు 1.50కోట్ల చెక్కు అందజేత
### - వరద బాధితులకై ఎపి ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ విరాళం !!

**కుప్పం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** విజయవాడ నగరం పరిసర ప్రాంతాల్లో వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఎపిపిఇఎంఎ) ముందుకు వచ్చి తమ ధాతృత్వాన్ని చాటుకుంది. ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా రూ 1.50 కోట్ల రూపాయల చెక్కును ఎపి ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ అధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు విద్యాసాగర్ అందజేశారు. భారీ విరాళాన్ని అందజేసిన అసోసియేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా భారీ వర్షాలకు విజయ వాడ పరిసర ప్రాంతాలు నీట మునిగాయని దీంతో తమవంతుగా బాధిత ప్రజలను ఆదుకునేందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు తమ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళం అందించినట్లు పేర్కొన్నారు. వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సాయం అందించడంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఇప్పటికే ముందున్నాయన్నారు.



సిఎం చంద్రబాబునాయుడుకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, విద్యాసాగర్ తదితరులు

## విద్యుత్ ఉద్యోగుల ఒకరోజు జీతం రూ.10,61,81,614 వరద బాధితులకు విరాళం
### - సిఎం సహాయ నిధికి విరాళ మొత్తం చెక్కును చంద్రబాబుకు అందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాధితులకు ఇంధనశాఖలోని అన్ని విభాగాలు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.ఎన్టీఆర్ కలెక్టరేట్లో మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల ఒకరోజు జీతం రూ.10,61,81,614 సీఎం సహాయ నిధికి అందజేత. గత పది రోజులుగా విజయవాడ నగరంలో వరదలవల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో ముఖ్య మంత్రిచంద్రబాబుఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ బాధితులకు అండగా నిలబడుతూ పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడారు. రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ముఖ్యమంత్రి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తూనే తమ సేవలు అందిస్తున్నారు. 3-4 లక్షల విద్యుత్ కనెక్షన్ల పునరుద్ధరణ చేయడం జరిగింది. విద్యుత్ ఉద్యోగులు ఒకరోజు జీతం 10 కోట్ల 21 లక్షల 18 వేల 694 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం మంచి పరిణామం. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి అందిస్తున్న సేవలకు గుర్తింపు వచ్చింది.

## ముఖ్యమంత్రి వరద సహాయ నిధికి ఒక రోజు వేతనం విరాళంగా ఇచ్చిన ఐఎఎస్ అధికారులు

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సీఎం వరద సహాయక నిధికి ఐఎఎస్ అధికారులు ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందజేసారు. విరాళానికి సంబంధించిన అధికృత అంగీకార పత్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ చేతుల మీదుగా విజయవాడ కలెక్టరు కార్యాలయంలో సీఎం చంద్రబాబునాయుడికి అందజేసారు.ఈ కార్య క్రమంలో సీనియర్ ఐఎఎస్ అధికారులు ఆర్‌పి సిసో డియా. బుడితి రాజ శేఖర్, సాయిప్రసాద్,

ముప్వల తిరుమల కృష్ణ బాబు, విజయానంద్, వీరపాండ్యన్.

జి.సృజన తదితరులు పాల్గొన్నారు.



వరద సహాయ నిధికి విరాళాన్ని అందిస్తున్న ఐఏఎస్ అధికారులు

## వరద బాధితులకు సర్వేపల్లి పారిశ్రామికవేత్తల రూ.3 కోట్ల విరాళం

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వరద బాధితులను ఆదుకునేందుకు నెల్లూరు జిల్లా సర్వేపల్లి పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. మాజీ మంత్రి సోమిరెడ్డి ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గం నుంచి రూ.3 కోట్ల విరాళం అందించారు. జెమినీ ఎడిబుల్ ఆయిల్స్ అండ్ ఫ్యాట్స్ లిమిటెడ్ సీఎం సమాయ నిధికి రూ.2 కోట్ల విరాళాన్ని అందించగా పామాయిల్ పారిశ్రామికవేత్తలు రూ.50 లక్షల చొప్పున విరాలం ఇచ్చారు. విజయవాడ కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును కలిసి చెక్కులు అందించారు.

## వరద బాధితులకు మెడికల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ డాక్టర్ యలమంచిలి రాజారావు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.10 లక్షల విరాళం

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో మీడియాతో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ డాక్టర్ యలమంచిలి రాజారావు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.10 లక్షల విరాళం అందించి మాట్లాడుతూ వయసును కూడా లెక్క చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల కోసం అహర్నిశలు శ్రమ పడుతున్నారు. నావంతుగా వరద బాధితుల కోసం రూ10 లక్షల విరాళం అందిస్తున్నాను. అలాగే ప్రతి ఒక్కరూ కూడా మీకు తోచింది సాయం చేయడంఇ. వరద బాధితుల కోసం ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోంది. ఇలాంటి సమయంలోనే మనందరం ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయం ఎవరి స్తోమతను బట్టి వరద బాధితుల కోసం సాయం చేసేందుకు లక్షలాదిగా తరలి వచ్చి ముఖ్యమంత్రి సహాయ నిధికి సాయం అందించాలన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఎక్సైజ్‌శాఖ రూ.1.14కోట్లు విరాళం అందజేత

**విజయవాడ సెప్టెంబరు 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ వరదలు ముంచెత్తాయి. ముఖ్యంగా విజయవాడ నగరాన్ని భారీ వర్షాలు వరదలు వలన అపార నష్టం జరిగింది. అంచనా వేస్తుంటే నష్టం పెరిగిపోతూనే ఉంది. ఓ వైపు ప్రజల ఆస్తులు వాహనాలు పంటలు విద్యుత్ వ్యవస్థ రవాణా వ్యవస్థ మున్సిపల్ వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ ఇలా అనేక రకాలుగాభారీ నష్టాన్ని చవిచూడాల్సిన వచ్చింది.వారికి అండగా నిలుస్తూ దాతలు ముందుకు వస్తున్నారు. సినీ రాజకీయ ప్రముఖులు, ఉద్యోగులు సంఘాలు రాజకీయ పార్టీలు వ్యక్తులు సంస్థలు సపీఎం సహాయ నిధికి విరాళాలు ఇస్తున్నారు. ఇక ఈ రోజు కూడా సీఎం సహాయ నిధికి భారీగా విరాళాలు వస్తున్నాయి.ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల జేఏసీ తమ వంతు సాయంగా వరద సాయం అందించారు. ఎక్సైజ్ ఉద్యోగులు మా శాఖ నుంచి రూ.2.70 కోట్ల మేర వరద బాధితులకు సాయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు అందించారు. మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో సీఎం చంద్రబాబును కలిశారు. రూ.1.14కోట్లుకుపైగా భారీగా వరద సహాయాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వరదల్లో విద్యుత్ ఉద్యోగులు కష్టపడి పని చేశారు. విద్యుత్ పునరుద్ధరించడంలో విద్యుత్ ఉద్యోగులు అద్భుతంగా పని చేశారు. వరద బాధితులకు సేవలతో పాటు వరద సాయం కింద ఒక్క రోజు జీతాన్ని ఇచ్చారు. చంద్రబాబు పడుతున్న కష్టానికి ఊడతా భక్తిగా విద్యుత్ ఉద్యోగులూ చేయూనిచ్చారని పేర్కొన్నారు.




సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఎక్సైజ్‌శాఖ పక్షాన భారీ విరాళాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

# దసరా ఉత్సవాల నిర్వహణపై రెండురోజుల్లో ప్రణాళికలందించండి: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 10, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జరగబోయే దసరా ఉత్సవల ఏర్పాట్లకు సంబంధించి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఇఓ కెఎస్ రామారావు ఇతర ఉన్నతాధికారులతో ఈ సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితంగా సౌకర్యవంతంగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. కొండపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను త్వరితంగా పూర్తి చేయాలన్నారు. దసరా ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించిన కార్యాచరణను రెండు రోజుల్లో పూర్తి చేసుకుని తనకు అందించమని అధికారులను ఆదేశించారు. శ్రీ అమ్మవారికి జరిగే దసరా ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలని ఆదేశించారు. దుర్గమ్మ ఆలయంలో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ, ఇఓ కెఎస్ రామారావు, దేవదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగాధికారులు, ఇతర అధికారులతో కలిసి నిర్మాణంలో వున్న రిటైనింగ్ వాల్‌ను పరిశీలించారు. ఇటీవల వరదల సమయంలో కొండరాళ్ళు విరిగిపడి కూలిపోయిన రిటైనింగ్ వాల్‌ను పరిశీలించారు. అనంతరం కొండపై ఓం టర్నింగ్ పాయింట్ వద్ద జరుతు గున్న రాక్‌ఫాల్ మిటీగేషన్ పనులను పరిశీలించారు. పవిత్ర కృష్ణమ్మకు పంచ హారతులు కార్యక్రమాన్ని పున: ప్రారంభించడానికి తగిన ఏర్పాట్లుచేయాలని శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు అధికారులకు ఆదేశాలిచ్చారు. ఈ మేరకు ఆయన దుర్గాఘాట్ వద్ద పంచహారతులు జరగాల్సిన ప్రదేశాన్ని ఆలయ అధికారులు, వైదిక కమిటీ, పండితులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు పంచహారతులు ప్రారంభించడానికి వీలుంటుందన్నారు.



దసరా ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష చేస్తున్న మంత్రి ఆనం

11-9Pg5.qxd:11-9Pg5.qxd 1/1/02 5:55 AM Page 1



# మణిపూర్‌లో మళ్లీ పెరుగుతున్న హింస

## ఐదురోజులపాటు ఇంటర్నెట్ సేవలు బంద్



**ఇంఫాల్, సెప్టెంబరు 10:** మణిపూర్‌లో చెలరేగుతున్న హింసతో ప్రభుత్వం కట్టడి చర్యలు ప్రారంభించింది. ఐదురోజులపాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. శాంతిభద్రత పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తుండటంతో అల్లర్లను కట్టడి చేసేందుకు కఠిన చర్యలుచేపట్టింది. ఉద్రిక్తతలు ఎక్కువగా ఉన్న మూడుజిల్లాల్లో కర్ఫ్యూ అమలు చేస్తోంది. ఇంఫాల్, మధ్య, తూర్పు, పశ్చిమ జిల్లాల్లో కర్ఫ్యూను ప్రకటించారు. ముందురోజే ఇంఫాల్‌లో కేంద్ర దళాలను వెనక్కి పంపించేయాలంటూ పెద్ద ఎత్తున కాగడాల ర్యాలీని నిర్వహించిన సంగతి తెలిసిందే. హిందూ మైయిటీ తెగ ,క్రైస్తవ ప్రభావితమైన కుకీ తెగల మధ్య జాతుల వైరంగా కుతకుతలాడుతున్న సంగతి తెలిసిందే. విద్వేష ప్రసంగాలు, ఫోటోలు వంటి వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేసే ప్రమాదం ఉందని అందుకే ముందస్తు చర్యలుగా ఇంటర్నెట్ సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇంటర్నెట్, మొబైల్‌డేటా సేవలు అన్నీ కూడా నిలిచిపోతాయి. లీజ్‌లైన్లు, వీశాట్‌లు, బ్రాడ్‌బాండ్లు, విపిఎన్ సేవలు వంటివి మొత్తం నిలిచిపోతాయి. ఈనెల 15వ తేదీవరకూ ఈ ఉత్త ర్వులు అమలులో ఉంటాయని ప్రభుత్వం ప్రకటించింది. ఏడాదికిపైగా మణిపూర్‌లో ఈ రెండు తెగలమధ్య వైరం నడుస్తున్న సంగతి తెలిసిందే.రాష్ట్రానిఈ రెండుతెగలమధ్య వైరం విభజించివేసింది. గతవారంలో కనీసం 11 మంది చనిపోయారు. ప్రత్యర్థివర్గంలోని మిలీషియాలు రాష్ట్రంలోని కొన్ని చోట్ల బ్లాకేడ్‌లు ఏర్పాటు చేయడంతో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తాయి. రాష్ట్రరాజధాని ఇంపాల్‌లో కూడా ఇదే పరిస్థితిఉంది. మణిపాల్‌లోయ ప్రాంతంలోకూడా విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రదర్శనలు నిర్వహించారు. నిరసనకారులు మిలిటెంట్లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఆధునిక ఆయుధాలను ఉపయోగిస్తున్నారని, డ్రోన్లద్వారా దాడులకు పాల్పడుతున్నారని పోలీసులు కూడా అంగీకరించారు. వీటివల్లనే రెండోసారి దాడులు పెరిగినట్లు తేలింది. ఈ ఉద్రిక్తతలను మరింతగా విస్తృత ప్రచారంలోకి రాకుండా కట్టడిచర్యలు అనివార్యం అవుతున్నా యని, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిపై షేర్‌చేయకుండా ఇంటర్నెట్ సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మైయిటీ, కుకీ తెగలమధ్య సుదీర్ఘకాలంగా ఈ వైరం నడు స్తోంది. భూమి, ప్రభుత్వ ఉద్యోగాల్లోనే సమాన వాటా ఉండాలన్న డిమాండ్ ఇరుతెగలమధ్య వైరాన్ని రాజేసింది. ఇదిలా ఉండగా కొత్తగా భారీ ఎత్తున రాజ్‌భవన్‌వైపు వెళ్లేందుకు నిరసకారులు నిర్వహించిన ర్యాలీని అందరూ అడ్డుకున్నారు. మణిపూర్ వర్సిటీ విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున నిరసనల్లో పాల్గొన్నారు. తూర్పు, పశ్చిమ ఇంపాల్ జిల్లాల్లో కర్ఫ్యూను అమలు చేస్తున్నారు.



# సుప్రీం ఉత్తర్వులను ధిక్కరించిన వైద్యులు

## గడువు తేదీన కూడా భారీ ఎత్తున నిరసన ప్రదర్శన


**కోల్‌కత్తా, సెప్టెంబరు 10:** విధుల్లో చేరాలని, రోగులకు ఇబ్బందులు కలిగించవద్దని పేర్కొంటూ సుప్రీంకోర్టు ముందురోజు జారీచేసిన ఉత్తర్వులను సైతం బెంగాల్‌లోని జూనియర్ డాక్టర్లు, వైద్యులు, వైద్యసిబ్బంది అతిక్రమించారు. వారు తమ నిరసనను కొనసాగించారు. సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకల్లా అందరూ విధుల్లో చేరాలని, అయితే ప్రభుత్వం కూడా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోదని, డ్యూటీల్లో ఉన్న తర్వాతకూడా వారిని ఎలాంటి వేధింపులకు గురిచేయదని సుప్రీంకోర్టు స్పష్టంచేసినప్పటికీ కూడా వైద్యులు పెడచెవిన పెట్టారు. ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రైనీ వైద్యురాలు కుటుంబానికి న్యాయం జరగాలని, ఆమె మృతికి సంబంధించిన వారిపై సమగ్ర దర్యాప్తుచేయడంతోపాటు కఠిన కార్యాచరణ అమలుచేయాలని తమ డిమాండ్లు నెరవేరేంతవరకూ సమ్మెకొనసాగిస్తామని వైద్యులు ప్రకటించారు. ఇప్పటికే పశ్చిమబెంగాల్‌ప్రభుత్వం నిరసనల కారణంగా 23 మందిచనిపోయారని, మరికొందరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో సుప్రీంకోర్టు బెంగాల్ ప్రభుత్వంనుంచి హామీని తీసుకుని మరీ వైద్యులను విధుల్లో చేరాలని ఆదేశించింది. కోల్‌కత్తా పోలీస్ కమిషనర్‌ను తొలగించాలని ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఆరోగ్యసేవల డైరెక్టర్‌ను, వైద్యవిద్య డైరెక్టర్‌నుమంగళవారం ఐదు గంటల్లోపు తొలగించాలని డిమాండ్‌చేస్తున్నట్లు తెలిపారు. మేంబహిరంగ చర్చకు సిద్ధమేనన్నారు. గతనెల తొమ్మిదవ తేదీనుంచి జూనియర్ డాక్టర్లు తమ నిరసనను కొనసాగిస్తున్నారు,మహిళా పోస్టుగ్రాడ్యుయేట్ ట్రైనీపై జరిగిన హత్యాచారం సంఘటనతో ఈ ఆందోళన మరింత తీవ్రతరం చేసారు. అయితే తమ ఆందోళనకు గుర్తుగా వైద్యులు అందరూ చీపుళ్లుపట్టి ఆరోగ్యశాఖ కేంద్ర కార్యాలయం వరకూ మార్చ్ నిర్వహించారు. ఆరోగ్యశాఖను పరిశుభ్రం చేస్తున్నామని, వారి ఆలోచనాధృక్పథంలో కూడా మార్పు తెచ్చేందుకే ఈ చర్యలు అని వైద్యులు చెపుతున్నారు. స్వాస్థ్యభవన్‌ప్రవేశ ద్వారం వద్ద ఆందోళనకారులు రాకుండా భారీ ఎత్తున బారికేడ్లు ఏర్పాటుచేసి పెద్దసంఖ్యలో పోలీసులను మొహరించారు. తమ ఐదు డిమాండ్లకు మంగళవారం సాయంత్రం ఐదు గంటలవరకూ గడువు ఇస్తున్నట్లు వైద్యులు తెలిపారు.వారు రాజీనామాలు చేయనిపక్షంలో తాము స్వాస్థ్యభవన్ వద్ద నిరసన ప్రదర్శన కొనసాగిస్తామని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం తామిచ్చిన డిమాండ్ల చార్టర్‌ను పూర్తిచేయలేని పక్షంలో తాము స్వాస్థ్యభవన్‌వద్ద నిరవధిక ఆందోళనకు దిగుతామని వైద్యులు చెపుతున్నారు.

# 21 మందితో బిజెపి రెండో జాబితా

## వినేశ్ ఫొగట్‌పై కెప్టెన్ యోగేష్ బైరాగి పోటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థుల రెండో జాబితాను బిజెపి హైకమాండ్ విడుదలచేసింది. 21 మంది అభ్యర్థులతో జాబితాను విడుదలచేసిన బిజెపి ఇప్పటివరకూ మొత్తం 87 మంది అభ్యర్థులనుప్రకటించింది. 90 సీట్ల అసెంబ్లీకి పూర్తిస్థాయిలో బిజెపి అభ్యర్థులను పోటీకి దించుతోంది. ఇపుడు జులానా స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ఒలింపిక్స్ రెజ్లర్ వినేశ్‌ఫొగట్‌పై బిజెపి కెప్టెన్ యోగేష్ బైరాగిని పోటీకి దించింది. మొదట 67 మందితో తొలిజాబితాను విడుదలచేసింది. హర్యానా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనిని కర్నాల్‌కు బదులుగా లాద్వా స్థానంనుంచి పోటీకి దించుతోంది. సైని ఎంపిగా కురుక్షేత్రస్థానం నుంచి పోటీచేస్తున్నారు. 2019నుంచి 2024 వరకూ ఈస్థానం నుంచే ఎంపిగా పని చేస్తున్నారు. బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఓంప్రకాష్ ధంకర్ ప్రస్తుతం జాతీయ పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. ఇపుడు ఆయన్ను బద్లీ నియోజకవర్గంనుంచి పోటీచేయాలని టికెట్ ఇచ్చారు. మరో ప్రముఖుడు హోంమంత్రి అనిల్‌విజ్ కూడా తన సొంత నియోజకవర్గం అంబాలా కంటోన్మెంట్‌నుంచే పోటీచేస్తున్నారు. రాజకీయంగా ప్రముఖులు అనేక మంది పోటీలో దర్శనమిస్తున్నారు. బిజెపి వారికి సైతం టికెట్ ఇచ్చింది. జన్‌నాయక్ జనతాపార్టీ నాయకుడు దేవేందర్‌సింగ్ బబ్లీ తోహానానుంచి పోటీచేస్తుంటే హర్యానా మాజీ సీఎం బన్సీలాల్ మనుమరాలు శృతిచౌదరి తోషంనుంచే పోటీలో ఉన్నారు. అదేవిధంగా ఇందర్‌ఝిత్‌సింగ్‌కుమార్తె ఆర్తిసింగ్‌రావ్ ఆతేలి స్థానంనుంచి పోటీలో ఉంటే కేంద్ర మంత్రికి మరికొందరు విధేయులకు కూడా హర్యానాలో టికెట్లు లభించాయి. వచ్చేనెల ఐదో తేదీనుంచి పోలింగ్ జరుగుతున్న సందర్భంగా బిజెపి వరుసగా మూడోసారి విజయం సాధించాలని భావిస్తుంటే అధికారంలోని కాంగ్రెస్ పార్టీకూడా ఇతర ఇండియా కూటమి పార్టీలను కలుపుకుని పోటీలోకి వచ్చింది. ఇదిలా ఉంటఆమ్ ఆద్మీపార్టీ మొత్తం అన్ని స్థానాలకు పోటీ చేయనున్నట్లు ప్రకటించి 17 మంది అభ్యర్థులతో మొదటి జాబితానుకూడా ప్రకటించిన సంగతి తెలిసిందే.



# ప్రపంచంలోనే స్విట్జర్లాండ్ ఉత్తమ దేశం

## వరుసగా మూడో యేడాది ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం

**బెర్న్, సెప్టెంబరు 10:** స్విట్జర్‌లాండ్.. ఈ పేరు వినగానే అందమైన ఆల్ప్స్ పర్వతాలు, ప్రకృతి సోయగాలు కళ్లముందు కదలాడుతాయి. స్విస్ అనగానే రాజకీయ నాయకుల 'బ్లాక్ మనీ' ఆరోపణలే గుర్తొసాయి. వీటన్నింటికి మించి పర్యాటకులకు స్వర్గధామంగా నిలిచే ఈ చిన్న దేశం తాజాగా అరుదైన ఘనత సాధించింది. ప్రపంచంలోనే అత్యుత్తమ దేశంగా నిలిచింది. యుఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ విడుదల చేసిన 'బెస్ట్ కంట్రీస్ ర్యాంకింగ్ 2024'లో స్విట్జర్లాండ్ అగ్రస్థానం దక్కించుకుంది. వరుసగా మూడో యేడాది ఈ దేశం నంబర్ వన్‌గా నిలవడం విశేషం. సాహసం, వారసత్వం, వ్యాపార అవకాశాలు, జీవన నాణ్యత పరిమాణాలు, సంస్కృతి, సంప్రదాయాలు తదితర అంశాల ఆధారంగా చేపట్టి ఈ ర్యాంకింగ్స్ విడుదల చేశారు. మొత్తం 89 దేశాలతో జాబితాను రూపొందించారు. అత్యధిక విభాగాల్లో ఉన్నతంగా ఉన్న స్విట్జర్లాండ్ ఈ జాబితాలో తొలి స్థానం దక్కించుకుంది. ఇప్పటివరకు మొత్తంగా ఏడుసార్లు ఈ దేశం 'బెస్ట్ కంట్రీ'గా నంబర్ వన్ ర్యాంక్‌ను సాధించింది. భారత్ ర్యాంక్ ఎంతంటే..?ఇక, జపాన్ రెండో స్థానంలో నిలవగా.. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా తర్వాతి స్థానాలను దక్కించుకున్నాయి. ఈ జాబితాలో భారత్ 33వ స్థానంలో ఉంది. గతేడాదితో పోలిస్తే మన దేశం మూడు స్థానాల కిందకు పడిపోవడం గమనార్హం. ఆసియా నుంచి జపాన్, సింగపూర్, చైనా, దక్షిణ కొరియా మాత్రమే ఇప్పటివరకు టాప్ 25లో చోటు దక్కించుకోగలిగాయి.

# మహిళా ఫ్లయింగ్ అధికారిపై లైంగిక హింస

## వింగ్ కమాండర్‌పై పోలీసులకు ఫిర్యాదు



**శ్రీనగర్, సెప్టెంబరు 10:** వాయుసేనలో పనిచేస్తున్న మహిళా ఫ్లైయింగ్ అధికారి తనను వింగ్‌కమాండర్ లైంగికంగా వేధించాడని పోలీకులకు ఫిర్యాదు చేసింది. ఆమె చేసిన ఫిర్యాదును అనుసరించి ఎఫ్‌ఐఆర్‌ను రిజిస్టరు చేసారు. బుద్‌గామ్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదు అయింది. ఈ ఇద్దరు అధికారులు కూడా శ్రీనగర్ కేంద్రంగా పనిచేస్తున్నవారే. తన ను మానసికంగా వేధిస్తున్నారని, లైంగికదాడి, భౌతిక హింసకు గడచిన రెండేళ్లుగా కొనసాగిస్తున్నారని ఆమె ఆరోపించింది. కొత్త సంవత్సర పార్టీ సందర్భంగా ఆఫీసర్స్ మెస్‌లో తన సీనియర్ అధికారి గిఫ్ట్ తీసుకున్నారా అని అడిగారని తాను లేదని చెపితే వింగ్‌కమాండర్ తన గదిలో ఉన్నాయని వచ్చి తీసుకోండని చెప్పారని వివరించింది. మీ ఫ్యామిలీ ఏదని ప్రశ్నిస్తే వారంతా వేరొకచోట ఉన్నారని చెప్పాడని వివరించింది. తన సీనియర్ తనను ఓరల్ సెక్స్ చేయాలని పట్టుబట్టాడని, ఆ తర్వాత తనను లైంగికంగా నిర్బంధంగా హింసించినట్లు వెల్లడించింది. తాను ఎంత ప్రతిఘటించినా బలవంతంగా లైంగికంగా హింసించాడని ఆరోపించింది. చివరకు తాను బలవంతంగా తోసివేసి పరుగెత్తిపోయానని వెల్లడించింది. మళ్లీ మరో శుక్రవారం తనను కలిసాడని మళ్లీ అదేవిధంగా వేధించాడని చెప్పారు. ఏంచేయాలో పాలుపోని స్థితిలో తాను తన వర్క్ పోస్టుకువెళ్లానని, అక్కడే ఉన్న వింగ్‌కమాండర్ కళ్లల్లో కనీసం పశ్చాత్తాపం కూడా కనిపించడంలేదన్నారు. తన ఫిర్యాదుపై కల్నల్ ర్యాంక్ అధికారి విచారణకు ఆదేశించారని, వింగ్‌కమాండర్ తనతోపాటు రెండు సార్లు విచారణకు వచ్చి తన వాదనలు కూడా ఇచ్చి నట్లు చెప్పింది. పాలనాపరంగా ఉన్న తప్పులను కప్పిపుచ్చి విచారణను నిలిపివేసారని ఆమె ఆరోపించింది.

తర్వాత ఇంటర్నల్ కమిటీకి మరో ఫిరానయదుచేసానని, వైద్యపరీక్షలు కూడా అనుమతించలేదని ఆమె వాపోయింది. ఉపశమనంగా కొద్దిరోజులు శెలవుకావాలన్నా కూడా ఇవ్వలేదని వెల్లడించింది. తనను వేరొక పోస్టు ఇవ్వాలని కూడా అభ్యర్థించినా ఫలితం లేకపోయిందని వెల్లడించింది. తాను ఫిర్యాదు చేసినందుకుగాను తనను సోషల్ బాయ్‌కాట్ చేసారని, అనధికారికంగా తన వ్యక్తిగత సమాచారం మొత్తం కనిపెడుతున్నారని ఆమె వెల్లడించింది. తప్పని పరిస్థితుల్లోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఫ్లయింగ్ అధికారిణి వాపోయింది.

# స్వచ్ఛ, పర్యావరణహిత వాహనాలపై దృష్టి పెట్టాలి

## ఆటోమొబైల్ రంగానికి ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** స్వచ్ఛమైన, పర్యావరణహిత వాహనాలపై ఆటోమేకర్లు దృష్టి సారించాలని ప్రధాని నరేంద్రమోడీ కోరారు. భారత్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చర్ సొసైటీ (ఎస్ఐఎఎం) 64వ వార్షిక సదస్సులో ప్రధాని తన సందేశంలో కీలక అంశాలు ప్రస్తావించారు. భారత ఆటోమొబైల్ రంగం ఇతరులకు ఆదర్శంగా నిలవాలని పిలుపు ఇచ్చారు. ఈ రంగం అధిక ఆర్థిక వృద్ధికి ఊతం, ఉత్తేజం కల్పించాలని కోరారు. క్లీనర్, గ్రీనర్ మొబిలిటీ దిశగా ఆటోమొబైల్ రంగం దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఇక ఈ సదస్సులో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ దేశాన్ని ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలనే ప్రధాని మోడీ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఆటోమొబైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ దిశగా ప్రయత్నాలు సాగితే ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని చెప్పారు. ప్రపంచంలోనే మేటి ఆటో మాన్యుఫ్యాక్టరింగ్ ఇండస్ట్రీగా మనం ఎదగాలని కోరారు. 2070 నాటికి కార్బన్‌రహిత మొబిలిటీకి చేరుకోవాలనే లక్ష్యం సాకారం కావాలంటే ఆటోమొబైల్ రంగంలో వినూత్న ప్రక్రియలను ప్రవేశపెట్టడం కీలకమని చెప్పారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హెచ్‌డి కుమారస్వామి మాట్లాడుతూ మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలతో మనం ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు మళ్లుతున్నామని, పరిశ్రమ వృద్ధికి, నిలకడతో కూడిన వృద్ధికి ఇది కీలకమని అన్నారు.

# మహా ఎన్నికలకోసం పార్టీల్లో మొదలైన 'సీట్ల'పట్లు



**ముంబయి, సెప్టెంబరు 10:** మహారాష్ట్రలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల వాటాల పంపకంపై బిజెపి, శివసేన,ఎన్సీపీల మహాయుత కూటమి మేధోమథనంచేస్తున్నట్లు తెలుస్తోంది. 288 మంది సభ్యులున్న సభలో బిజెపి 140 నుంచి 150 స్థానాల్లో పోటీచేసే అవకాశం ఉందని అంచనా. ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని షిండే శివసేన 80స్థానాల్లో పోటీచేయాలనిచూస్తుంటే అజిత్‌పవార్ నాయకత్వంలోని అజిత్ ఎన్సీపీ 55స్థానాల్లో పోటీకి రావచ్చని అంచనాలున్నాయి. చిన్న మిత్రపక్షాలకు మూడు సీట్లు కేటాయిస్తున్నారు. శరద్‌పవార్‌నేతృత్వంలోని కాంగ్రెస్; శివసేన(ఉద్ధవ్‌బాలాసాహెబ్) మరియు ఎన్సీపీతో కూడిన బలమైన ప్రతిపక్ష కూటమి ఎంవిఎను మహాయుతి కూటమి ఈ ఎన్నికల్లో ఎదుర్కొంటున్నది. నెలరోజులక్రితంజరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎంవిఎ రాష్ట్రంలోని 48 స్థానాలకుగాను 30స్థానాలు గెలుచుకుని మంచి పనితీరును చూపించింది. 17 స్థానాలు గెలిచిన మహాయుతి ఈ శీతాకాలంలో రాష్ట్ర ఎన్నికల్లో పునరాగమనంచేయాలనిచూస్తోంది. 2019మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి అవిభక్త శివసేన కూటమి అఖండ విజయం సాధించింది. ముఖ్యమంత్రి పదవిపై దీర్ఘకాలిక మిత్రపక్షాలు విడిపోయాయి. సేన అధినేత ఉద్ధవ్‌థాకరే ప్రభు త్వం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ఎన్సీపీతో జతకట్టారు. 2022లో సేన అగ్రనేత ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని తిరుగుబాటు ఉద్ధవ్‌థాకరే ప్రభుత్వాన్ని కూల్చివేసింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు షిండే బిజెపితో జతకట్టారు. మహావికాస్ అగాఢికి మరో ఎదురుదెబ్బతో ఎన్సీపీ నాయకుడు అజిత్‌పవార్ తన మామ కురువృద్ధుడు రాజకీయ నాయకుడు శరద్‌పవార్‌పై తిరు గుబాటుకు నాయకత్వం వహించాడు. దీనితో ఆ పార్టీలోకూడా చీలిక ఏర్పడింది. అయితే లోక్‌సభ ఫలితాలు, ఉద్ధవ్ ఠాక్రే శరద్‌పవార్ ఇద్దరూ తమ పార్టీపేరు గుర్తును కోల్పోయారు. అయితే మళ్లీ పునరాగమనం చేసారు. నిజమైన శివసేన, ఎన్సీపీ ఏది అనేది ఎన్నికల ఫలితాలు నిరూపించాయని ఇద్దరు నేతలు సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో ఎదురైన పరాభవంనుంచి పుంజుకునే ప్రయ త్నంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని కూటమికి ఈరాష్ట్ర ఎన్నికలు గట్టి పోటీగా మారే అవకాశం ఉంది. మహావికాస్ అగాఢి తమ సీట్లభాగ స్వామ్యాన్ని ఇంకా ప్రకటించలేదు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్, శివసేన యుబిటి ఎన్సీపీలు తీవ్ర స్థాయిలో బేరసారాలు సాగిస్తున్నాయి.

# ఐదేళ్లలో ఐదువేల సైబర్ కమాండోలకు శిక్షణ

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యత గురించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభి వృద్ధిలో సైబల్ సెక్యూరిటీ కీలక భూమిక పోషి స్తుం దని మానవత్వానికి ఈ సాంకేతిక ఓ వరం లాంటదన్నారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14సి) తొలి ఆవిర్భావ దినోత్సంలో పాల్గొన్న షా ఈ వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరానికి హద్దులు లేవని దాని వల్ల కలిగే ముప్పును కలిసి ఎదుర్కొనేందుకు వాటాదారులంతా ముందుకు రావాలని అమిత్ షా పిలుపునిచ్చారు. 'సైబర్ సెక్యూరిటీ జాతీయ భద్రతలో అంతర్భాగం. ప్రస్తుతం ఇది అత్యంత ప్రాధాన్యత గల అంశంగా మారింది. ఇది లేకపోతే దేశాభివృద్ధి సాధ్యం కాదు. అందుకోసం మనమంతా కలసికట్టుగా కృషి చేయాలి. ఈ సాంకేతికత మానవత్వానికి ఓ వరం వంటిది. దేశ ఆర్థిక పురోగతికి ఇది ఎంతగానో దోహదపడుతుందనడంలో ఏ సందేహం లేదు' అని అమిత్ షా పేర్కొన్నారు. సైబర్ ప్రపంచం సురక్షితంగా..దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోందని తెలిపారు. 'సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు రానున్న ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలను శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ప్రపంచంలో జరిగే లావాదేవీల్లో 46 శాతం భారత్‌లోనే జరుగుతున్నాయి. కాబట్టి, సెబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చాల్సిన అవసరం ఉంది' అని దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. దేశంలో జరుగుతున్న సైబర్ నేరాలపై పోరాడేందుకు ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14సి) నేతృత్వంలో నాలుగు ఫ్లాట్‌ఫామ్‌లను కూడా షా ప్రారంభించారు. కాగా కేంద్ర హోం శాఖ ఆధ్వ ర్యంలో 14సిను 2018లో స్థాపిం చారు. దీని ద్వారా దేశంలోని సైబర్ నేరాలకు సంబంధించిన పలు సమస్యలను పరిష్క రించేందుకు వీలుగా జాతీయస్థాయిలో సమన్వయ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం దీని లక్ష్యం. ఈ చట్టాన్ని అమలుచేసే సంస్థల సామ ర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు వాటాదారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు 14సి దోహదపడుతుంది.

# జస్టిస్ హేమ కమిటీ నివేదికపై ఏవీ చర్యలు?

## కేరళ హైకోర్టు ఆగ్రహం




**తిరువనంతపురం, సెప్టెంబర్ 10:** హేమ కమిటీ రిపోర్ట్ గత కొన్ని రోజులుగా మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేస్తోన్న విషయం తెలిసిందే. ఎంతోమంది నటీమణులు చిత్ర పరిశ్రమలో తాము ఎదుర్కొన్న పరిస్థితులను బయటకు వెళ్లగక్కుతున్నారు. ఈ తరుణంలో కేరళ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులను ఆ కమిటీ బయటపెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏంచేస్తున్నారు? అని ప్రశ్నించింది. నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారా? అంటూ ప్రభుత్వం తీరుపై ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రం ఉదాసీన వైఖరి మమ్మల్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఒక కమిటీ వేసి, నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మీరు ఏం చేస్తున్నారు? మనలాంటి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉండటం దారుణం. మన రాష్ట్రంలో మహిళల జనాభానే అధికం. ఈ వేధింపు వ్యవహారం చిన్న విషయం కాదు. సిట్ అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి అని కోర్టు పేర్కొంది. అలాగే ప్రభుత్వం మౌనాన్ని ఒక అవకాశంగా చూడవద్దని ఈ వివక్షాపూరిత పరిస్థితులు మారాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టాలతో సమస్యకు పరిష్కారం లభించకపోతే కొత్త చట్టాలు తీసుకురావడం గురించి ప్రభుత్వాలు యోచించాలని సూచించింది. 2017లో కొచ్చిలో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం సృష్టించింది. రౌడీలతో ఆమెపై లైంగిక వేధింపులు జరిపినట్లు నటుడు దిలీప్ పై ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అతడు అరెస్టు అయ్యాడు. ఈ నేపథ్యంలో మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో కమిటీని ఏర్పాటుచేసింది. ఇటీవల ఈ కమిటీ మలయాళచిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులుపై పలు దిగ్భ్రాంతికర విషయాలను నివేదికలో పేర్కొంది. సినీ పరిశ్రమలో మహిళల సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతికరంగంలో మహిళల భాగస్వామ్యం మొదలైన విషయాలపై అధ్యయనం చేసిన కమిటీ పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. పలువురు సాక్షులు తెలిపిన ప్రకారం 235 పేజీల నివేదికను కేరళ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక బయటకు వచ్చిన తర్వాత పలువురు నటీమణులు తాము ఎదుర్కొన్న వేధింపులను బయటకు వెల్లడించారు. ఈ ఆరోపణలు కేరళలో సంచలనం సృష్టించాయి. దాంతో కేరళ చిత్రసీమకు చెందిన అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు మోహన్‌లాల్‌తో సహా ఇతర సభ్యులు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు నటీమణుల ఆరోపణలు తీవ్రమైన నేపథ్యంలో వాటిని విచారించేందుకు ముఖ్యమంత్రి విజయన్ ఏడుగురు సభ్యులతో సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.

# ఈ 'డివోర్స్' చాలా స్పెషల్..

## దుబాయ్ యువరాణి పోస్టు వైరల్




**దుబాయ్, సెప్టెంబర్ 10:** విడాకుల ప్రకటనతో అందరి దృష్టిని ఆకర్షించిన దుబాయ్ యువరాణి తాజాగా మరో పోస్టు చేశారు. సొంత బ్రాండ్ కింద పెర్ఫ్యూమ్‌ను ఆవిష్కరించారు. దానికి ఆమె పెట్టిన పేరు నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఇంతకీ విషయం ఏమిటంటే? తాను 'డివోర్స్' పేరిట ఒక కొత్త పెర్ఫ్యూమ్‌ను తీసుకొస్తున్నట్లు యువరాణి షేక్ మహ్రా ఇన్‌స్టాగ్రాం వేదికగా ప్రకటించారు. సొంత బ్రాండ్ 'మహ్రా ఎమ్1' కింద దానిని త్వరలో మార్కెట్‌లోకి తీసుకు రానున్నట్లు చెప్పారు. ఆ దృశ్యాలను షేర్ చేశారు. అయితే పెర్ఫ్యూమ్ విలువ ఎంతో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఆమె కొన్ని నెలల క్రితమే తన భర్త నుంచి విడాకులు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దుబాయ్ పాలకుడు, యుఎఇ ప్రధానమంత్రి షేక్ మొహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ కుమార్తె షేక్ మహ్రా. బ్రిటన్‌లో ఉన్నతవిద్యను అభ్యసించిన ఆమె అంతర్జాతీయ వ్యవహారాల్లో పట్టా పొందారు. మహిళా సాధికారికతకు కృషి చేస్తున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త షేక్ మనాబిన్ మొహమ్మద్ అల్ మక్తుమ్‌తో మే 27, 2023న వీరి వివాహం జరిగింది. యేడాది తర్వాత తన జీవితంలో అత్యంత విలువైన జ్ఞాపకమని పేర్కొంటూ భర్త, చిన్నారితో కూడిన ఫొటోలను మహ్రా సోషల్ మీడియాలో షేర్ చేశారు. అనంతరం జులైలో విడాకుల ప్రకటన చేసి ఆశ్చర్యపరిచారు.

# అయోధ్య నిర్మాణపనులతో రూ.400 కోట్ల జీఎస్టీ చెల్లింపు

## రామమందిర ట్రస్టు కార్యదర్శి చంపత్‌రాయ్

**ఇండోర్, సెప్టెంబరు 10:** అయోధ్యలోని రామ మందిర నిర్మాణ పనులతో కేంద్రానికి జిఎస్టీ రూపంలో 400 కోట్ల రూపంలో రాబడి వస్తుందని రామమందిర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ అన్నారు. మందిర నిర్మాణం పూర్తయ్యేనాటికి ఈ మొత్తం మరింతపెరుగుతుందని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జరిగిన ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్న చంపత్‌రాయ్ మాట్లాడుతూ ఇప్పటివరకూ ప్రభుత్వానికి 400 కోట్ల జిఎస్టీ సమకూరిందని అంచనావేసామని, మొత్తం 18 దేవాలయాలు రామ మందిర ప్రాంగణంలో నిర్మితం అవుతున్నాయని అన్నారు. మొత్తం 70 ఎకరాల విస్తీర్ణంలో మహర్షి వాల్మీకి, శబరి, తులసీదాస్‌ల మందిరాలను కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ట్రస్టు నిర్మాణ పనులద్వారా నూరుశాతంపన్నులు చెల్లింపు జరుగుతున్నదని, ఒక్కరూపాయి కూడా తగ్గించలేదని చంపత్‌రాయ్ అన్నారు. ఆధ్యాత్మిక సమాజం స్థానికప్రభుత్వాల సహకారంతో మందిర నిర్మాణం సాగుతోందని, రెండు లక్షల మంది భక్తులు వచ్చినా కూడా ఎవ్వరికీ అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు సాగుతున్నాయన్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శిగానే కాకుండా విశ్వహిందూపరిషత్‌కు అంతర్జాతీయ ఉపాధ్యక్షుడుగా కూడా కొనసాగుతున్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణంకోసం జరిగిన ఉద్యమంలో ఎన్ని కుటుంబాలు బంధువులు ఇబ్బందులు పాలయ్యారో చెప్పలేమని, ఈ యజ్ఞం సుమారు వెయ్యేళ్లుగా కొనసాగుతోందని అయితే ఈ మందిరం ప్రజాశ్రేయస్సు కోసమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని బకావా గ్రామానికి చంపత్‌రాయ్ వచ్చారు. అయోధ్య మందిరంలో శివాలయం కూడా నిర్మిస్తున్నందున శివలింగాల రూపశిల్పులున్న గ్రామం కావడంతో అయోధ్య శివలింగాన్ని ఖరారుచేసేందుకు ఇక్కడకు వచ్చారు. ఒక ఐఎఎస్‌అధికారి సలహాతో తానిక్కడకు వచ్చినట్లు తెలిపారు.

## గ్రామాలను ముంచెత్తున్న గోదావరి - శబరి నదులు

### పునరావా కేంద్రాలకు తరలుతున్న భాధితులు - జాతీయ రహదారులతో పాటు రోడ్లులన్ని వరదనీటిలోనే - బాహ్య ప్రపంచంతో వందల గ్రామాలకు సంబంధాలు కట్ - నాలుగు రాష్ట్రాల మధ్య నిలిచిన రాకపోకలు

చింతూరు / కూనవరం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం వందల గ్రామాలను ముంచెత్తిం ది.భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 48 అడుగులు దాటటంతో రెండవ ప్రమాద హెచ్చరికను జారిచేశారు. ఈ రాత్రికి భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక స్థాయి 53అడుగులు దాటవచ్చని అధికారులు అంచనావేస్తున్నారు. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 45 అడుగులు దాటింది. శబరి నది వరద ఉధృతితో చింతూరు, కూనవరం, ఎటపాక, వి.ఆర్.పురం మండలాలతో పాటు తెలంగాణా నుంచి ఛత్తీస్‌ఘడ్‌ను కలిపే జాతీయ రహదారి యన్. హెచ్.30, ఏపి నుంచి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 వరదనీటి మునిగిపోయాయి. దాంతో వందలాది గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోవటంతో పాటు జోరున వానకురుస్తుండటంతో ముంపు ప్రాంతాల ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు. ఈ ఏడాదిలోనే దాదాపు నాలుగుసార్లు గోదావరి, శబరి నదులకు వరదలు ముంచెత్తాయి అంటె పరిస్థితి ఎంత భయానకంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.



సీలేరునదిపై ఎగువన ఉన్న ప్రాజెక్టులన్ని నిండుకుండలను తలపిస్తున్నాయి. తుఫాను ప్రభావం కాస్త తగ్గటంతో డొంకరాయి డ్యాం గెట్లను మూసి వేశారు. అయినా శబరి నదిలోకి ఛత్తీస్‌ఘడ్ - ఒరిస్సా ప్రాంతాల నుంచి వరద తాకిడి పెరిగింది. చింతూరు డివిజ న్ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలన్ని నీటమునిగాయి. ఈ రాత్రికి ఏదైనా విపత్తు జరిగితే భారీ ప్రమాదమని భావిస్తున్న అధికారులు పోలీసులను రంగంలోకి దింపి లోతట్టు ప్రాంతాల ప్రజలను బలవంతంగా ఖాళీ చేయి స్తున్నారు. 2006లో సెప్టెంబర్ నెలలోనే శబరి నదికి భారీగ వరదలు వచ్చి తీవ్ర నష్టం వాటిల్లింది. అదే పరిస్థితి ఈ ఏడాది కూడా పునరావృతం అయ్యింది. ఇండ్లు అన్ని నీటమునగటంతో ప్రజలు పిల్లాపాపలతో తట్టబుట్ట సర్దుకోని పునరావాస కేంద్రాలకు తరలిపోతున్నారు. చింతూరు నుంచి ఒక్క రాజమండ్రి ఘాట్ రోడ్డు రహదారి తప్ప మిగత రహదారులన్ని వరదనీటిలో మునిగిపోయాయి. భద్రాచలం నుంచి కూనవరం- వి.ఆర్.పురం మండలాలను కలిపే రహదారి పోచవరం,రాయనపేట వద్ద నీటమునిగిపోయింది.చింతూరు నుంచి వి.ఆర్.పురం మండలాన్ని కలిపే రహదారి మొత్తం మునిగిపోయింది. దాంతో వందలాది గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అత్యవసర పరిస్తితులు ఎదురైతె పడవలపై ప్రయాణం తప్ప మరో ప్రత్యన్మయం లేదు. శబరి నది ఉధృతి కారణంగా పడవలపై దాటే పరిస్థితి కూడా లేదు. గోదావరి- శబరి నదుల ఉగ్రరూపంతో వేలాది కుటుంబాలు కంటిమీద కునుకు లేకుండా బిక్కు బిక్కు మంటున్నాయి. ఏక్షణా ఏంజరుగుతుందో అన్న భయం మాత్రం అందరి ముఖాల్లో కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. ఇది తాజా పరిస్థితి.

## ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలంటు జలదీక్షకు దిగిన వరద భాధితులు

### ఈ నరకం మాకొద్దు అంటు కన్నీరు పెట్టుకుంటున్న ప్రజలు ముఖ్యమంత్రి రావాలని డిమాండ్

చింతూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్లే మాబ్రతుకులు వరదలపాలు అయ్యాయి. ప్రతి ఏటా వరదలు రావటం. మేము నిండామునగటం. అధికారులు వచ్చి తులమో ఫలమో ఇవ్వటం తప్ప తమకు ఒరిగింది ఏమిలేదని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి తమను ఈ ప్రాంతం నుండి పంపించి వేసి ఈ నరకం నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ పీకలలోతు వరద నీటిలో సంతపాకలకు చెందిన కుటుంబాలు ఆడమగ తేడా లేకుండా జలదీక్షకు దిగారు. ముఖ్యమంత్రి రావాలని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాంతో స్పందించి పివో అపూర్వభరత్ జలదీక్ష జరుగుతున్న ప్రాంతానికి నడుములలోతు వరదనీటిలో వెళ్ళి ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఆర్ అండ్ ఆర్ అందించటానికి కావలసిన ఏర్పాట్లను పరిశీలిస్తామని, పరిస్థితి యొక్క తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకోని పోతామని పివో హామి ఇవ్వటంతో జలదీక్షను విరమించారు. పివో ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన పోలీసు అధికారులు సహాయంతో వరదనీటిలోనే సామాన్లను వరద భాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. 1986 నుంచి ఐదారు సంవత్సరాలకు ఒకసారి వచ్చే వరద పోలవరం కాఫర్ డ్యాం వల్ల వర్షకాలం మొత్తం నరకం చూడాల్సి వస్తుందని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజే ముద్దు అన్నట్టు రంపచోడవరం సబ్‌కలెక్టర్ కల్పశ్రీను సంతపాకవాసులు విన్నవించారు. నరకాన్ని ప్రత్యక్షంగా చూడాలని, చంద్రబాబు నాయుడు ఈ ప్రాంతాన్ని సందర్శించి తమకు ఆర్ అండ్ ఆర్ ఇచ్చి న్యాయం చేయాలని మహిళలు డిమాండ్ చేశారు. విజయవాడలో ఒక్కసారి వరద వస్తె ప్రభుత్వం మొత్తం అక్కడే వాలిపోయిందని, మరి ఈ ఏడాది ఇప్పటికి నాలుగుసార్లు వరదలను చూసిన తాము కూడా మునుషులమేనని, సీఎం వచ్చి ఇక్కడ పరిస్థితి స్వయంగా చూసి తమకు న్యాయం చేయాలని వరద భాధిత కుటుంబాలు డిమాండ్ చేశాయి.

## శుద్ధ వైష్ణవ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి సాంప్రదాయాలకు విలువ

### నిజాం నిరుంకుశ పాలనపై సాహిత్య ఉద్యమ కవి దాశరధి

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



శుద్ధ వైష్ణవ బ్రాహ్మణకుటుంబంలో పుట్టి సాంప్రదాయాలను ఛేదించి నిజాం నిరంకుశ పాలనపై సాహితీ ఉద్యమం చేసిన గొప్ప కవి దాశరధి కృష్ణమాచార్య అని అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. ఏయూ తెలుగు శాఖ అభ్యుదయ రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో కళాప్రపూర్ణ దాశరధి కృష్ణమాచార్య శతజయింతి ఉత్సవాలు మంగళవారం ప్రారంభయ్యాయి. శివసాగర్ మాట్లాడుతూ సాహితీ పోరాటంతో పాటు సాయుధ పోరాటం కూడా చేసిన వారు ఇద్దరే కవులని వారిలో ఒక దాశరధి కృష్ణమాచార్య అని అన్నారు. భాషకు హద్దులు లేవని జాషువా విశ్వనరుడు ప్రస్తావన తెస్తూ కొందరు తెలంగాణ కవులు విభజన వాదం తేవడం సమంజసం కాదని అన్నారు. ఈనేధ్యంలో ఆర్వీరామరావు మాట్లాడుతూ నిజాం పాలనలో ప్రజల్లో మమేకమై నిజాంకి వ్యతిరేకంగా పోరాటం చేశారని అనానరు. 1943కే అరసం ఏర్పడగా చాలా కాలం తరువాత తెలంగాణలో అరసం ఏర్పడిందని చెప్పారు. అంతరకు ముందు తెలంగాణ రచయితల సంఘం ఉండేదని అన్నారు. ఈసభలో ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ లక్ష్మణరావు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు, ఆచార్య చందు సుబ్బారావు మద్రాస్ యూనివర్సిటీ తెలుగు విభాగం ఆచార్యులు విస్తాలి శంకర్రావు అరసం తెలంగాణ ప్రధాన క్యాదర్శి డా.సుదర్శన్ సోమశిల తిరుపోలు అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పాలరాజు వైవికె మార్క్సిస్టు ఎం పైడిరాజు పాల్గొన్నారు.

## జ్ఞానాపురంలో వంశీకృష్ణ ...

జ్ఞానాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త




వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ 41వ వార్డు జ్ఞానాపురంలోని కొలువు తీరిన గణేషుని ఆశీర్వాదాలు, సిరిల్ వీధిలోని సిరిల్‌వీది కమిటీ యూత్ ఏర్పాటు చేసిన పందిరిలో మహిళలు ఎంఎల్ఎకు శాలువతో సన్మానించారు. వంశీకృష్ణ పూజలు నిర్వహించారు. బాబుకాలనీలో రమణ ఏర్పాటు చేసిన పందిరిని సందర్శించారు. అక్కడ ఎంఎల్ఎను ఘనంగా ఊరేగింపుగా పందిరిలోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమాల్లో జనసేన వార్డు అధ్యక్షులు అంతోని శేకర్, బిజెపి వార్డు అధ్యక్షులు వంకా సంజీవరావు, జనసేన వార్డు మహిళా అధ్యక్షురాలు పీతల సత్యవతి, టిడిపి నాయకులు అయితి రవిలతో పాటు పల్లా శ్యామలాకుమారి, విజయకుమారి, నమ్మి శ్రీలక్ష్మి, జామి రోహిణి, రాజగోపాల్, శ్రీనివాస్, బూర గణేష్‌కుమార్, ముఖేష్, గౌతమ్, పుష్కర్, రాహుల్, జస్వంత్, మనోజ్, వరుణ్. అనిష్ తదితరులు పాల్గొన్నారు.

## క్వాన్వెంట్ వంతెనపై బీటలువారిన సిమ్మెంట్ కట్టడం

### ఏక్షణమైనా కూలుందన్న భయంతో ట్రాఫిక్ ప్రజలు...

జ్ఞానాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త



కాన్వెంట్ జంక్షన్ సమీపంలో ఉన్న పోర్టు వంతెనపై ఉన్న ప్రత్యేక కట్టడం కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఏ క్షణమైనా ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న సమయంలో కూలితే ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. దీనిపై బాధ్యాతాయుతమైన పౌరుడు తీసిన వీడియో వైరల్‌గా మారింది. ఈ వంతెనపై ఏర్పాటు చేసిన సిమెంట్ పిల్లర్ మాదిరిగా ఉన్న కట్టడం పుచ్చిపోయి బీటలు వారింది, అంతేకాకుండా ఈ బీటలు పెద్దవిగా మారి ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. వంతెనపై సుమారు 20 అడుగుల ఎత్తులో ఈ ప్రత్యేక కట్టడం ఉండటంతో పాటు బారీ వాహానాలు అటుగా ప్రయాణాలు సాగిస్తున్న నేపధ్యంలో వంతెన అదురుకు ఈ కట్టడం కూలే ప్రమాదం లేకపోలేదు. ఈ కట్టడం కార్లు, ద్విచక్ర వాహానాలపై పడితే తక్షణం ప్రజలు మృత్యువాత పడే అఆకాశాలున్నాయి. పోర్టు అధికారులు తక్షణం స్పందించి బీటలు వారిన కట్టడానికి తొలగించి దాని స్థానంలో తిరిగి నిర్మాణం సాగించాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

## వరద బాధితులకు భారీ విరాళం అందజేత

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభావార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి విశాఖ క్రెడాయ్ చాప్టర్ ఉదారంగా రూ.10లక్షల రూపాయలు విరాళం అందజేసింది. క్రెడాయ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా అన్ని సిటీ చాప్టర్ మద్దతుతో రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సహాయక చర్యలకు మద్దతివ్వడం లక్ష్యంగా పెట్టుకుంది విజయవాడలో వరద బీభత్సం సృష్టించాయి అని అన్నారు. గృహాలు, మౌలిక సదుపాయాలు, జీవనోపాధికి గణనీయమైన సంక్షోభానికి ప్రతిస్పందనగా క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ అడుగుపెట్టింది.వారి నిబద్ధతను ప్రదర్శిస్తూ కీలకమైన మద్దతును అందించడానికి ముందుకు వచ్చారు. సంఘం విపత్తు సహాయంలో వారి పాత్ర విజయవాడలో పరిస్థితి తీవ్రత తక్షణం అవసరం గణనీయమైన మద్దతు బాధ్యతాయుతమైన సంస్థగా మేము బలవంతంగా భావించాము సహాయ చర్యలకు సహకరించండి అని కెఎస్ఆర్‌కె రాజు చైర్మన్ అన్నారు. క్రెడాయ్ విశాఖ చాప్టర్ మా విరాళం దానికి నిదర్శనం అన్నారు. బాధితులకు మా సంఘీభావం వారికి సహాయం చేయడానికి మానిబద్ధత రికవరీ ప్రక్రియ అని వి ధర్మేందర్ అన్నారు. క్రెడాయ్ విశాఖ చాప్టర్ దాని సభ్యులు మద్దతుదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

## కొండవాలు ప్రాంతాలపై అప్రమత్తత అవసరం

7వ పేజీ తరువాయి..

కేటాయిస్తారు. భీమిలి బీచ్‌లో వర్షాల కారణంగా కోతకు గురైె సముద్ర తీరాన్ని చూశారు. కోతను నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి, పార్టీ నాయకులు గాడు అప్పలనాయుడు గంటా నూకరాజు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ పాల్గొన్నారు.

## విలక్షణమైన చాట్ షో ఎందరో మహానుభావులుని ప్రసారంచేస్తున్న టాటా ప్లే

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

పరుచూరి గోపాలకృష్ణ శారద, మురళీమోహన్ రేలంగి నరసింహారావు తనికెళ్ల భరణి వంట దిగ్గజాల ముచ్చట్లను ఎందరో మహానుభావులు కార్యక్రమంలో వీక్షించవచ్చు. ఈకార్యక్రమంలో సునీత వ్యాఖ్యాతగా వ్యవహారించిన ప్రతి శని, ఆదివారాలు రాత్రి 7.30నుంచి 8వరకు 1441లో టాటా ప్లేలో ప్రసారమవుతుంది. విలక్షణమైన సరికొత్త సెల్బ్రిటి టాక్ షో అని కార్యక్రమాన్ని టా టా ప్లే తెలుగు క్లాసిక్స్ ప్రసారంచేస్తుంది. తెలుగు ఇండస్ట్రీ ప్రముఖులు, దిగ్గజాలు తమ వృత్తి జీవిత ప్రయాణాన్ని ఈ చాట్‌షోలో వీక్షించవచ్చు ఈకార్యక్రమంలో తెలుగుచలనచిత్ర పరిశ్రమలోని ప్రముఖులు తమ నైపుణ్యాలు, అనుభవాలు జీవితంలోని ఎత్తుపల్లాల గురించి మాట్లాడుతారు. పరుచూరి గోపాలకృష్ణ ఈవేదిక మన తెలుగు పరిశ్రమకు సంబంధించిన గొప్ప కళను సంస్కృతిని వేడుకగా ఆచరించుకునేందుకు అవకాశం కల్పిస్తోంది ఇందులో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను అన్నారు.

## నిర్వాసితులను పరామర్శించిన హోంమంత్రి

గోపాలపట్నం, సెప్టెంబరు 10, ప్రభాతవార్తః

స్థానిక రామకృష్ణానగర్‌లో కొండ చరియలు జారి పడడంతో ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పునరావాస కేంద్రానికి తరలించిన నిర్వాసితులను మంగళవారం సాయంత్రం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పరామర్శించారు. స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబుతో కలిసి ఆమె రామకృష్ణానగర్ ప్రాంతాలలో పర్యటి ంచి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఇక్కడి లక్ష్మీనగర్ ప్రాధమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో వుంటున్న బాదితులకు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్నారని, ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారన్నారు. తమకు ఆయన నుంచి అందుతున్న సూచనలు సలహాలు మేరకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. పరిస్థితులు పూర్తి స్థాయిలో అదుపులోకి వచ్చిన వెంటనే అందరిని వారి వారి గృహాలకు తరలిస్తామన్నారు. వీలైనంత త్వరగా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపడతామని హామి ఇచ్చారు. పర్యటనలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారునిపై ఉపేక్ష ఎందుకో!

గోపాలపట్నం, సెప్టెంబరు 9, ప్రభాతవార్తః



రహదారి దిగ్బంధానికి ప్రధాన కారకుడయిన ఆక్రమణదారుని ఎందుకు ఉపేక్షిస్తున్నారంటూ పలువురు స్థానికులు ఎలుగెత్తి ప్రశ్నిస్తున్న వైనమిది. వేలాది మంది రాకపోకలకు, వందలాది మందికి చెందిన గృహాలు, ప్లాట్లు నీట మునిగిపోవడానికి మూల కారణమయిన గెడ్డ కబ్జాపై శీతకన్ను వేయడం సరికాదంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఇక్కడి కొత్తపాలెం నుంచి నరవ వెళ్ళే ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికి సెలయేరు మాదిరి తయారయిపోతోంది. నిత్యం వేలాది మంది ఇదే రహదారిగుండా రాకపోకలు సాగిస్తు వుంటారు. సుమారు 14 గ్రామాల ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. స్థానికంగా వున్న వందలాది మంది గృహస్థులు నీటి దిగ్బంధంతో కొట్టుమిట్టాడుతున్నారు. దీనికి తోడు మేహాద్రిగెడ్డ నుండి విడుదలయ్యే నీరు ప్రవహించే ప్రాంతం కావడంతో సమస్య మరింత జఠిలంగా వుంటుంది. ఈ నేపధ్యానికి స్థానిక చోటా రాజకీయ నాయకుడు గెడ్డను కబ్జా చేయడంతో పాటు పూడ్చి వేయడమే కారణంగా తెలుస్తుంది. ప్రధాన రహదారిని ఆనుకుని నీరు ప్రవహించాల్సిన గెడ్డను కాస్తా తన భవన ప్రవేశానికి ఇబ్బందిగా వుందని గతంలో దౌర్జన్యంగా పూడ్చి వేసారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వైకాపా పార్టీకి చెందిన సదరు నేత గెడ్డ కబ్జాపై ప్రశ్నిస్తే దాడులకు దిగేవాడని, తననెవరు ఏమి చెయ్యలేరని తిరగబడే వాడని అక్కడి గృహ యాజమానులు చెబుతున్నారు. దీనిపై అప్పటి వైకాపా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా, వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. ప్రభుత్వం మారినా సదరు నేత ఆగడాలకు అడ్డు కట్ట లేకపోతోందని, ప్రభుత్వ గెడ్డను కబ్జా చేసి వేలాది మందిని నిత్యం నరకయాతన చేస్తున్న సదరు నేతను ఉపేక్షించడం తగదన్న వాఖ్యానాలు వినవస్తున్నాయి. గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు పరిస్థితి మరింత అద్వానంగా తయారయ్యిందని, కలక్టరు, ఎంపి, స్థానిక ఎమ్మెల్యే, ఆర్డీఓ వంటి వారు వచ్చి ప్రత్యక్షంగా పరిస్థితిని చూసారని, ఇప్పటికైనా గెడ్డ కబ్జాను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. ఒక వ్యక్తి దన దాహానికి తామంతా ఇబ్బందులు పడుతున్నామని, వాస్తవ పరిస్థితులను గ్రహించి తమకు మోక్షం కల్పించాలని వారంతా ముక్త కంఠంతో వేడుకుంటున్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డి పై దేశ ద్రోహం కేసు నమోదు చేయ్యాలి

### గత ప్రభుత్వ తప్పిదం వలనే గండ్లు పడ్డాయి - ఏనాయకుడైనా ప్రజలకు సేవలు అందించాలంటే చంద్రబాబును చూసి నేర్చుకోవాలి - హోం మంత్రి అనిత

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



ఒక క్రిమినల్ మైండ్ ఉన్న వ్యక్తి రాజకీయాలలో ఉంటే ఏవిధంగా ఉంటుందో రాష్ట్ర ప్రజలు చూస్తూన్నారని ,వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి పై దేశ ద్రోహం కేసు పెట్టాలని రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం ప్రభుత్వ అతిధి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత పదిరోజులుగా గత 10 రోజులుగా విజయవాడ తోపాటు ఆంధ్రప్రదేశ్ అంతటా వరదలు, బుడమేరువలన విజయవాడకు కలిగిన ఇబ్బందులు అందరూ చూస్తూన్నారని ఆమె తెలిపారు. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రంగంలోకి దిగి గత 10 రోజులగా బస్సులో బస ఏర్పాటు చేసుకొని ముంపు ప్రాంతాలలో ఉన్నవారిని ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేసారని తెలిపారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పి వారికి విద్యుత్, భోజనం, బిస్కెట్లు బ్రడ్, పాలు, కూరగాయలు, అందించగా నీరు తగ్గిన ప్రాంతాలలో ఫైర్ ఇంజన్‌లు పెట్టి మరీ శుభ్రపరుస్తూన్నారని ఆయన తెలియజేశారు. ప్రపంచంలో ఏనాయకుడైనా ప్రజలకు సేవలు చేయ్యడం అంటే చంద్రబాబును చూసి నేర్చుకోవాలని తెలిపారు. గతంలో హుద్‌హుద్‌ను కూడా చూసామని టీడీపీ నాయకులు కార్యకర్తలు విజయవాడ ముంపు ప్రాంతాలలో ప్రతీ వార్డులో తిరుగుతున్నారని ప్రతీ వార్డుకి ఒక ఎమ్మెల్యే, అధికారిని నియమించారని తెలిపారు. ఫైర్ ఇంజన్లులతో బురద శుభ్రపరచడం తోపాటు, డ్రోన్‌లు, హెలికాప్టర్ ఉపయోగించామని చెప్పారు. బుడమేరు గట్టు పై కూర్చుని పని పూర్తి చేయించిన రామానాయుడిని ఆమె కొనియాడారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం జరిగిన తరువాత అక్కడ చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి సాగునీరు, త్రాగునీరు అందిందని అటువంటి బ్యారేజీకి పడవులు కొట్టుకొచ్చినట్లు చేసారని కొంత మేర దెబ్బతగిలి డేమేజ్‌లు అయ్యియని అసలు పిల్లర్‌కు తగిలి ఉంటే క్రింద ఉన్న లంక గ్రామాలు కొట్టుకొని పోయేవని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. ఒకొక్క బోటు 40 నుండి 50 టన్నులు బరువు ఉన్నాయని అటువంటి పడవులు కొడితే ఎంత ఘోరం జరుగుతుందో అని అన్నారు. చిన్న చిన్న బోట్లు ఒకదానిని ఒకటి కట్టరని అటువంటిది ఇంత పెద్ద బోట్లు కట్టడమేమిటో దాని వెనుక మర్మమేమిటో తొరలో బయటకుతీసుకొని వస్తామని తెలిపారు. ఇప్పటికే ఆ బోట్లు ఎవరివో తెలుసుకున్నామని వారిని కూడా అదుపులోకి తీసుకున్నామని తొరలో బయటకు అసలు వాస్తవాలు వస్తాయని చెప్పారు. ఇటువంటి కుట్రలు చేసిన వైసిపి నాయకులు రోడ్డు పై తిరిగే అర్హత ఉందా అని ప్రశ్నించారు. సోమవారం చింతపల్లిలో రాత్రి కురిసిన వర్షం వలన కొండచర్యలు విరిగి పడ్డాయని ఆ ప్రాంతాల వద్దకు కూడా వెళ్ళామని తెలిపారు. గత ప్రభుత్వ చేసిన పాపాలే ముంపుకు కారణమని ఆమె ఆరోపించారు.

## శ్రీసిద్ధి వినాయకుడికి ఘనంగా పూజలు

జగదాంబ,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త



జివిఎంసి పరిధిలో గల 55వ వార్డు టిడిపి కార్యాలయంలో జరిగిన శ్రీసిద్ధివినాయక పంచమరాత్రి మహోత్సవంలో వినాయకునికి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత, స్థానికులు పాల్గొని వినాయకుడికి ఘనంగా పూజలు చేసారు.

## మహిళలకు అండగా నిలవడానికి వుమెన్ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు

జగదాంబ,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



సమాజంలో మహిళల సాధికారత కోసం తమ వంతుగా సహాయం అందించేందుకు వీలుగా విశాఖలో వుమెన్ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ (వావా)ను ఏర్పాటు చేసినట్టు ప్రముఖ న్యాయవాది, ప్రస్తుతం దుబా య్‌లో న్యాయవాదిగా సేవలందిస్తున్న అనురాధ వొబ్బిలిశెట్టి తెలిపారు. నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళా అడ్వకేట్‌ల సమస్యలపై మాత్రమే కాకుండా సమాజంలో ఇబ్బందులె దుర్కొంటున్న మహిళలకు అండగా నిలవడానికి తమ సంఘం పనిచేస్తుందన్నారు. వావా అధ్యక్షులు అనురాధపప్పు పలు ఆశయాలు, ఆలోచనలతో ఈ సంఘాన్ని వివరించారు. పేదమహిళలకు ఉచితంగా న్యాయసేవలు అందించడంతోపాటు వారికిచట్టపరమైన అవగాహన కల్పించనున్నట్టు అనురాధ తెలిపారు. దుబాయ్‌లో అడ్వకేట్‌గా సేవలనందిస్తున్న తాను గల్ఫ్‌లో పిచేస్తున్న భారతీయులకు న్యాయపరంగా సేవలందిస్తున్నట్టు అనురాధవొబ్బిలిశెట్టి వివరించారు. గల్ఫ్‌లో పనిచేస్తున్న తోటి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి భరోసాగా నిలవడం, వారికి న్యాయపరంగా సేవలందిస్తున్నట్టు వివరించారు.ఉరిశిక్ష పడిన 13నుంచి 14 మంది ముద్దాయిను కాపాడినట్టు తెలిపారు. వావా అధ్యక్షులు అనూరాధపప్పు, సంయుక్తకార్యదర్శి పి.పద్మాబాయి, కోశాధికారి బి.రమాదేవి, కార్యవర్గ సభ్యులు ఎస్.హేమలత, డి.సుకన్య, ఐఎస్‌కె కృష్ణవేణి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సముద్ర ఉత్పత్తుల పరిరక్షణపై అవగాహన

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



సముద్రంలో అరుదైన మత్స్య జాతుల సంరక్షణపై సెంట్రల్ మెరైన్ ఫిషరీష్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ మత్స్యకారులకు అవగాహన కల్పించింది ఏపీ మెకనైజిడ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యాలయంలో విశాఖపట్నం ప్రిని స్పల్ సైంటిస్ట్ డా. జాయ్ కె కు ఝూ కుదాన్ సీనియర్ సైంటిస్ట్ డా.పి రంజన్ బెహరా ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాల అధికారి మంగమ్మ పాల్గొని సముద్ర జాతుల పరిరక్షణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ముఖ్యంగా సముద్ర తాబేళ్ళు డాల్ఫిన్స్ వంటి వాటి సంరక్షణపై తీసికోవాల్సిన చర్యలు వివరించారు. సముద్రంలో జీవిస్తున్న అరుదైన మత్స్యసంపద అంతరించిపోకుండా అవగాహన కల్పించారు. ఈసదస్సులో రాష్ట్ర మరపడవల సంఘం అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు ప్రధాన కార్యదర్శి సురపతి నర్సింగరావు ఉపాధ్యక్షులు గడిపిన పరశురాం వాసుపల్లి రాజు కెఎఫ్‌రాజు తదితరలు పాల్గొన్నారు.

## 13న జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు

జగదాంబ,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

జాతీయ దేశభక్తి బృందగాన పోటీలు సామాజిక సాంస్కృతిక సేవా సంస్థ భారత్ వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ మరియు ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకుగాను జాతీయ దేశభక్తి బృందగాన పోటీలను ఈనెల 13వ తేదీన వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన గల ఆర్యవైశ్య యువజన సంఘం భవనంలో నిర్వహిస్తున్నాము. ఈ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రవేశానికి అర్హులు.ఒక్కొక్క గీతానికి బృందానికి 6 నుండి 8 మంది వరకు విద్యార్థులు పాల్గొనవచ్చు. చేతనాకేశ్వర్లో గల హిందీదేశభక్తి గీతాన్ని, సంస్కృత దేశభక్తి గీతాన్ని, తెలుగు జానపద గీతాన్ని ఆలపించవచ్చు. దేశభక్తి బృందగాన పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాలలో లేదా వాట్సాప్ నెంబర్ల ద్వారా ఉచితంగా దరఖాస్తును స్వీకరించి పూర్తి వివరాలతో పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆమోద ముద్రతో కూడిన లేఖను అదేపాఠశాలకు దరఖాస్తుతో సహా ఈనెల 11వ తేదీలోపల అందచేయాలన్నారు. పాల్గొన్న ప్రతివిద్యార్థికి ప్రశంసాపత్రం, ఒక జ్ఞాపిక, విజేతలైన విద్యారుధలకు అదేరోజు సాయంత్రం వేదికపై అతిధుల చేతుల మీదుగా ప్రధమ, ద్వితీయ,తృతీయ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందచేస్తామన్నారు. పాల్గొనదలచిన వారు సంస్థ అధ్యక్షులు సిహెచ్.వి.సత్యనారాయణ సెల్:9246622563 ప్రోగ్రాం కన్వీనర్ పి.వెంకటేశ్వరరావు 08488 85186 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## టోలిన్స్ టైర్స్ లిమిటెడ్ ఐపీఓ విడుదల

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

టోలిన్స్ టైర్స్ లిమిటెడ్ సోమవారం నాడు ఈక్విటీ షేర్ల ప్రారంభపబ్లిక్ సమర్పణకు సంబంధించి గుడ్ ఆఫర్ తెరిచింది. రూ.230కోట్ల వరకు ఉన్న ఈక్విటీ షేరల మొత్తం ఆఫర్ పరిమాణం రూ.200కోట్ల వరకు తాజా ఇష్యూ, రూ.30కోట్ల వరకు అమ్మకానికి ఆఫర్‌ను కలిగి ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ శుక్రవారం ఉంటుంది. బిడ్ ఆఫర్ బుధవారం సెప్టెంబర్ 11, 2024న మూసివేయబడుతుంది. ఉత్పత్తి శ్రేణితో భారతదేశం మొత్తం ఉనికిని కలిగి ఉన్న ప్రముఖ ఆటగాళ్లలో ఒకటి కొత్త టైర్లు ట్రెడ్ రబ్బర్ తయారీలో ఉన్న కంపెనీలలో ఒకటి ఇది మూడు మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీల నుంచి పనిచేస్తుందివాటిలో రెండు కేరళలోని కాలడిలోన ఇమట్టూరులో ఉన్నాయి మూడవది యూఏఈ లోని రస్ ఆల్ ఖైమాలోని ఆల్ హమ్రా ఇండస్ట్రియల్ జోన్‌లో ఉంది.

## జగన్‌రెడ్డికి దేవుడు మంచి బుద్ధి ఇవ్వాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

జగన్‌రెడ్డికి దేవుడు మంచి బుద్ధి ఇవ్వాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇబ్బందులు వస్తున్నా కూడా వాటిని అధిగమించి సీఎం చంద్రబాబునాయుడు పరిపాలన అందిస్తున్నారు అని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అక్రమ కేసులు పెట్టి ఏడాది పూర్తియ్యింది. జగన్మోహన్‌రెడ్డి చేసిన తప్పులకు రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. బుడమేరు పరిస్థితి తెలియని జగన్మోహన్‌రెడ్డి రోజుకో అబద్ధం ఆడుతున్నారు. ప్రభుత్వం వలనే విజయవాడకు వరదలు వచ్చాయని అసత్య, ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు ఏడు పదులు వయస్సులోను ఉన్న విజయవాడ వరదలు వచ్చాయని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఏడు పదులు వయస్సు లోను ఉన్న విజయవాడ వరదలు ప్రాంతాలను పర్యటిస్తూ సహాయక చర్యలు పరిశీలించారు అని అన్నారు. ఇవే వరదలు జగన్మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు వస్తే ఏరియల్ సర్వే చేసి మామా అనిపించేవారు అని ఎద్దేవా చేశారు. జగన్మోహన్‌రెడ్డి విజయవాడలో రెండు ప్రాంతంలో పర్యటించి ఒకకోటి రూపాయలు విరాళం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అని పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రిపవన్‌కళ్యాణ్‌ను చూసి జగన్ బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. ఉత్తరాంధ్రలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తాము. సీఎం చంద్రబాబునాయడుకు ప్రజలు ఆశీస్సులు సహకారాలు అందించాలి అని అన్నారు. చంద్రబాబు సారధ్యంలో ఏపీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన చెప్పినవి జరగడం లేదు కాబట్టి జగన్మోహన్‌రెడ్డి ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారు. వరద ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలకు అసత్య ప్రచారాలు చేశారు అని అన్నారు. టీడీపీ అధికార ప్రతినిధి గొంప కృష్ణ మాట్లాడుతూ పులివెందుల ఎమ్మెల్యే అమలు చేయడానికి వీలులేని హామీలు ఇచ్చారు. గత ఐదేళ్లలో ప్రశ్నించిన వారి గొంతులు నొక్కి అక్రమంగా అరెస్టులు చేయించారు. అని అన్నారు. సీఎం చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసి జగన్ సునకానందం పొందారు అని పేర్కొన్నారు. కేసు రిజిస్టర్ అయి 22నెలలు అయిన తరువాత చంద్రబాబు పేరు చేర్చి కక్ష సాధింపులో భాగంగా అరెస్టు చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును రాష్ట్రప్రజలు తోపాటు సుమారు 70దేశాలలో తెలుగువారు వ్యతిరేకించారు అని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి అక్రమాలను చూసిన ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా తగిన బుద్ధి చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలి అని అన్నారు. విజయవాడ పట్టణాన్ని ముంచాలని వైసీపీ నాయకులు ప్రయత్నం చేశారు. ప్రభుత్వం విఫలమైందని చూపించాలని సవాల్ చేశారు. వైసీపీ నాయకులు మారాలి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి సీఎం చంద్రబాబు ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూవస్తున్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చినహామీలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సమాజంలో కార్పొరేటర్లు ఉరుకూటి నారాయణ విల్లూరి ఈతలపాక సుజాత, విల్లూరి చక్రవర్తి తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మినేని మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

## వంశీకృష్ణ శ్రీనివాస్‌కు వైజాగ్‌పటం క్లబ్ మేనేజింగ్ కమిటీ ఘన సన్మానం

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

వైజాగ్ పటం క్లబ్ మేనేజింగ్ కమిటీఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి క్లబ్ ఆనవాయితీ ప్రకారం గౌరవ అధ్యక్షులుగా సభ్యునిగా మెంబర్షిప్ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా దక్షిణ నియోజకవర్గంలో ఉన్న 500మంది నిరుపేద మహిళలకు చీరలును ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా విజయవాడలో వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఎమ్మెల్యేకి అందజేశారు. అనంతరం క్లబ్ సభ్యులు గజమాల వేసి శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహం అందజేసి అనంతరం క్లబ్ సభ్యులు గజమాల వేసి శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ క్లబ్ వారు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ పెద్దలు తాతాజీ, రాజపాత్రుడు విష్ణుమూర్తి వాసు శ్రీనివాస్ కృష్ణరరాజు, భరత్ స్థానిక కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధి మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలి

7వ పేజీ తరువాయి..

రూపొందించాలని ఎంపీ శ్రీభరత్ అన్నారు. ఇంటర్నేషనల్ అమ్యూజ్‌మెంట్ పార్క్ అర్బన్ ఎంటర్‌టైన్‌మెంట్ జోన్ జగదాంబ జంక్షన్‌లో మల్టీ లెవల్ పార్కింగ్ ఐటీ సిటీ ప్రాజెక్టు లాంటి ప్రాజెక్టులపై ఎంపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ ఈప్రాజెక్టులన్నీ నగర అభివృద్ధి మౌళిక సదుపాయాల మెరుగుదలలో కీలకపాత్ర పోషంచనున్నాయి. వీటిని సకాలంలో నాణ్యతతో పూర్తి చేయడం మన ప్రాధాన్యత అని పేర్కొన్నారు.అలాగే పారదర్శకత వేగవంతమైన అమలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల పురోగతిని నెలవారీ సమీక్షించాలని నిర్ణయించారు నగర ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని శ్రీభరత్ అన్నారు.

## పాడేరులో ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుమతి

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

తెలుగురాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో రెండు కొత్త ప్రభుత్వకాలేజీలకు అనుమతి లభించగా ఈ విద్యసంత్సరం నుండే తరగతులు ప్రాంభాం కాబోతుందని నాలుగు కాలేజీల్లో 2024-25 ఏడాదికిగాను ఎంబీబీఎస్ కోర్సుల్లో అడ్మిషన్లు జరగుతాయని తెలిపారు. కొత్తగా ఎనిమిది మెడికల్ కలేజీల అనుమతులు కోసం చాలా కాలంగా ప్రభుత్వం ప్రయత్నాలు గతంలో ఎనిమిది వైద్యకళాశాలకు అనుమతికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిరాకరించారు. నూతన వైద్య కళాశాలలకు అనుమతి కోసం గత కొంత కాలంగా రేవంత్ ప్రభుత్వం ప్రయత్నాలు చేసారు. ఎనిమిదింటిలో నాలుగు కళాశాలలకు అనుమతి ఇచ్చిన కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో కడప, పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుమతి ఇచ్చింది.

## శ్రీ వీరగణపతిగా సంపత్ వినాయగర్

7వ పేజీ తరువాయి..

నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో నారాయణ సేవ 1900 మందికి చేపట్టారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సంగీత కచేరి ఆట్టుకున్నాయి. తదుపరి వీరగణపతి ఆవతారంలో విశేష అలంకరణ స్వామి వారికి నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో కే.శిరీష,ఫ్యామిలీ ఫౌండర్ మెంబర్ టిఆర్ చోలాన్, దేవాలయ సిబ్బంది, జీ.గోవిందరెడ్డి ఏర్పాట్లు పర్యేవేక్షిస్తూన్నారు.

# ఆ'వేదనలో చట్రాపల్లి బాధితులు

### 48 గంటలు గడిచిన అందని సహాయక చర్యలు

### కనీసం కన్నెత్తి చూడని అధికారులారా - ఇంత నిర్లక్ష్యం మీకు తగునా?

### నిర్లక్ష్యమా లేదంటే గిరిజనులు అంటే చులకనా?

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

మండలంలో గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామంలో ప్రకృతి విలయతాండవంతో కొండ చరియలు విరిగిపడి గ్రామం అతలాకుతలమైన ఒకరు మరణించగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలై గ్రామం మొత్తం వరద బారిన పడి దుఃఖ సాగరంలో మునిగిన విషాదం విధితమే.ప్రమాదం సంభవించి 48 గంటలు గడిచిన ఇప్పటివరకు ఒక్క అధికారి కూడ ఆ గ్రామానికి చేరుకోని పరిస్థితిని సందర్శించకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహిళ మరణించి 48 గంటలు గడిచిన సవ పంచానామా నిర్వహించకపోవడంపై అధికారుల వైఫల్యం క్షుణ్ణంగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి విలయతాండవంతో ఆర్త నాదాలతో ఆవేదన చెందుతుంటే కనీసం కనికరించే వారే కరువయ్యారని కన్నింటి పర్యంతమవుతున్నారు. ఆగమేఘాల మీద అధికారులొస్తున్నారంటే తమ గ్రామాన్ని సందర్శించడానికెనని తమ పరిస్థితిని చూసి చలించి కనికరించి కాపాడుతారేమోనని కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూసామని కానీ రహదారి సక్రమంగా లేని కారణంగా రాలేకపోతున్నామని సాకులు చెబుతారని అనుకోలేదన్నారు.తమకు వచ్చిన విపత్తు కంటే తమ గ్రామాన్ని సందర్శించే నాధుడే లేడనే విషయం మరింత బాధిస్తుందని ఇంత ఘోర నిర్లక్ష్యానికి కారణమేమిటో బదులివ్వాలంటున్నారు. గిరిజనులు అంటే చులకనా?మా ప్రాణాలంటే లెక్క లేదా? అంటూ కన్నీటి వేదనతో ప్రశ్నిస్తున్నారు.ఇంతటి దుర్భరమైన పరిస్థితిలో ఉన్నప్పటికీ ప్రభుత్వం కనీస సహాయక చర్యలు చేపట్టకపోవడం కనీస మండల స్థాయి అధికారులను సంఘటన స్థలాలకు సందర్శనకు పంపించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.మైదానా ప్రాంతాలకు ప్రమాదాలు సంభవిస్తే అలర్ట్ అయ్యే అధికారులు గిరిజన ప్రాంతాలలో జరిగితే ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అంతుపట్టడం లేదని వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం అధికారులు తక్షణమే తమ గ్రామాన్ని సందర్శించి సహాయక చర్యలు

## వరదల ప్రభావితం కస్టమర్లకు సత్వర సహాయం

ఆరిలోవ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి, ఆస్తికి విస్తృత స్థాయిలో నష్టాన్ని కలిగించాయి. భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్ధవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తన నిబద్ధతను చాటిచెప్పుందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు.ఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్ర, తెలంగాణా ప్రజలకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందని, ఈ విపత్తు వలన ప్రభావితమైన వారికి సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉందని, బజాజ్ అలియంజ్‌తో పాటు ఇన్సూరెన్స్ పరిశ్రమ పౌరులకు, ప్రత్యేకించి సంక్షోభ సమయాల్లో, సేవలు అందించడానికి అంకితం అయిందన్నారు. కస్టమర్లకు సహయం చేయడానికి, కంపెనీ వేగవంతమైన, సమర్ధవంతమైన మద్దతును అందించడానికి అనేక చర్యలను చేపట్టిందని ఇది వారికి కొంత ఉపశమనం కలిగిస్తుందన్నారు. కస్టమర్ ప్రశ్నలకు సమాధానాలు అందించడానికి ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయబడిందని, అవాంతరాలు లేకుండా క్లెయిమ్లు ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయని,అవసరమైనప్పుడు క్లెయిమ్‌లకు ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రభావిత ప్రాంతాల్లోని వారిని సంప్రదిస్తుందన్నారు.

## క్రాస్ లిమిటెడ్ ఐపిఓ విడుదల

ఆరిలోవ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

క్రాస్ లిమిటెడ్ తన ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ఐపిఓ ను విడుదల చేసింది. మొత్తం ఆఫర్ పరిమాణంలో రూ.250కోట్ల వరకు తాజా ఇష్యూ, రూ.250 కోట్ల వరకు అమ్మకానికి ఆఫర్ ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ ఈ నెల 6న జరగగా బిడ్ ఆఫర్ ఈ నెల 11 బుధవారం మూసివేయబడుతుంది. ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ. 228 నుండి రూ. 240 కనిష్టంగా 62 ఈక్విటీ షేర్‌ల కోసం ఆ తర్వాత 62 ఈక్విటీ షేర్‌ల గుణిజాల్లో వేలం వేయవచ్చు. క్రాస్ లిమిటెడ్ కంపెనీ తాజా ఇష్యూ నుండి వచ్చే నికర ఆదాయాన్ని రూ.70 కోట్లుగా అంచనా వేయబడిన యంత్రాలు పరికరాల కొనుగోలు కోసం మూలధన వ్యయ అవసరాలకు నిధులు కోసం ఉపయోగించాలని ప్రతిపాదాస్తోంది. తిరిగి చెల్లించడం లేదా ముందస్తు చెల్లింపు, పూర్తిగా లేదా పాక్షికంగా, పొందబడిన కొన్ని బకాయి రుణాలలో మొత్తం లేదా కొంత భాగంబ్యాంకులు, మరియు ఆర్థిక సంస్థల నుండి రూ. 30 కోట్లుగా అంచనా వేయబడింది. ఈక్విరస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆఫర్‌కు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నాయి.



## శ్రీ వీరగణపతిగా సంపత్ వినాయగర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

శ్రీ వీరగణపతిగా శ్రీ సంపత్‌వినాయగర్ స్వామి మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. నగరం నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులకు స్వామివారిని దర్శిం చుకున్నారు. గణపతి హోమం, నాదస్వర కచేరి, ఉభయ దాతలచే ప్రపత్యేక అభిషేకాలు మిగతా 6లో

## జగన్‌రెడ్డికి దేవుడు మంచి బుద్ధి ఇవ్వాలి

### టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి



6లో



అనకాపల్లి జిల్లాలో గత రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో వందల ఎకరాల పంట నీటి మునిగి రైతుకు కన్నీరు మిగిల్చిన దృష్ట్యా జిల్లాలో యలమంచిలి నియోజకవర్గం మునగపాకలో నీటి మునిగిన పంటను పరిశీలించి నష్టపోయిన రైతులను పరామర్శించి సదరు రైతులకు భరోసా ఇచ్చిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ. అలాగే నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం వచ్చేలా కృషి చేస్తానని సాయికృష్ణ తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుడు దాడి శివ, అడారి గోవింద్ శరగడం జగన్ పీలా క్రాంతి పాల్గొన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

### ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టాలు

# చేపట్టిన చర్యలపై సమీక్ష

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత



విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టాలు చేపట్టిన చర్యలపై విశాఖ అనకాపల్లి, మన్యం విజయనగరం ఏఎస్ఆర్ జిల్లాల కలెక్టర్లతో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్షించారు. జిల్లా నుంచి భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి జాయింట్ పోలీస్ కమిషనర్ డా. కె. ఫక్కీరప్ప జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూఅధికారి కె. మోహన్ కుమార్ వీడియో సమావేశంలో పాల్గొన్న ఆర్డిఓలు ఢి. హుస్సేన్ సాహెబ్ పి. భాస్కరరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు జీవిఎంసీ పౌర సరఫరాలు వైద్య ఆరోగ్యం మత్స్య వ్యవసాయ ఉద్యావన నీటిపారు దల ఏపీఈపీడీసీఎల్ ఆర్అండ్ బిఆర్డబ్ల్యుఎస్ జిల్లా అగ్నిమాపక అధికారి ఉపరవాణా తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులను పరామర్శించిన హోంమంత్రి



6లో

## ఆవేదనలో చట్రాపల్లి బాధితులు

48గం.లు గడిచినా అందని సహాయక చర్యలు -కనీసం కన్నెత్తి చూడని అధికారులారా.. ఇంత నిర్లక్ష్యం మీకు తగునా? - గిరిజనులు అంటే చులకనా?



6లో

## నగర అభివృద్ధి మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలి



### ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

విశాఖ నగర అభివృద్ధిలో కీలకమైన వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులపై మంగళవారం నాడు ఒక ముఖ్యసమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్లారమెంట్ సభ్యులు శ్రీభరత్ అధ్యక్షత వహించగా టీడీపీ పార్లమెంట్‌అధ్యక్షులు గండి బాబ్జి వీఎంఆర్‌డిఏ కమిషనర్ విశ్వనాధన్ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో పర్యాటక రంగ అభివృద్ధి పై ప్రత్యేక చర్చ జరిగింది. వీఎంఆర్‌డిఏ పార్క్ సమీపంలో 7.80కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఓషన్ డెక్ ప్రాజెక్టుపై సమగ్ర సమీక్ష జరిగింది. వైశాఖి జల ఉద్యానవాన్ని 40కోట్లతో పునరుద్ధరించే ప్రణాళికపై చర్చ జరిగింది ఈ ప్రాజెక్టులో వినోద కేంద్రాలు ఫుడ్ జోన్, డ్రైవ్ ఇన్ పార్కింగ్ వంటి సదుపాయాలు కల్పించామన్నారు. కైలాసగిరిలో నేచర్ కాటేజీలు రివాల్వింగ్ రెస్టారెంట్ బీచ్ వ్యూ కేఫే వంటి ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈప్రాజెక్టులు పర్యాటకులను ఆకర్షించేలా మిగతా 6లో

## కొండవాలు ప్రాంతాలపై అప్రమత్తత అవసరం



### చిట్టివలస రైతుబజార్ ప్రారంభించాలి : ఎమ్మెల్యే గంటా ఆదేశం

భీమిలి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

వర్షాల కారణంగా కొండవాలు ప్రాంతాల్లో ప్రజలకు నష్టం వాటిల్లకుండా చూడాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. తగరపువలస సత్యనారాయణ మెట్ట కొండవాలు ప్రాంతాన్ని ఆయన మంగళవారం సందర్శించారు ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నప్పుడు కొండడాలు నుంచి రాళ్ళు మట్టి జారి పడుతున్నందున స్థానికులు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల కురిసిన కుంభవృష్టి సమయంలో 20ఇళ్ల వారిని ముందుజాగ్రత్తగా తరలించామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న మంచినీటి ట్యాంకుకు పైప్ లైన్లు బిగించి తొందర్లోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. పారిశుధ్య పరిస్థితి మెరుగుపరచాలన్నారు. నిర్మాణం పూర్తియిన చిట్టివలస రైతుబజార్‌ను సాధ్యమయినంత త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని మార్కెటింగ్ శాఖ అధికారులకుచెప్పారు. రూ.78లక్షలతో నిర్మించిన రైతు బజార్‌లో 36స్టాల్స్ ఉన్నాయి. ఇందులో 27రైతులకు మిగిలినవి సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు సూపర్ బజార్ తదితరాలకు మిగతా 6లో

## వంశీకృష్ణ శ్రీనివాస్‌కు వైజాగ్‌పటం క్లబ్ మేనేజింగ్ కమిటీ ఘన సన్మానం


-500మంది పేద మహిళలకు చీరల పంపిణీ



6లో

## వరద బాధితులకు భారీ విరాళం అందజేత

### క్రెడాయ్ విశాఖ చాప్టర్



6లో

## జీకే వీధిలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పర్యటన

చట్రాపల్లి బాధితులను ఆదుకుంటాం -ప్రభుత్వం అండగా ఉంటుంది -యుద్ధ ప్రాతిపదికన తాత్కాలిక రహదారులు పునరుద్ధరణ -ఏడు అసెంబ్లీ సిగ్మెంట్ల పరిధిలో శాశ్వత రహదారులు -గిరిజన ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు : గిరిజన సంక్షేమ శాఖామాత్యులు సంధ్యారాణి



9లో

## పాడేరులో ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుమతి




6లో

## ప్రభుత్వ రంగంలోనే విశాఖ ఉక్కును కొనసాగించాలి

### పాత గాజువాక కూడలిలో రాస్తారోకో , ఉద్రిక్తత

**గాజువాక ,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**



విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, సెయిల్‌లో విలీనం చేస్తూ, పూర్తి సామర్థ్యం తో నడపాలని ఉక్కు కార్మిక సంఘాలు చేసిన రాష్ట్ర స్థాయి రాస్తారోకో విజయవంతం అయ్యింది. మంగళ వారం ఉదయం వామ పక్ష పార్టీల నాయకులు, కాంగ్రెస్ , తదితర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాత గాజువాక కూడలికి చేరుకొని రాస్తా రోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయ్యి ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి . ఆందోళన చేస్తున్న వామ పక్ష పార్టీలకు చెందిన ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కసి రెడ్డి సత్యనారాయణ, ఏ. ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. అచ్యుత రావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె. వనజాక్షి , పిల్లా పద్మ , సీపీఎం నాయకులు కె.ఎం శ్రీనివాస్ ,రాంబాబు ,లోకేష్ , బంగారు నాయుడు , సంతోష్‌ను పోలీసులు అరెస్టు చేసి గాజువాక పోలీస్ స్టేషన్ కు తరలించారు . సిపిఐ నాయకులు జె. రామకృష్ణ , జి. ఆనంద్ , ఎల్లెటి శ్రీనివాస్,పల్లె టి.పోలయ్య ,అప్పారి విష్ణుమూర్తి ,పి.దుర్గారావు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి మూగజీవుల మృతి

**డుంబ్రిగుడ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాత వార్త :**

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా మన్యంలో భారీ వర్షం కురవడంతో మూగజీవులు మృతువాత చెందాయి. కురిడి పంచాయతీ పుట్ట బంధ గ్రామానికి చెందిన ధనుర్జీ అనే గిరిజన రైతు మేక మృతి చెందగా సోవ్వా పంచాయతీ పనస వలస గ్రామానికి చెందిన జన్ని సింహాద్రి అనే గిరిజన రైతు ఆవు వర్షానికి సోమవారం రాత్రి మృతి చెందినట్లు బాధిత గిరిజనులు తెలిపారు. మూగజీవుల మృత్యువాత చెందడంతో ఆర్థికంగా నష్టం జరిగిందని ప్రభుత్వం స్పందించి తమకు ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పౌష్టికార వారోత్సవాలను విజయవంతం చేయండి

**డుంబ్రిగుడ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

మండలంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో జరగబోయే పౌష్టికార వారోత్సవాలను విజయవంతం చేయాలని సిడిపిఓ నీలమ్మ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా అరకు ఎమ్మెల్యే రేగం ముత్యలింగం హాజరుకా నున్నారని ఆమె అన్నారు. అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు విధిగా హాజరుకావాలని తెలిపారు.

## హెచ్.ఐ.వి పై ప్రజలకు అవగాహన



**ఆనందపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రతినిధులు ఆధ్వర్యంలో మంగళ వారం బోనిలో మీకు తెలుసా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎల్ డబ్ల్యూ ఎం.జ్యోతి మాట్లాడుతూ హెచ్ఐవితో పాటు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి సమాచారాన్ని అందించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి రెండునెలల పాటు నాకో నేత్రత్వంలో మీకు తెలుసా కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా జనాభాలో హెచ్ ఐవి,సుఖవ్యాధుల గురించి పరిజ్ఞానం, అవగాహన కలిగించడంతో పాటు హెచ్ఐవి ఉన్నవారి పట్ల వివక్ష తగ్గించడంతో పాటు ఎక్కువ మంది హెచ్ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకనుగుణంగా కృషిచేస్తున్నట్టు చెప్పారు. హెచ్ఎం ఎస్. కృష్ణ రావు, సిహెచ్ఓ జశ్వంత్ , ఏఎన్ఎం ఎస్ కె బాజియా, అంగన్వాడీ కార్యకర్త గౌతమి, లక్ష్మి, ఆశ , తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**



శబరి,గోదావరి వరదల పట్ల ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎంపిపి కారం లక్ష్మి సూచించారు. మంగళవారం ఎంపిపి లక్ష్మి, సిపిఎం నాయకుల బృందం సభ్యులు, అడవివెంకన్నగూడెం, కొంపల్లి,లక్ష్మీనగర్, రామవరం గ్రామాల్లో పర్యటించారు. అడవి వెంకన్నగూడెం గ్రామంలో ప్రభుత్వం నుండి సరఫరా అయిన దోమతెరలు, కందిపప్పును ఎంపిపి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. గోదావరి, శబరినదుల ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని, రానున్న రెండు రోజులపాటు,పై రెండు నదులకు వరద పోటు ఉంటుందని, వరద ప్రభావిత గ్రామాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యాదర్శి తాతారావు, ఆరోగ్య కార్యకర్తలు, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నాబాబు, పార్టీ మండల కమిటీ సభ్యులు కారం సుందరామయ్య, వడ్లాది రమేష్, కుంజా సుధీర్, చీరపు తాతబాబు, నాళ్ళారపు ప్రకాష్ రావు, శంకర్ , తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో స్వర్ణ పతకం



**భీమునిపట్నం,సెప్టెంబర్ 10, ప్రభాత వార్త :**

నేపాల్ దేశంలో జరుగుతున్న అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు టి.నగరపాలెము విద్యార్థిని ఎంపికైంది. పేద కుటుంబంలో జన్మించిన కోరాడ నీలిమ యాదవ్... నేపాల్ దేశం లో నిర్వహించిన అంతర్జాతీయ బాక్సింగ్ పోటీల్లో మన దేశం తరఫున స్వర్ణ పతకం సాధించింది. ఇటీవల రాష్ట్ర నాయకులు అందరితో కలిసి మా ప్రతిభకు తోడ్పాటు సహాయ సహకారాలు అందించాలని కోరడమైనది... మం డల ప్రజా పరిషత్ అధ్యక్షులు వాసు రాజు, పంచాయతీ ప్రెసిడెంట్ పోట్నూరు చాయగౌతమి చంద్రశేఖర్ , మాజీ ప్రెసిడెంట్ పోట్నూరు రాము , సభ్యులు పల్ల సన్యాసి రావు నీలిమ , మాజీ సభ్యులు కోరాడ అప్పలనరశయ్య , పంచాయతీ బోర్డు మెంబర్ పూసర్లరామారావు ,గ్రామ పెద్దలు,శ్రీ క్రిష్ణ యూత్ సంఘం సభ్యులు అందరూ స్వాగతం పలుకుతూ శాలువా కప్పి సన్మానం చేసి, ఆమెకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## కొండవాలు ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గంటా

**భీమునిపట్నం, సెప్టెంబర్ 10, ప్రభాత వార్త:**



జివిఎంసి 2వ వార్డు తగరపువలస సత్యనారాయణ కొండపైన గల ఆంజనేయ స్వామి బొమ్మ దగ్గర కొండవాలు ప్రాంతములో రిటైనింగ్ వాల్ ,బండ రాళ్లు పగుళ్లురావడం వల్లన స్తానిక శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు, రెండో వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ , పర్శీలించి అధికారులకు తగు చేర్యాలు తీసుకోమని అదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, రెవెన్యూ అధికారులు, విద్యుత్ అధికారులు, సచివాలయ సిబ్బంది, గాడు అప్పలనాయుడు , టిడిపి సీనియర్ నాయకులు, జనసేన బీజేపీ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు, రోగులకు పాలు రొట్లు పంపిణీ

**గొలుగొండ సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

పాత కృష్ణాదేవిపేట శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో కృష్ణదేవి పేట ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు రోగులకు పాలు రొట్లు పంపిణీ చేశారు. ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్రమం తుఫాన్ కారణంగా వారం ఏర్పాటు చేశారు. వైద్య సేవలు పొందేందుకు వచ్చే గిరిజన గ్రామాల గర్భిణీలు, రోగులతోపాటు మైదాన ప్రాంత రోగులకు కూడా డాక్టర్ హరి ప్రవీణ్ చేతుల మీదుగా వీటిని గర్భిణీలకు అందజేశారు. కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటి అడ్డంకులను వేగవంతం చేయాలి

### కమిషనర్‌కు మంత్రి ఆదేశం

**(విశాఖపట్నం – ప్రభాత వార్త):**



విజయవాడ పలు కాలనీలలో వరద నీటి అడ్డంకులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి.నారాయణ పరిశీలించి వాటి తొలగింపు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆయా ప్రదేశాలను పర్యటిస్తూ మంగళవారం విజయవాడ నుండి తెలిపారు.విజయవాడ 64వ వార్డు కండ్రిక, ఎన్.ఎస్.సి బోస్ నగర్, ప్రజాశక్తి నగర్, మధురానగర్, తదితర ప్రాంతాలలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆధ్వర్యంలో జీవీఎంసీ కమిషనర్, జీవీఎంసీ అధికారులు వరద నీటికి కాలువలలో అడ్డంకులు ఉన్న ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఆదేశాల మేరకు కాలనీలో వరద నీరు తొలగించేందుకు జెసిబి, ప్రొక్లైన్లను ఉపయోగించి వరద నీరు,మురుగు తొలగించేందుకు చర్యలు చేపట్టామని, వరద తగ్గిన ప్రాంతాలలో వ్యర్థాలతో తొలగింపు కార్యక్రమాలను చేపట్టామని కమిషనర్ తెలిపారు.

## టీడీపీకి బై బై...జనసేనకు సైసై ..!

### టీడీపీలో 'అసమ్మతి' వర్గయత్నం–సమావేశానికి సన్నాహం?

**కొయ్యూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

మండల టిడిపిలో వర్గ రాజకీయాలు రోజురోజుకి ఎక్కువవుతున్నాయి. ఇప్పటివరకు మాజీ ఎమ్మెల్యే అనునాయులు ఒక వర్గంగానూ, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ అభిమానులు ఒక వర్గంగాను ఉన్నట్టు ప్రచారం సాగింది. అయితే ఈ సార్వత్రిక ఎన్నికల నుండి కిల్లో రమేష్ నాయుడు విధేయులుగా పేరొందిన కొంతమంది మండల టీడీపీనేతలు మరొక వర్గంగా ఏర్పడినట్టు ప్రచారం సాగుతోంది. ఎన్‌డిఏ కూటమి అధికా రంలోకి వస్తే టిడిపిలో వర్గ విభేదాలు తగ్గుతాయని ఆ పార్టీ అభిమానులు కార్యకర్తలు భావించారు. అయితే ప్రస్తుతం అందుకు భిన్నంగా వర్గవిభేదాలు మరింత ఎక్కువైనట్టు కనబడుతోంది. ఇటీవలఒక మండల ఇంజనీరింగ్ అధికారికి సంబంధించి ఇందులో ఒక వర్గం అనుకూలంగా వ్యవహరించగా, మరొక వర్గం ప్రతికూలంగా వ్యవహరించినట్టు ప్రచారం సాగింది. ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించే చిన్న చిన్న కార్యక్రమాల్లోనూ, కొన్ని చిన్న చిన్న పోస్టుల నియామకాల్లోనూ విభేదాలు స్పష్టంగా కనిపిస్తుండడంతో, దీనితో అధికారులు కూడాఎటువైపు అనుకూలంగా వ్యవహరించాలో తెలియక సతమతమైపో తున్నట్లు తెలుస్తోంది. దీనితో ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లో అధికార కూటమినేతల కంటే, ప్రతిపక్ష వైసిపి నేతలకే పరిస్థితి అనుకూలంగా మారుతున్నట్టు కనబడుతుంది. ఈ క్రమంలో టిడిపిలోనే ఒక వర్గానికి చెందిన నేతలు తీవ్ర అసంతృప్తికి గురవుతూ, పార్టీ అధిష్టానంతో తాడోపేడో తేల్చుకునేందుకు సన్నద్ధమవుతూ, మండలస్థాయిలో ప్రత్యేక సమావేశం నిర్వహించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పార్టీలో తమ డిమాండ్లను పార్టీ పెద్దలు నెరవేర్చకపోతే జనసేనలోనికి జంప్ అయ్యేందుకు ఈ వర్గం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి, సెప్టెంబరు 10, ప్రభాత వార్త :**



క్రీడలతోనే మానసిక ఉల్లాసం పొందవచ్చని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. మంగళ వారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పోర్ట్స్ ప్రాజెక్ట్ లపై సమీక్షించారు. నక్కపల్లిలో హాకీ మినీ గ్రౌండ్ ఏర్పాటు, పరవాడలో క్రికెట్ గ్రౌండ్ కాంపౌండ్ వాల్ నిర్మాణం, వి. మాడుగలలో 200 మీటర్ల ట్రాక్ నిర్మాణం మరియు వాలీబాల్, బ్యాట్మెంటన్ గ్రౌండ్స్ పనులు, చోడవరంలో వాలీబాల్ కోర్టు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. అదేవిధంగా రాంబిల్లి హైస్కూల్ నందు ప్లే ఫీల్డ్ డెవలప్మెంట్, అచ్చుతాపురం హైస్కూల్ నందు ప్లే ఫీల్డ్ డెవలప్మెంట్ పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో జనావాణికి విశేష స్పందన ..

**( నక్కపలి, ప్రభాతవార్త ) :**



జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నక్కపల్లి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు జనావాణి కార్యక్రమాన్ని విశేష స్పందన లభిస్తుంది. మంగళ వారం నక్కపల్లి మండలం లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి వినతలు స్వీకరించారు. రాజయ్యపేట గ్రామానికి చెందిన కుందేటి శ్రీను ఎస్సీ కాలనీలో ఉన్న సమస్యల పైన నెల్లిపూడి గ్రామంలో ఉన్న పలు సమస్యల పైన వినతులు స్వీకరించారు. స్వీకరించిన వెనుతులను పార్టీ కేంద్ర కార్యాలయం పంపిస్తున్నట్లు శివ దత్తు చెప్పారు. ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు ఆకేటి గోవిందరావు, కురుందాసు అప్పలరాజు, పిక్కి స్వామి, పాము గణేశ్వరరావు, యలమంచిలి చంద్రరావు , తదితరులు ఉన్నారు.

## ఎండిఓకు ఎంపీటీసీ "మెరుగు" వినతి..

**(నక్కపల్లి, ప్రభాతవార్త):**



మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా వేసిన లేఔట్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆ గ్రామం ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు మంగళవారం ఎండిఓ వి శ్రీనివాసరావుకు వినతి పత్రం అం దజేశారు. మండలంలోని పెదతీనార్ల గ్రామంలో గ్రామ రెవిన్యూ పరిధిలో గల సర్వే నెం. 113–9 ఎ1, సర్వే నెం. 113–95 సర్వే నెం. 113–92 సర్వే నెం.114 లోభూములు సుమారుగా 7 ఎకరములు అనుమతులు ఎటువంటి లేకుండా లే–అవుట్ వేసారని వేసిన లేఔట్ కొంతమందికి స్థలాలు విక్రయించారని కొనుక్కున్న వారు ఇల్లు కట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సౌకర్యం గాని లేదని కన్వర్షన్ కూడా కాలేదని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి కొనుక్కున్న వారికి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## మిద్దె ఇల్లు గోడకూలి మహిళకు గాయాలు

**గొలుగొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**



మండలంలో జోగుంపేట పంచాయతీలో మిద్దె ఇల్లు గోడకూలి ఒక మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. జోగుంపేట గ్రామానికి చెందిన వాసం త్రిమూర్తులమ్మ కుటుంబం తాటాకు ఇంట్లో నివాసం ఉంటున్నారు. తుఫాన్ ప్రభావంతో మూడు రోజులు కురిసిన వర్షాలకు గోడలు నానిపోయి సోమవారం అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తుండగా త్రిమూర్తులమ్మపై గోడ కూలిపోయింది. ఈ సంఘటనపై తక్షణమే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి అత్యవసర వైద్య నిమిత్తం తరలించారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు హుటాహుటిన ఇంటికి చేరుకొని జరిగిన నష్టం, ప్రమాదంపై వివరాలు సచివాలయ వీఆర్వో గోవత్స నమోదు చేశారు. సమాచారాన్ని తాసిల్దార్ కార్యాలయానికి చేరవేశారు. పూర్తి వివరాలతో నివేదిక తయారు చేసి కార్యాలయానికి అందిస్తున్నట్లు వీఆర్వో తెలియజేశారు.

## పోలీసులపై రౌడీషీటర్ దురుసు ప్రవర్తన

### –విశాఖ సెంట్రల్ జైలు వద్ద హల్చల్

**(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త) :**



రౌడీ షీటర్ల ఆగడాలు రోజురోజుకి పెరుగుతున్నాయి..కొందరు రౌడీ షీటర్లయితే పోలీసులకే చుక్కలు చూపిస్తున్నారు.. ఖాకీలంటే భయం లేకుండా వారిపైనే దాడులకు తెగబడు తున్నారు.. తాజాగా ఓ రౌడీ షీటర్ విశాఖపట్నం కేంద్ర కారాగారం ప్రధాన ద్వారం వద్ద ? హల్?చల్? చేశాడు. పలు హత్య కేసుల్లో ఓ నిందితుడు పోలీసు అధికారులతో దురుసుగా ప్రవర్తించాడు. ప్రస్తుతం ఈ విషయం సామాజిక మాధ్యమంలో చర్చనీయాంశమైంది.వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కేసుల్లో రిమాండ్లో ఉన్న గుర్రాల సాయి (34)ని విచారణ నిమిత్తం సోమవారం కోర్టుకు తీసుకు వెళ్లారు. అనంతరం సెంట్రల్ జైలుకు తీసుకు వచ్చిన సిబ్బంది పట్ల సాయి దురుసుగా ప్రవర్తించాడు. తన చేయి వదలాలని, తాను చెప్పింది వినకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ యూనిఫాంలో ఉన్న వారిని తీవ్ర పదజాలంతో దూషించాడు. మరో కానిస్టేబుల్ ఈ దృశ్యాల్ని వీడియో తీస్తుండగా తన వద్ద పోలీసులు రూ. 20వేలు లంచం తీసుకున్నారని ఆరోపిస్తూ, వీడియో తీయొద్దని గదమాయించాడు. అంతేకాకుండా సిబ్బందిని బూతులు తిడుతూ హల్ చల్ చేశాడు. ఇప్పటికే పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న సాయి అంతలా రెచ్చిపోతున్నా ఏమీ చేయలేని స్థితిలో పోలీసులు మిన్నకుండిపోయారు. ఫిర్యాదిస్తే కేసు నమోదు చేస్తామని స్థానిక పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్య మాల్లో వైరల్? అవుతున్నాయి. రౌడీషీటర్లు పోలీసులతోనే దురుసుగా ప్రవర్తిస్తే సామాన్యుల పరిస్థితి ఏంటని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. పోలీసులతో నిందితుడు ప్రవర్తించిన తీరు వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపుతుందని మరికొందరు కామెంట్ చేస్తున్నారు.

## ఖబడ్దార్ అమర్...నోరు అదుపులో పెట్టుకో

**అనకాపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాత వార్త :**



జగన్ రెడ్డి ఒకటో నెంబర్ సైకో అయితే రెండో నెంబర్ సైకోగా కోడిగుడ్డు మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ వ్యవహరిస్తున్నాడని, ఖబడ్దార్ నోరు అదుపులో పెట్టుకోవాలని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు హెచ్చరించారు. అమర్నాథ్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. బుడమేరు వాగు గట్లపై ఉన్న మట్టిని 500 కోట్లు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని, కాలువను ఏడు కిలోమీటర్లు ఆక్రమించుకొని వైసిపి నాయకులు మంత్రులు, శాసనసభ్యులు ఆ స్థలాన్ని ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకున్నారని దానివల్ల విజయవాడలో వరదలు రావడానికి ముమ్మాటికి వైసిపి ప్రభుత్వ పనితీరే కారణమని అన్నారు. ఈ విషయం విజయవాడ వెళ్తే అక్కడ ప్రజలు మీకు బుద్ధి చెప్తారని, ఎనిమిది రోజులు కావస్తున్న యువజన శృంగార రసి కామపార్టీ సభ్యులు ఏ ఒక్కరు కూడా నేటికి కూడా బాధితులు పట్ల సానుభూతి గాని, సహాయం గాని, పసిపిల్లలకు చిన్న పాల ప్యాకెట్ ను కూడా అందించలేని అమర్నాథ్ నీకు మాట్లాడే నైతిక హక్కులేదన్నారు. అత్యధిక ఓట్లతో ఓడిపోయిన ఘనత సాధించిన అమర్నాథ్ అవాకులు చవాకులు మాని ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రావాలని అమర్నాథ్‌కు హితవు పలికారు.

## నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

**పాడేరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త:**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జీకే వీధి మండలంలో విద్యుత్ అంతరాయం ఏర్పడిందని పాడేరు విద్యుత్ శాఖఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవీఎన్ఎం అప్పారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా చింతపల్లి నుండి జీకే విధి వెళ్లే రహదారులు పూర్తిగా దెబ్బతినడం, కొండ చరియలు విరిగిపడడం, చెట్లు విరిగిపోవడం అలాగే పూర్తిగా మొబైల్ సిగ్నల్ లేకపోవడం వల్ల 33 కెవి విద్యుత్ లైన్‌లో ఎక్కడ అంతరాయం ఏర్పడిందో స్పష్టం గా తెలియటం లేదన్నారు.విశాఖపట్నంఏపీ ఈపీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్,ప్రత్యేక అధికారిగా, జనరల్ మేనేజర్, ఆపరేషన్స్ ప్రసాద్‌ని నియమించడం జరిగిందన్నారు.పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ అభిషేక్, చింతపల్లి డీ ఈ కె. సూర్య ప్రకాష్ , ఎ ఈ ప్రభాకర్ రావు,ఇతర విద్యుత్ సిబ్బంది సుమారుగా 30 కిలోమీటర్ల విద్యుత్ లైన్ ను పరిశీలించి విద్యుత్ లైన్ పైన పడిన చెట్లను తొలగిస్తూ, పాడైన విద్యుత్ సామాగ్రిని మార్చుతూ జీకే వీధి మండలం పరిధిలో ఉన్న నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్లకు విద్యుత్ ను పునరుద్ధరించడం జరిగిందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవీఎన్ఎం అప్పారావు తెలిపారు.

## మహాగణపతి ఉత్సవాల్లో భాగంగా నేడు అన్నవితరణ


**పాడేరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త:**

పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో మహాగణపతి ఉత్సవాల్లో భాగంగా ఆలయం లో కొలువై ఉన్న 15వ శతాబ్దపు నాటి "శ్రీ మహాగణపతి స్వామి వారికి" 11 వ తేదీ ఉదయం 8 గంటలకు పాలాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించనున్నామని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు పేర్కొన్నారు.ఈఅభిషేకములో ప్రత్యేక పూజలు భక్తులు పాల్గొనాలని అయన కోరారు.బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుండి గణపతి ఉత్సవాల్లో భాగంగా " అన్నప్రసాద కార్యక్రమం" నిర్వహించనున్నామనీ అయన తెలిపారు.సాయంత్రం 5–30 నిమిషాల నుండి శ్రీ మహా గణపతి వారి నిమజ్జన అనుపోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నామనీ ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు తెలిపారు.

## లోయ నుంచి క్రేన్ సాయంతో బయటకు తీసిన ఆర్టీసీ బస్సు

### డ్రైవర్‌పై కేసు నమోదు

**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గ్రామ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం వంతెనను ఢీకొని రాజమహేంద్రవరం డిపో కి చెందిన అల్ట్రా డీలక్స్ పల్లె వెలుగు బస్సు లోయలోకి పడిపోయిన విషయం తెలిసిందే. సోమవారం మధ్యాహ్నం రాజవొమ్మంగి సి ఐ సన్యాసినాయుడు పర్యవేక్షణలో బోర్నగూడెం గ్రామస్తుల సహకారంతో రాజమహేంద్రవరం ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేసిన భారీ క్రేన్, రెండు ప్రొక్లైన్ సహాయంతో 18 అడుగుల లోతు లోయలో ఉన్న బస్సును బయటకు తీసి రోడ్డుపైకి తేవడం జరిగింది. రెండు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకూ బస్సు ప్రమాద ప్రాంతానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో జడ్డంగి ఎస్ఐ విజయ్ కుమార్ పర్యవేక్షణలో పోలీసులు వాహన రాకపోకలను నిలుపుదల చేశారు. చేరుకుంపాలెం నుండి అడ్డతీగల మండలం పాపంపేట వైపు దారిని మళ్ళించారు. బస్సు ముందు భాగము టైర్లు దెబ్బతిన్నాయి. బస్సు బయటకు తీసిన తర్వాత వంతెన పై భాగంలో ప్రమాద సూచిక రిబ్బన్లను పోలీస్ వారు ఏర్పాటు చేశారు. ప్రయాణికులు ఇచ్చిన ఫిర్యాదు పై బస్సు డ్రైవర్ ఏ. నాగవెంకట శివప్రసాద్ పై భారతీయ న్యాయ సంచిక సెక్షన్ 125 (ఎ ) 125 (బి)క్రింద ఎస్ఐ కేసు నమోదు చేసినట్లు సి ఐ సన్యాసి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సన్యాసి నాయుడు, ఎస్. ఐ . విజయ్ కుమార్, తహశీల్దార్ కరక వెంకటరమణ, ఎంపీడీఓ లోకుల. యాదగిరేశ్వరరావు, చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, యం.పి.టి.సి. మీనవల్లి సుబ్బారావు, దాసరి పైడిమల్లి, ఏలేశ్వరం ఆర్టీసీ డిపో మేనేజర్ జి.వి. సత్యనారాయణ, రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ ఆర్ హెచ్ బాబు, డ్రైవింగ్ ఇన్‌స్ట్రక్టర్ వి.ఎస్.ఎల్ రావు, అసిస్టెంట్ మెకానిక్ ఫోర్ మెన్ పి.బి.ఎస్ రాజు, ఏలేశ్వరం డిపో డ్రైవర్ టి తేజ, ఎల్.డి ప్రసాద్, ఎన్ శ్రీను, కానిస్టేబుళ్లు ప్రసాద్ రెడ్డి , లింగేశ్వరి ,బోర్నగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించాలి

సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస డిమాండ్

పాడేరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త:

తుపాన్ కారణంగా కొండ చరియా విరిగిపడి మృతి చెందిన కొర్ర కుమారి కుటుంబానికి 25లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించాలని సి.పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస డిమాండ్ చేశారు.పాడేరు పార్టీ కార్యాలయం లో సి.పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస మాట్లాడుతూ తుపాన్ తీవ్రతరం కావడంతో కొండ వాలు గ్రామమైన చట్రయ్ పల్లి లో కొండ చరియ విరిగిపడి తీవ్ర విషాదం నిప్పిందని అన్నారు. ఈ ఘటనలో కొర్ర కుమారి అనే మహిళ మృతి చెందడం విచారకరమని తెలిపారు. మృతీ చెందిన మహిళా కుటుంబానికి 25లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించాలని, గాయపడిన 8 మందికి 5 లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహకారాన్ని అందించాలని, చట్రేయ్ పల్లి గ్రామానికి మోడల్ కొలని మంజూరు చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తుపాన్ ప్రభావం వల్ల ద్వసమైన సీలేరు రహదారి మరమ్మతు కు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, 48 గంటల దాటుతున్న నేటికీ రహదారులు అనుసంధానం కావడం లేదని అన్నారు. కనీసం బాధితులకు మెరుగైన చికిత్స అందించడానికి కుడ ఆటంకంగా ఉందని, మైదాన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన సహాయ కార్యక్రమాలు చెప్పట్టే ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో మాత్రం చొరవ తక్కువగా ఉందని ధ్వజమెత్తారు.

## తోట నగేష్‌ను అభినందించిన “యనమల”

(నక్కపల్లి, ప్రభాతవార్త) :

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాజధాని ఢిల్లీలో అవార్డు అందుకున్న మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు తోట నగేష్ ను మాజీ స్పీకర్, శాసన మండల సభ్యులు యనమల రామకృష్ణుడుతో పాటు టిడిపి, జనసేన తూర్పుగోదావరి జిల్లా నాయకులు ఘనంగా సత్కరించారు. మంగళవారం కాకినాడ జిల్లా తుని లో జరిగిన ఒక కార్యక్రమంలో నగేష్ ను సత్కరించారు. వారితోపాటు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్, టిడిపి జిల్లా యూత్ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి ,జనసేన పార్టీ నాయకులు ఆకేటి గోవిందరావు, కురం దాసు అప్పలరాజు పిక్కి స్వామి, పాము గణేశ్వరరావు సత్కరించిన వారిలో ఉన్నారు.

## విశాఖ సిటీ సీఐలకు బదిలీ

– ఉత్తర్వులు జారీ చేసిన సీపీ శంఖబ్రత

(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త):

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిదిలో ఎనిమిది మంది సీఐ లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసారు .. ఆనందపురం లా అండ్ ఆర్డర్ లో ఉన్న టివి తిరుపతిరావు ను ,గాజువాక లా అండ్ ఆర్డర్ లో ఉన్న ఎం . శ్రీనివాసరావును రేంజ్ విఆర్ కు సరెండర్ చేసారు. అలాగే త్రీ టౌన్ లా అండ్ ఆర్డర్ లో ఉన్న ఏ . పార్థసారధిని గాజువాక లా అండ్ ఆర్డర్ కు ,అనకాపల్లి విఆర్ లో ఉన్న పల్లా రమణయ్యను ,ఏఎస్ఆర్ జిల్లా ఎన్డీపీఎస్ టాస్క్ ఫోర్స్ లో ఉన్న సిహెచ్ వాసు నాయుడును ఆనందపురం లా అండ్ ఆర్డర్ కు బదిలీ చేసారు.సీఎస్బి (పొలిటికల్ )లో ఉన్న వానపల్లి రామారావును కంచరపాలెం లా అండ్ ఆర్డర్‌కు అటాచ్ చేసారు. అలాగే సిటీ విఆర్‌లో ఉన్న వాసంశెట్టి శ్రీనివాసరావును ఆరిలోవ లా అండ్ ఆర్డర్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

## ఉమ్మడి జోలాపుట్టు, డుడుమ జలాశయాలకు తగ్గని వరద ఉధృతి

గంట గంటకు పెరిగిపోతున్న వరద నీటి ప్రవాహం...

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 10

ప్రభాతవార్త::



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల జోలా పుట్టలో గల స్పిల్ వే, ప్రధాన జలాశయం,డుడుమ జలాశయాలకు వరద ఉధృతి తగ్గడం లేదు. గంట గంటకు జలాశయాలకు భారీగా వరదనీరు పోటెత్తుతోంది. ఆంధ్ర–ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రానికి నిరందించే జోలాపుట్టు డుడుమ జలాశయాలకు వరద నీరు ప్రవాహం తగ్గడం లేదు. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జలాశయాల నీటిమట్టం పెరుగుతూ పోతున్నాయి. దీంతో అప్రమత్తమైన జలాశయ సిబ్బంది ఎప్పటికప్పుడు నీటిప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు.డుడుమ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 2590 అడుగులు కాగా మంగళవారం సాయంత్రానికి నీటిమట్టం 2588.20 అడుగులకు చేరుకుంది. దీంతో అప్రమత్తమైన జలాశయ సిబ్బంది 3,5,7,8 నెంబర్ల గేట్లను పైకెత్తి 40వెల క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న బలిమెల జలాశయానికి భారీగా నీటిని విడుదల చేస్తున్నారు.డుడుమ జలాశయం ఎగువన ఉన్న జోలా పుట్టు జలాశయం నీటి మట్టం సైతం ప్రమాద స్థాయికి చేరుకుంది. జోలా పుట్టు జలాశయం నీటి సామర్థ్యం 2750 అడుగులు కాగా సోమవారం రాత్రి 7 గంటలకు 2747.30 అడుగుల నీరు వచ్చి చేరింది. అప్రమత్తమైన జలాశయ సిబ్బంది ప్రాజెక్టు అధికారుల ఆదేశాలు మేరకు ఒడిశా ప్రాంతానికి ఆనుకొని ఉన్న స్పిల్ వే జలాశయం నుండి 6 గేట్లు ఎత్తి 38వేల500వందలు అదేవిధంగా ఆంధ్ర ప్రాంతంలో ఉన్న ప్రధాన జలాశయం నుండి 4500 క్యూసెక్కుల చొప్పున మొత్తం జోలా పుట్టు జలాశయాలనుండి 43 వేల క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న డుడుమ జలాశయాలకి నీటిని విడుదల చేస్తున్నారు. మంగళవారం ఉదయం నీటి స్థాయి తగ్గడంతో 20 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం నాటికి మరల జోలాపుట్టు జలాశయానికి నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో నీటి విడుదలను సాయంత్రానికి పెంచారు దీంతో ప్రస్తుతం జోలపుట్టు జలాశయాల నుండి 43 వేల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. కుండపోతగా వర్షాలు కురుస్తుండడంతో జలాశయ పరివాహక ప్రాంతాల్లో భారీగా గడ్డలు వాగులు పొంగి ప్రవహిస్తూ ఉండడంతో ఒక్కొక్కసారి వరద ప్రవాహం పెరుగుతూ తగ్గుతూ వస్తుంది. దీంతో అప్రమత్తమైన జలాశయ సిబ్బంది గంటకు నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు. నీటి ప్రవాహం పెరుగుదలను బట్టి నీటి విడుదలను పెంచనున్నట్లు జలాశయ అధికారులు సిబ్బంది తెలిపారు.

## అప్పుల భాదతో పాఠశాల ప్రిన్సిపాల్ ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త):

అప్పుల భాద తాళలేక ఓ పాఠశాల ప్రిన్సిపాల్ ఆత్మహత్య చేసుకొన్న ఘటన పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిదిలో మంగళవారం జరిగింది .. పోలీసుల సమాచారం మేరకు బూసా అప్పారావు(55) తన భార్య అరుణ జ్యోతితో కలిసి సాయిరాం కోలనీలో నివాసం ఉంటు న్నారు. ఈయన ఎస్‌విఎస్‌డి జ్యోతి పాఠశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్నారు. ఇద్దరు పిల్లలు విదేశాల్లో ఉన్నారు.. ఇదిలా ఉండగా అప్పారావుకు అధికంగా అప్పులు ఉండడంతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతూ ఉండేవి .. ఈ మేరకు భార్య ఫిర్యాదు మేరకు దిశా పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ కూడా నిర్వహించారు .. ఇదిలా ఉండగా అప్పారావు భార్య జ్యోతి మంగళవారం జిసిసి లే అవుట్‌లో ఉన్న వాళ్ళ చెల్లెల ఇంటికి వెళ్ళింది .. ఉదయం 11 గంటల సమయంలో అప్పారావు అక్కడికి వెళ్లి టెర్రస్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకొన్నాడు .. దీంతో అప్పారావు తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు .. అప్పటికే అతను మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు పిఎంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరపాలి

కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు

కసింకోట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:



మండలంలోని వినాయకుని నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహిం చాలని కసింకోట సీఐ అల్లుసోమనాయుడు పిలుపుని చ్చారు. సోమవారం రాత్రి మండలంలోని బంగారయ్య పేట ఉగ్గి పాలు బయ్యవరం గ్రామాలలో ప్రజలతో చైతన్య సమీక్షలు నిర్వహించారు. గణేష్ నిమజ్జనా కార్యక్రమాలలో యువత శాంతియుతంగా పండగ జరపాలని, గొడవలకు కొట్లాటలకు వెళ్ళకూడదని సూచించారు. ఎవరైనా పోలీస్ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులకు మండల ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేస్తారు. ఈయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ కాలువపై వంతెన రైతులకు మార్గం..!

మంత్రికి జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ వినతి

కొయ్యూరు ,సెప్టెంబర్10, ప్రభాతవార్త



మండలంలోని రాజేంద్రపాలెం దరి శనివారపుపాడు మధ్యగల కాలువపై వంతెన నిర్మించడం ద్వారా సుమారు 500 మంది రైతులకు, వారి కుటుంబాలకు మార్గం సుమగమ వుతుందని, వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ వినతినందించారు. మంగళవారం గూడెం కొత్త వీధి వచ్చిన మంత్రి సంధ్యారాణిని రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలంతోపాటు ఎంవివి ప్రసాద్ కలిసి ఈ మేరకు విన్నవించారు. శనివారపుపాడు రెవెన్యూ గ్రామంలో సుమారు 2వేల ఎకరాలకు పైగా పంట పొలాలు ఉన్నాయని, ఈ పొలాలకు వెళ్లాలంటే ఈ కాలువ దాటాల్సిందేనని, వర్షాకాలంలో కాలువ దాటలేక రైతులు ఇబ్బంది పడుతున్నారని మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు వివరించారు.

## విజయవాడ వరద భాదితులకు 7వ వార్డు ఆర్.పి ల విరాళం



స్థానిక కార్పొరేటర్ చేతుల మీదుగా సిఓకి చెక్ అందజేత

(విశాఖపట్నం – ప్రభాత వార్త):

విజయవాడ వరద భాదితులకు సహాయార్థం మేము సైతం అంటూ జివిఎంసి, 7వ వార్డు స్వయం సహాయక సంఘాల సభ్యులు ముందుకొచ్చి విరాళం అందజేశారు. మంగళవారం 7వ వార్డు కార్పొరేటర్ ,జివియంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ పిళ్ళా మంగమ్మ , టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ నిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకటరావు చేతుల మీదుగా .విజయవాడ వరద బాధితుల సహాయ నిమిత్తం రూ. 40 వేలును సీఎం రిలీఫ్ ఫండ్ కు చెక్కు రూపంలో సిఓ గకి అందజేశారు. 15 మంది ఆర్పీలు పాల్గొన్నారు.

## విశ్వ హిందు పరిషత్ దాడిని ఖండించండి

పాడేరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త:

ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ, హక్కులపై జాతీయ స్థాయిలో ఆదివాసీ ప్రజలను చైతన్య పరిస్తున్న ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్, రాష్ట్ర శాసన సభ ప్రధాన పక్ష నేత జితేంద్ర చౌదరి పై విశ్వ హిందు పరిషత్ (వి హెచ్ పి) భౌతిక దాడినిసి.పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస తీవ్రంగా ఖండించారు.

## గడ్డిబందలో తక్షణమే బీటీ రోడ్ నిర్మించాలి

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా మంచంగిపుట్ మండలంలో కించాయి పుట్టు పంచాయతీ చెందిన గడ్డిబంద గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రావెల్ రోడ్డు.ఇటీవల కురిసిన వర్షాలకు వరదలు ఎక్కువ రావటంతో పూర్తిగా రోడ్డు కొట్టుకుపో యిందని . రోడ్డు నిర్మించేటప్పుడు కాంట్రాక్టు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్డు పూర్తిగా కొట్టుకోపోయిందని ముంచంగిపుట్ మండల వైఎస్ ఎంపీపీ.పాటుబోయే సత్యానారాయణ. గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం. ఎం.శ్రీను కిలో నారాయణ కిలో రమూర్తి గడ్డిబంద గ్రామంలో రెండో రోజు పర్యటించారు పర్యటించి గ్రామస్థులతో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పీ.సత్యనారాయణ ఎం . ఎం.శ్రీను మాట్లాడుతూ గతంలో రోడ్ నిర్మించిన కాంట్రాక్టు నాసిరకంగా గ్రావెల్ వేశారని భూమి లోతుగా మెటల్ వేసి గ్రావెల్ తోపాటు నిరు వెయ్యకుండా పైపైనే పూత పూసి రోడ్డు వేసినట్టు చూపించారని.దీనివల్ల చిన్నపాటి వర్షానికే రోడ్డు కొట్టుకుపోయిందని దీనిపై రోడ్డు నిర్మించిన కాంట్రాక్టు పై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,రాములు పిఆర్ రోడ్ నుండి గడ్డిబంద వరకు బీటీ రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

## జీకేవీధిలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పర్యటన



గూడెంకొత్తవీధి సెప్టెంబర్ 10

ప్రభాతవార్త :

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడు తుందని, జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతిపదికన తాత్కాలికంగా పునరుద్ధరణ చర్యలు చేపడతామని, రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీశిసు శాఖామాత్యులు గుమ్మడి సంధ్యా రాణి హామీ ఇచ్చారు. గత కొంత కాలంగా కురుస్తున్న భారీ వర్షాలకు జీకేవీది మండలం చట్రపల్లి గ్రామంలో కొండ చరియలు విరిగిపడి కుమారి ఆనే మహిళా మృతి చెందడం మరో ముగ్గురు గాయపడి ఆసుపత్రి పాలవ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో ఆ గ్రామం వెళ్లి భాదితులను పరామర్శించడానికి బయలుదేరి ముందుగా లంబసింగి ఆతిది గృహం చేరుకున్న మంత్రివర్యులను జిల్లా కలెక్టర్ ఎవస్ దినేష్ కుమార్, ఎస్పి ఆమిత్ బర్ధర్, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్ మర్యాదపూర్వకంగా కలిసి వర్ష పరిస్థితులు, నష్టాలు వివరించారు. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, ఎస్పి ఆమిత్ బర్ధర్, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, ఎఎస్పి ధీరజ్, మాజీ మంత్రి కే. శ్రావణ్ కుమార్, మాజీ ఎంఎల్ఎ ఈశ్వరి, ఐటిడిఎ ఎపిఒ లు ఎం. వెంకటేశ్వర రావు, బి.ఎస్. ప్రభాకర్ రావు, గిరిజన సంక్షేమ ఇఇ డివిఆర్ఎం రాజు, డిడి కొండల రావు, జిల్లా వ్యవసాయ ఉద్యాన అధికారులు ఎస్బిఎస్. నంద్, రమేష్ కుమార్ రావు, హౌసింగ్ ఇఇ బి. బాబు, కాఫీ ఎడి అశోక్,జీకేవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు,డిటి కుమారస్వామి, ఆర్ఐ మహదేవ్, అన్ని శాఖల అధికారులు, మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తక్షణమే వరద బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలి

అరకులోయ, సెప్టెంబర్ 10, ప్రభాత వార్త :



పెదలబుడు పంచాయితీ గంజాయి గూడలో కొర్రా నాగేశ్వరరావుకు చెందిన ఇళ్లు గోడకూలిపోయి కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే వరద బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు తాంగుల హరి, కె మగ్గన్న లతో కలిసి గంజాయిగూడ గ్రామంలో పర్యటించి, బాధితులకు పరామర్శించి కూలిపోయిన ఇల్లును పరిశీలించారు.వాయుగుండంతో కురుస్తున్న భారీ వర్షాలకు అరకులోయ మండలం, పెదలబుడు పంచాయితీ, గంజాయిగూడ గ్రామ నివాసి కొర్రా నాగేశ్వరరావు ఇల్లు కూలిపోయిందన్నారు. గ్రామ పెద్దలు మధు,జానీ,దావీదు బాధితురాలు సీతమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## తోట నగేష్‌ను అభినందించిన “బోడపాటి ,ఇందుకూరి”

(నక్కపల్లి, ప్రభాతవార్త):



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాజధాని ఢిల్లీలో అవార్డు అందుకున్న మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ జనసేన పార్టీ రాష్ట్ర నేత తోట నగేష్‌ను మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు, ప్రముఖ యువ నాయకులు ఇందుకూరి రవిరాజు, సుధా రాజు ఘనంగా సత్కరించారు. వారితో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్, టిడిపి జిల్లా యూత్ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి ,జనసేన పార్టీ నాయకులు ఆకేటి గోవిందరావు, కురం దాసు అప్పలరాజు, పిక్కి స్వామి, పాము గణేశ్వరరావు ,గుంటపల్లి నాగేశ్వరరావు, ఎలమంచిలి చంద్రరావు ఉన్నారు.

## నేరాలను చాకచక్యంగా ఛేదించారు

– 112 కేసుల్లో 89 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు

– 80 మంది నేరస్తులు అరెస్ట్

– రూ.22,37,600 చోరీ సొత్తును స్వాధీనం

– చాట్‌బాట్ / సీఈఆర్‌ల ద్వారా 255 సెల్ ఫోన్లను రికవరీ

– ఆగస్టు రికవరీ మేళా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ బాగ్చి

(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త):




విశాఖ నగరంలో గత జులై లో నమోదైన డెకాయిటీ ,దోపిడీ ,ఇళ్ల చోరీలు ,స్నాచింగ్స్ ,వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.. మంగళవారం ఉదయం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు .. ఈ ఏడాది ఆగస్టులో నగరంలో మొత్తం 112 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 80 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ. 22,37,600 లు విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేదించిన 89 కేసుల్లో 54 కేసులు జులై లో నమోదు కాగా మిలిన 10 కేసులు రోబరివిగా పేర్కొన్నారు.. వీటిలో 2 పగటిపూట ఇళ్ల చోరీలు , 28 రాత్రి ఇళ్ల చోరీలు, 4 స్నాచింగ్‌లు, 16 మోటార్ సైకిల్ దొంగతనాలు ,4 ఆటో దొంగతనం కేసులు ,25 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా ఆగస్టు నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 554 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 233 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు.. అలాగే .చాట్‌బాట్ / సీఈఆర్ ల ద్వారా దొంగిలించబడిన , కోల్పోయిన మొబైల్స్ ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.38. 25 లక్షలు విలువజేసే 255 సెల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరీ రూ.4. 81 కోట్లు విలువజేసే 3207 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్టు తెలిపారు.

## అవ్యాన్ రియల్టర్స్ ఎల్.ఎల్.పి సంస్థ అనధికార ప్రహరీ గోడ నిర్మాణం తొలగింపు

జీవీఎంసీ అసిస్టెంట్ సిటీ ప్లానర్ డి.శ్రీనివాసరావు

(విశాఖపట్నం – ప్రభాత వార్త):



ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు అవ్యాన్ రియల్టర్స్ ఎల్.ఎల్.పి సంస్థ రైన్ ఫోర్స్ మెంట్ కాంక్రీట్ తో నిర్మించిన అనధికార ప్రహరీ గోడ నిర్మాణాన్ని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 4న తొలగించడమైనదని మంగళవారం జోన్–1 అసిస్టెంట్ సిటీ ప్లానర్ డి.శ్రీనివాసరావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్–1 పరిధిలోగల ఎస్.ఓ.ఎస్ విలేజ్ జంక్షన్, స్మశాన వాటిక వద్ద బీచ్ ను ఆనుకొని అవ్యాన్ రియల్టర్స్ ఎల్.ఎల్.పి సంస్థ అనధికారికంగా నిర్మించిన ప్రహరీ గోడను జీవీఎంసీ అధికారులు తొలగించారు.సి ఆర్ జెడ్ పరిధిలో ఏపీ సి.జెడ్.ఎమ్.ఎ అనుమతి లేకుండా అనధికార ఆర్.సి.సి ప్రహరీ గోడను బీచ్ ను ఆనుకొని అవ్యాన్ రియల్టర్స్ ఎల్.ఎల్.పి సంస్థ నిర్మించిందని, ఆ నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగం సెప్టెంబర్ 4వ తేదీనే తొలగించి హైకోర్టుకు నివేదిస్తున్నామన్నారు. తదుపరి హైకోర్డులో విచారణ అనంతరం హైకోర్టు తీర్పు ప్రకారము కమిషనర్ వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ సిటీ ప్లానర్ తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలి



విద్యాశాఖ రీజినల్ డైరెక్టర్ విజయభాస్కర్

కసింకోట, సెప్టెంబరు 10, ప్రభాత వార్త:

పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం గా అమలు చేయాలని విద్యాశాఖ రీజనల్ డైరెక్టర్ డి విజయభాస్కర్ చెప్పారు. కసింకోటలో గల సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఈఓ 1, ప్రభుత్వ యాజమాన్యం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విజయభాస్కర్ మాట్లాడుతూ కమిషనర్ స్థాయి అధికారులు పాఠశాలలను సందర్శించినప్పుడు మండలానికి, జిల్లా కి సంబంధించిన పాఠశాలల వివరాలను అధికారులకు చూపించాలన్నారు. ఉపాధ్యాయుల పని సర్దుబాటుకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ రకమైన వత్తులకు లోనూ కాకుండా ఏ సర్ ప్లస్ ఉపాధ్యాయులను అయితే డిపి సీట్ పాఠశాలకు ట్యాగ్ చేశారో వారందరూ కచ్చితంగా కేటాయించిన పాఠశాలలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఉపాధ్యాయుల హాజరు పాఠశాలల కమిషనర్ కు బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలల కాంప్లెక్స్ కేంద్రాల పునర్వ్యస్తీకరణ కమిషనర్ పాఠశాల విద్యాశాఖ వారు జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా చేయాలని కాంప్లెక్స్ కేంద్రానికి పాఠశాలలకు 10 కిలోమీటర్ల దూరం కంటే దిక్కు లేకుండా గూగుల్ మ్యాప్స్ ద్వారా మాత్రమే చేయాలని సూచించారు. మండలానికి నాలుగు నుంచి ఐదు కాంప్లెక్స్ కేంద్రాలు మాత్రమే ఉండేలా పునర్వ్యవస్థీకరణ చేయాలన్నారు. ఈ ప్రక్రియ జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శులు మాత్రమే చేయాలని చెప్పారు. అనకాపల్లి జిల్లా డీఈవో ఎం. వెంకట లక్ష్మమ్మ, డిప్యూటీ డీఈవో అప్పారావు, కసింకోట ఎంఈఓ 1 వెంకట సురేష్, ఏంయుటు కేసును మూర్తి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## జివిఎంసి 4వ జోన్‌లో వేలంపాట నిర్వహణ

(విశాఖపట్నం – ప్రభాత వార్త):

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ పరిధిలో డైక్స్ ట్యాంక్, జగదాంబ, పాత బస్ స్టాండ్ ఫేజ్–2, పద్మనగర్, సూర్యాబాగ్ జడ్జికోర్డు ఎదురుగా వున్న వాణిజ్య సముదాయాలలోని పలు దుఖాణాలకు, అంబేద్కర్ కళ్యాణ మండపం, రామకృష్ణా రైతు బజార్, రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్లు ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని ఇన్ చార్జ్ జోనల్ కమిషనర్ మరియు కార్యనిర్వహక ఇంజినీరు బి.హెచ్.సంతోషి కుమారి పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు.పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుఖాణాలకు, కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్తకిచ్చుటకు గాను తేది 25–09–2024 న (బుధవారం) ఉ.గం.11.00 లకు జీవీఎంసీ 4వ జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడునని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని ఇన్ చార్జ్ జోనల్ కమిషనర్ తెలిపారు.మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆమె తెలిపారు.

## దీపారాధనలో మహిళలు

పాడేరు,సెప్టెంబర్10, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా పాడేరు మెయిన్ రోడ్ లోగల మసీద్ ఎదురుగా ఉన్న శ్రీ మణికంఠ వినాయకుడు మండపం దగ్గర దీపారాధన కార్యక్రమం మంగళవారం మహిళలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 50 మంది మహిళలు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి ప్రచార రధాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



విజయనగరం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి : ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానానికి చెందిన నూతన ప్రచార రధాన్ని మంగళవారం అమ్మవారి ఆలయం వద్ద విజయ నగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు ప్రారంభించారు. ముందుగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాసనసభ్యురాలు అదితి గజపతిరాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడి తల్లి అమ్మవారికి పండుగ విశిష్టతను తెలుపుతూ ప్రచారం చేసేందుకు నూతన రధాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరయ్యే పైడితలి అమ్మవారికి పండుగను 2017లో తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించినట్లు చెప్పారుప అదేవిధంగా విజయనగరం ఉత్సవాలను కూడా ప్రభుత్వం నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం అమ్మవారి ఆలయం అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఎ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 85 జీవోకి వ్యతిరేకంగా దశలవారీ ఆందోళన



మక్కువ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : జి.వో 85 ద్వారా తమ మూడేళ్ళ సర్వీసు అర్థం లేకుండా పోయిందని ఇలా ఆకస్మాత్తుగా జివోను మార్చడం అన్యాయమని, తమ వృత్తి ప్రగతికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని వైద్యులు అన్నారు. గత రెండు నెలలుగా జి.వో 85 రద్దు చేయమని అన్ని అధికారులకు, ఎమ్మెల్యే ఆర్జీలు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి సమాధానం రాలేదని వైద్యులు నిరాశ వ్యక్తం చేశారు. కరోనా సమయంలో మా జీవితాలను ప్రమాదంలో పెట్టి సేవలు అందించినప్పటికీ, ఇప్పుటు జి.వో 85ద్వారా పిజి అవకాశాలు తగ్గించడం అన్యాయమని ఇది ముఖ్యంగా గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో సేవలను ప్రభావితం చేస్తుంద న్నారు. మంగళవారం డాక్టర్ కిరణ్‌కుమార్, నిఖిల, హరికృష్ణ, నల్ల బ్యాడ్జిలను ధరించి వైద్య సేవలు అందించారు. నేడు, రేపు నల్లబ్యాడ్జీలను ధరిస్తూ సేవలు కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించినప్పుడు ప్రాథమిక ఆరోగ్య సేవలను అత్యవసర సర్వీసులను మినహాయించి మిగతా సేవలను నిలిపివేస్తామని వైద్యులు తెలిపారు.

## సచివాలయాల్లో సేవలు మరింత మెరుగుపరచండి



గజపతినగరం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రస్తుతం అందిస్తున్న సేవలను మరింత మెరుగైన రీతిలో ప్రజలకు అందించాలని గ్రామ, వార్డు సచివాల యాల జిల్లా ప్రత్యేక అధికారి నిర్మలాదేవి ఆదేశించారు. మంగళ వారం ఆమె మండలంలోని తుమ్మికాపల్లి, లోగిశ, సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె సచివాలంలో అందిస్తున్న సేవలను సమీక్షించారు. సచివాలయాల ద్వారా అందించాల్సిన సేవల చాలా ఉన్నాయని, వాటి సంఖ్యను పెంచాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం ఆమె ఈ కార్యాలయాల్లో రికార్డులను, రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంపిడివో కె.కిశోర్‌కుమార్ కూడా పాల్గొన్నారు.

## పార్టీ నాయకులను పరామర్శించిన మాజీ డిసిఎం



సాలూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం డాక్టర్ల సలహా మేరకు సాలూరు పట్టణంలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైసిపి నాయకులు మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పరామర్శించారు. మంగళవారం ఆయన వారి వద్దకు వెళ్ళి జరజాపు శ్రీను అలాగే న్యాయవాది రేగు మహేష్‌ని ఇంకా మరికొంతమంది వైసిపి కార్యకర్తలని పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయడు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గిరి రఘు, గొర్లె వెంకటరమణ, హరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



నెల్లిమర్ల, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : నగరపంచాయితీ పరిధిలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ఎఇ పిచ్చయ్యకు నగరపంచాయితీ ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని సూచించారు. నగర పంచాయి తీలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ఎఇతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఛైర్‌పర్సన్ సరోజినితో పాటు కమీషనర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు తదతరులు పాల్గొన్నారు. ప్రధానంగా సిమెంటు, ఐరన్ స్థంభాల మార్పుతో పాటు విద్యుత్ సరఫరాలో లోఓల్టేజి సమస్యను పరిష్కరించాలని ఎఇకి సూచించారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే అవసరమైన ట్రాన్స్‌ఫారంల మార్పునకు కూడా చర్యలు చేపట్టాలని అన్నారు.

## వినాయక నిమజ్జనంలో అపశృతి జరగరాదు



బొబ్బిలి, సెప్టెంబర్10, ప్రభాతవార్త : బొబ్బిలిలో వినాయక విగ్రహాలు నిమజ్జం చేయు టప్పుటు తగు జాగ్రత్తలు తీసుకొవాలని తాహశీల్దార్ శ్రీను అదికార్లుకు ఆదేశించారు. ప్రతీ మండపం యజమాని తప్ప కనిబందనలు పాటించాలని అన్నారు. లేని పక్షంలో ఆకమిటీపై చర్యలుతీసు కోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ కటకం సతీస్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ ఎల్ రామలక్ష్మి, ఎంపిడిఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి మునిగిన పంటను పరిశీలించిన కర్రోతు



భోగాపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండలంలో లింగాలవలస, కొత్తచెరువు గ్రామాలను నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, మండల వ్యవసాయాధికారి వి.హరికృష్ణ పంటలను పరిశీలించారు. మొన్న కురిసిన వర్షాలకు 40 ఎకరాలు వరి పంట నీటి మునిగిందని వ్యవ సాయ అధికారి తెలిపారు. కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ వెంటనే మొదులు కప్పివేసి పొలాల్లో నీరంతా బయటకు పోయే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా దానిని అడ్డుకట్ట వేసేందుకు అధికారులు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు, రైతులు పాల్గొన్నారు.

## వినాయకుడుని దర్శించుకున్న మంత్రి కొండపల్లి



గజపతినగరం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : గజపతినగరం బూర్లె వీధిలో కొలువు దీరిన వినాయకుని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళ వారం సాయంత్రం దర్శించుకున్నారు. మంగళవారం సాయంత్రం దత్తిరాజేరు మండలంలోని గడసాం గ్రామంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తిరిగి ప్రయాణంలో స్థానిక బూర్లె వీధి యూత్ కోరిక మేరకు వినాయకుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎంపిపి మక్కువ శ్రీదర్, జి.గోవింద, కొండపల్లి బాస్కరరావు, గేదెల ఈశ్వరరావు, రాంబార్కి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి విరాళాలు వెల్లువ



బొబ్బిలి, సెప్టెంబర్10, ప్రభాతవార్త : ఇటీవల విజయవాడ వరద భాదితులకోసం సిఎం సహాయ నిధికి విళాలాలు వెల్లువ. మంగళవారం బొబ్బిలి సిఎం చంద్రబాబునాయుడు పిలుపు మేరకు మున్సిపల్ కౌన్సిలర్ గెంబలి శ్రీనివసారావు, 50 వేల రూపాయులు శ్రీరామ చంద్ర హాస్పాటల్ డాక్టర్‌గుల్ల రామనరేష్ బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వి ఎస్‌కెకె రంగారావుకు వారు చెక్కులు అందజేసారు. వీరే కాకుండా వరదబ ఆదితులు సహాయార్ధం ముందుకు వచ్చి తనకు తోచిన సొమ్మఅందజేసి తమ ఉధారతను చాటుకొంటున్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే



చీపురుపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంక ట్రావు కోరారు. ఆదివారం సాయంత్రం చీపురుపల్లి మండలంలోని వర్షాలు కారణంగా ముంపునకు గురైన గ్రామాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రత్యేకించి మండలంలోని గొల్లలములగాం, సంకుపాలెం తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన జరిపారు. అనంతరం చీపురుపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్పా బయటకు రాకూడదని, ప్రయాణాలు కూడా వాయిదా వేసుకోవాలని సూచించారు. జనజీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విజయవాడలో వరద బాధితులకు చంద్రన్న అండగా నిలిచారన్నారు. మన ప్రాంతంలో కూడా ఎవరికి నష్టం జరిగిన ప్రభుత్వం ఆదుకోవడానికి ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ విప్ గద్దేబాబూరావు, తెలుగుదేశం నాయకులు కె.త్రిమూర్తుల రాజు, రౌతు కామునాయుడు, టౌన్ పార్టీ అద్యక్షుడు గవిడి నాగరాజు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విసిన గిరి శ్రీనివాసరావు, తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ బీసీ సెల్ అద్యక్షుడు ముల్లు రమణ, మాజీ ఆర్‌ఇసిఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, గొల్లల ములగాం తెలుగుదేశంపార్టీ అద్యక్షుడు గడే సన్యాసప్పలనాయుడు, హారతి సాహూ, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలోకి దిగిన పిహెచ్‌సి వైద్యులు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : పిజి వైద్య విద్యలో ఇన్ సర్వీసు కోటా కుదిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జివో 85కు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మండలంలోని కొట్టాం పిహెచ్‌సి వైద్యుడు సమ్మెలోకి దిగారు. గత రెండు నెలలుగా జి.వో 85ను రద్దు చేయాలని అధికారులకు ఎమ్మెల్యేలకు ఆర్జీలు సమర్పించినప్పటికీ పట్టించుకోకపోవడం అలాగే కోవిడ్ సమయంలో జీవితాలను ఫణంగా పెట్టి వైద్య సేవలు అందించినా జి.వో 85ను తీసుకురావడంతో వైద్యులు సమ్మెను ప్రారంభించారు. మంగళవారం నల్లబ్యాడ్జీలతో నిరసనలు 11,12 తేదీల్లో వైద్య సేవలకు ఆంటకం లేకుండా నిరసనలు కొనసాగింపు, 13న అత్యవసర సేవలు మినహా అన్ని సేవలు నిలిపివేయడం, 15న చలో విజయవాడ, 16న నిరవదిక నిరాహారదీక్షలు నిర్వహించనున్నారు. ఈ సమ్మె కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు, డాక్టర్ హారిక, లావణ్య పాల్గొన్నారు.

## వర్షాలతో రైతు బ్రతుకు ఛిద్రం

### నేలకొరిగిన మొక్కజొన్న.. నీట మునిగిన వరికంకులు



గరివిడి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : తుఫాన్ ప్రభావంతో రైతు బ్రతుకు ఛిద్రమయింది. కళ్లెదుటే చేతికందే పంట సర్వ నాశనమయింద. రెక్కలు ముక్కలు చేసుకుని పండించే పంట తుపాన్‌లో కొట్టుకుపోవడంతో రైతన్న కంట కన్నీరు లొలుకుతోంది. ఇంటిల్లి పాది శ్రమించి పండించిన పంట ఒక్కసారిగా నీట మునగడంతో అన్నదాత ఆవేదన చెందుతున్నారు. వరికంకులు నీట మునగడం, మొక్క జొన్న నేలకొరగడం , ఇతర పంటలు సర్వనాశనం అవడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయామని ఆందోళన చెందుతున్నారు రేయింబవళ్లు చెమటోడ్చి పండించిన పంట నేల పాలవడంతో ఆకాశం వంక బేల చూపులు చూస్తూ అన్నదాతలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రకృతి కన్నెర్రతో రైతు బతుకు దయనీయంగా మారిన నేపద్యంలో ప్రభుత్వం ఆదోకోవాల్సిన ఆవశ్యం ఎంతైనా ఉంది. మండలంలో అన్ని పంచాయితీల్లోనూ వరుణుడు ప్రతాపంతో రైతులు నష్టానికి గురయ్యారు. అధికారులు క్షేత్ర స్తాయిలో అంచనాలు వేసి రైతుకి సాయం అందించి ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

## నేటి నుంచి పిహెచ్‌సి వైద్యుల ఆందోళన



కురుపాం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : పీజీ వైద్య విద్య ప్రదేశాల్లో సీట్ల కేటాయింపు శాతాన్ని తగ్గించడాన్ని నిరసిస్తూ మంగళవారం నుంచి దళవారీగా ఆందోళన పలు ప్రారంభించ బోతున్నట్లు రాష్ట్ర ప్రాథమిక ఆరోగ కేంద్రాల వైద్యుల సంఘం వెల్లడించింది. కురుపాం మండలం లోని మొండెంఖల్ ప్రాథమిక ఆరగ్యో కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రజ్ఞ మంగళవారం మాట్లాడుతూ జి.వో 85 ద్వారా తమ మూడేళ్ళ సర్వీసుకు అర్థం లేకుండా పోయిందని, పీజీలో చదివే అవకాశాలు తగ్గించడం వల్ల తీవ్రంగా నష్టపోతామని ఆమె అన్నారు. గడచిన రెండు నెలల నుంచి ప్రభుత్వానికి వివిధ రూపాల్లో విజ్ఞప్తులు చేసినా పరిగణలోకి తీసుకోలేదని తెలిపారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరువుతున్నామన్నారు. 11,12 తేదీల్లో విధుల్లో కొనసాగుతూనే నిరసన తెలిజేస్తామని 13న అత్యవసర కేసులకు మాత్రమే హాజరవుతామని తెలిపారు. స్టాట్ యూనియన్ పిలుపు మేరకు 15 చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, 16 నుంచి జి.వో 85 రద్దు వరకు నిరవధిక నిరాహారదీక్షకు కొనసాగిస్తామని ఆమె తెలిపారు.

## వరద బాధితులకు సహాయార్ధం ఆర్ధిక సాయం



బాడంగి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : ఎమ్మెల్యే సుజయ్‌కృష్ణరంగారావు పిలుపు మేరకు వరద బాధితులకు సహాయార్థం ఎంపిటిసి పాలవలస గౌరు రాష్ట్ర టీడీపీ ఎస్.టి సెల్ జనరల్ సెక్రటరీ వరద బాధితుల సహాయార్థం పది వేలు ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా ఎపి ఎరుకుల సేవా సంఘం తరపున కూడా పాలవలస గౌరు సంగం వారికి వరద బాధితులు సహాయార్థం ఆర్థిక సాయం అందించడం జరిగింది.

## ప్రతి ఒక్క విద్యార్ధి వ్యాధి నిరోదక శక్తిని పెంచుకోవాలి




మెరకముడిదాం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ బరువు తగిన మోతాదులో ఉండి వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే ప్రతి ఒక్క విద్యార్థి పరి శుభ్రతతో పాటు అన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవా లని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర చిట్టి ప్రశాంతి అన్నారు. మంగళవారం కొత్తకర్ర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రక్తపరీక్షలతో పాటు బరువు, ఎత్తు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు చేతులు శుభ్రం చేసే పద్దతులను ప్రదర్శనలో రూపంలో తెలియపరిచారు. ఆకుకూరలు పప్పుదినుసులు, గుడ్లు, కూరగాయాలతో కూడిన ఆహారం తీసుకోవడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించి నాడు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని విద్యార్థులకి తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం కోట్ల రామలక్ష్మి, ఉపాధ్యాయులు టి.వి.వి. ఎల్.నరసింహం, పల్లేడ రమేష్, విజినిగిరి శంకర్ పాల్గొన్నారు.

## బాలింతలు, గర్భిణీలకు పోషకాహారంపై అవగాహన



వేపాడ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండలంలోని నీలకంఠరాజపురం అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. మహిళా, శిశు సంక్షేమశాఖ సెప్టెంబర్ నెలను పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా నీలకంఠరాజపురం క్లస్టర్ పరిధిలో ఫుడ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ భాగ్యవతి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలను, ఆకు కూరలు తీసుకోవానలి సూచించారు. బాలమృతంతో బిస్కెట్లు, కేకులు, చోడిపిండితో జున్న తదితర పదార్థాలను ప్రదర్శనలో ఉంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎం.నాగమణి, జె.రమాబాయి, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల వద్దకు పిల్లలు వెళితే ప్రమాదం : తహశీల్దార్



లక్కవరపుకోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండలంలో గల కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు చెరువుల్లో నీరు చేరి నిండిపోయాయని ఈ సమయంలో పిల్లలు చెరువు పక్కన ఆడటానికి ఈతకు వినాయక విగ్రహ నిమజ్జనానికి వెళితే లోతు ఎక్కువ ఉండటం వల్ల మునిగిపోయే ప్రమాదం ఉందని కాబట్టి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎల్కోట మండల తహశీల్దార్ ప్రసాదరావు సూచించారు. ముఖ్యంగా ఎక్కువ శాతం పిల్లలు నిమజ్జనానికి వెళతారు కాబట్టి జాగ్రత్తగా గమనించాలన్నారు. ఈ విషయంపై విఆర్ఒల ద్వారా గ్రామాలలో దండోరా వేయించనున్నట్లు ఆయన తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## వరద బాధితుల సహాయార్ధం విరాళాలు అందజేత



విజయనగరం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త ప్రతినిధి : విజయవాడలోని వరదబాదితులను ఆదుకు నేందుకు సహయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని పలువురు స్పందించి విరాళాలు ఇస్తున్నారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంకు చెందిన 30 మంది రెగ్యులర్ ఉద్యోగులు తమ ఒక రోజు జీతాన్ని ముఖ్యమంత్రి సహయనిధికి విరాళంగా అందజేశారు. ఈమేరకు రూ.1,45,730 మొత్తానికి సంబందించిన చెక్కును జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌కు మంగళవారం అందజేశారు. విజయ నగరం పట్టణానికి చెందిన కిలపర్తి అప్పారావు సిఎం సహయనిధికి విరాళంగా ఇస్తున్న రూ.25 వేలు మొత్తానికి సంబందించిన చెక్కును, పున్నయ్యచెట్టియార్ విరాళంగా ఇస్తున్న రూ.పది వేలు మొత్తానికి చెందిన చెక్కును ఎమ్మెల్యే అదితిగజపతిరాజు మంగళవారం జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌కు అందజేశారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా బ్రిడ్జి నిర్మిస్తాం : మంత్రి



దత్తిరాజేరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : దత్తిరాజేరు గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బ్రిడ్డి పనులు సరిగ్గా చేపట్టకపోవడంతో వర్షాలకు పక్క డైవర్షన్ రోడ్డును తుఫాన్ ప్రబావంతో వర్షానికి గండి కొట్టడంతో పది ఎకరాల వరి పంట నష్టం వాట్లిందని రాష్ట్ర సూక్ష్మ చిన్న, మధ్య తరహ మంత్రి కొండ పల్లి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గడసాం, పొరలి గ్రామాల మధ్య బ్రిడ్డి పనుల్లో భాగంగా డైవర్ట్ రోడ్డు వర్షానికి గండి పడిన రోడ్డును మంగళవారం పరిశీలించారు. గతంలో బ్రిడ్డి నిర్మాణం వేడల్పు చేయమని గ్రామ నాయకులు రైతులు కోరినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. ఇప్పుడు ఎటువంటి నష్టం కలగకుండా ఆర్‌అండ్‌బి ఇరిగేషన్ అధికారులు చొరవ తీసుకుని ఎంపిడివో ద్వారా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసి ఏప్రోచ్ తీసుకొచ్చి భవిష్యత్‌లో రైతులకు ఇబ్బందులు లేకుండా బ్రిడ్డి నిర్మించాని అదికారులకు మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఈఈ రాధాకృష్ణ, ఎంపిడివో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అలజడులు, అల్లర్లు లేకుండా చూడండి : సిఐ



రామభద్రపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : గ్రామాల్లో వినాయక నిమజ్జనం సందర్భంగా అలజడులు జరిగే అవకాశాలుంటాయని, ముందు గానే సచివాలయం మహిళా పోలీసులు సిబ్బంది సహకారంతో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అల్లర్లు చేసే వారిని గుర్తించి హెచ్చరికలు చేయాలని బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు సచివాలయం మహిళా పోలీసులకు సూచనలు చేశారు. మంగళవారం ఉదయం స్థానిక పోలీస్టేషన్లో ఆయన ఎంపిఎస్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రాజకీయ నాయకుల ప్రమేయం ఎంతో కొంత ఉంటుందని వినాయక నిమజ్జనం సందర్భంగా వారిని ముందుగానే అలజడులు లేకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సచివాలయ మహిళా పోలీసులు, ఎస్ఐ వై.ప్రసాద్, ఎ.ఎస్.ఐ ఆర్.అప్పారావు, సిబ్బంది నాగార్జున పాల్గొన్నారు.

## అన్ని పంటలకి ఇకెవైసీ తప్పనిసరి : వ్యవసాయాధికారి



పాచిపెంట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : రైతులు పండించిన అన్ని పంటలను ఈ నెల 15వ తేదీలోగా ఈ పంటలో నమోదు చేసి ఈకెవైసి పూర్తి చేయాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతి రావు అన్నారు. గురువు నాయుడుపేట, సరయవలస రైతు సేవా కేంద్రాల పరిధిలో పంటల నమోదు, ఈకెవైసి కార్యక్రమాన్ని పరిశీలిస్తూ త్వరితగ తిన పూర్తి చేయాలని గ్రామ వ్యవసాయకులను ఆదేశించారు. రైతులు కూడా విధిగా రైతు సేవ కేంద్రాలలో సంప్రదించి తమ పంటల నమోదు సరిగా ఉన్నది లేనిది తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. పొర పాట్లు దొర్లితే ఇప్పుడే సరిదిద్దుకునే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయ కులు గణేష్, సాయి గణేష్, ప్రకృతిసేద్య సిఆర్పీ సూర్యారావు, ఐసిఆర్‌పి సుంకరమ్మ రైతులు పాల్గొన్నారు.

## చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకోండి



బొబ్బిలి, సెప్టెంబర్10, ప్రభాతవార్త : అక్రమార్కులకు అడ్డాగా మారిన బొబ్బిలిలో బొబ్బిలి సిబియం పాఠశాల వ్యవహారం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహా రిస్తున్నారు. ఎంతో చరిత్ర్యామ్మకంగా బొబ్బిలి నడిబొడ్డున ఉన్న సిబిఎం పాఠశాల స్థలాలు అన్యాక్రాంతం అవవ్వడం చూస్తే అధికార్లు ప్రజా త్రినిధులు చేతులు ఎత్తేసే వైయనం స్పష్టంగా కనిపిస్తుందని, దీనిపై పెద్దలు కూడా నోరు విప్పకపోవడంపై కోట్ల రూపాయులు విలువ చేసే స్థలంపై కనీస భాద్యత లేకుండా చూస్తేన్నారని పలు ఆరోపనులు వెల్లువెత్తున్నాయి. అయన నేడు తాహశీల్దార్ ఎం.శ్రీను, ఆర్.కళ్యాన చక్రవర్తి పాఠశాల ప్రధానోపాద్యాయులను వివరాలు తెలుసుకొంటున్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



శృంగవరపుకోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ అమ్మపాలెం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త సింబోని చిన్నా కుటుంబాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పరామర్శించారు. చిన్నా తల్లి సింబోని పొట్టెమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఆమె మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కడుబండి గ్రామానికి చేరుకుని చిన్నా కుటుంబాన్ని పరామర్శించి అనంతరం చిన్నా తల్లి పొట్టెమ్మ తల్లి ఫొటో వద పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, బొడ్డవర సర్పంచ్ దేవాపురపు మీనా, పోతనాపల్లి సర్పంచ్ వెంకటరావు, వైసిపి నాయకులు తిరుమలరాజు సాంబరాజు, దేవాపురపు సన్యాసిదేముడు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవి, టిబిపై అవగాహణ ర్యాలీ



బలిజిపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండలంలో హెచ్‌ఐవి, టిబిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో హెచ్‌ఐవి ఎలా వస్తుందో టిబి ఎలా వ్యాప్తి చెందుతుందో కరపత్రాలను విడుదల చేశారు. ఈ ర్యాలీలో సర్పంచ్ పాపారావు, చైల్డ్ పొండర్ ఎస్.సోమేశ్వరరావు, పి.ఉమహేశ్వర రావు, సిహెచఒ సత్యవతి, ఆశలు, ఎడబ్ల్యు డబ్ల్యు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు జెడ్పీటీసీ చర్యలు



చీపురుపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండలంలోని శ్రీకాకుళం రోడ్డులో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాన్ని గుర్తించి రోడ్డుకు ఇరువైపులా పేరకుపోయిన మొక్కలను తొలగించి ప్రమాదాల నివారణకు జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, శ్రీనివాస్‌నాయుడు దంపతులు తీసుకున్న చర్యలకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం రోడ్డులో నిత్యం ఏదో ఒక ప్రమాదం చోటు చేసుకుంటూనే ఉండటంతో ఈ విషయం జడ్పీటీసీ దృష్టికి వెళ్ళడంతో వెంటనే స్పందించి తన సొంత నిధులతో జెసిబి ఏర్పాటు చేసి రోడ్డుకి ఇరువైపులా ఉన్న పొదలు, మొక్కలు తొలగించే కార్యక్రమం చేపట్టారు. జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు పర్యవేక్షణలో రోడ్డుకు ఇరువైపులా తుప్పలు తొలగించారు. ఈ సందర్భంగా వలిరెడ్డి మాట్లాడుతూ సమస్య తీవ్రతగా ఉందని తన దృష్టికి వచ్చిందని ఆర్‌అండ్‌బి నిధులు ఇంత తొందరలో మంజూరయ్యే అవకాశం లేదు కాబట్టి ప్రజల కోసం సొంతబడ్డులతో పని చేస్తున్నామని వలిరెడ్డి తెలిపారు.

# కూరాకుల వీధిలో ఘనంగా లక్షపత్రి పూజ



వీరఘట్టం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
మండల కేంద్రం వీరఘట్టంలోని కూరాకులవీధిలో వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ సేవా సంఘం నేతృత్వంలో కూరాకులవీధి కుల పెద్ద, టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో లక్ష పత్రి పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజలలో 108 మంది దంపతులు పాల్గొనగా, 21 మంది వేద పండితుల మంత్రోపాన్యాసాలతో ప్రత్యేక పూజలను వీరఘట్టం మారు మ్రోగేటట్టు అత్యంత వైభవంగా నిర్వహించారు. కూరాకులవీధిలో గత 80 సంవత్సరాల నుంచి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం, అంతేకాకుండా మట్టితోనే 11 అడుగుల వినాయకుని విగ్రహాన్ని తయారు చేసి నెలకొల్పి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి ఏడాది వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని లక్షపత్రి పూజలు నిర్వహించడం జరుగుతుంది. అయితే భారీ ఎత్తున పత్రిని సేకరించేందుకు 150మంది వ్యక్తులు, ఐదు రోజుల పాటు అడవుల్లో తిరిగి పత్రిని సేకరించి పూజలు నిర్వహించడం గొప్ప విశేషమే మరి. భక్తులకు శ్రమ లేకుండా అవసరమయ్యే పత్రిని వీరు అందజేస్తుంటారు. అందుకే ఇక్కడ లక్ష పత్రి పూజలలో పాల్గొనేందుకు భక్తులు ఎగబడుతుంటారు. ఏది ఏమైనా ఆధ్యాత్మిక చింతనకు కేరాఫ్‌గా కూరాకుల వీధి నిలుస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం



కంచిలి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
కంచిలి మండలం కర్తలి గ్రామంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామం నుంచి చెరువు వరకు వినాయకున్ని ఊరేగిస్తూ యువత నృత్యాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిపోయిన ఇంటి గోడను

# పరిశీలించిన నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి



పాతపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మెళియాపుట్టి మండలం జగన్నాథపురం పంచాయతీకి చెందిన గంగ రాజపురంలో టీడీపీ కార్యకర్త సంతోష్ బిస్వల్ ఇంటి గోడ కూలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ డాక్టర్ సలాన శరత్‌కుమార్ గ్రామంలో పర్యటించి కూలిన ఇంటి గోడను పరిశీలించారు. మట్టి గోడలు అయినందున మూడు, నాలుగు రోజులు కుండపోత వర్షానికి గోడ కరిగి కూలిందని గ్రహించి వెంటనే స్థానిక తహశీల్దార్‌కు ఫోన్ ద్వారా సంప్రదించి ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం ద్వారా ఒక ఇల్లు మంజూరు చేయమని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నక్క వెంకటరమణ, జిల్లా కార్యదర్శి సలాన రాఘవరావు, ఎన్‌డిఎ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గ్యాస్ డెలివరీ ఇచ్చే వరకు ఓటీపీ ఉంచండి



ఆముదాలవలస, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
ఆముదాలవలసలో గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్యాస్ డెలివరీ చేసే సిబ్బంది మంగళవారం తెలిపారు. గ్యాస్ బుక్ చేసేటప్పుడు వినియోగదారులకు వెంటనే ఓటీపీ వస్తుందని, అయితే గ్యాస్ డెలివరీ ఇచ్చేటప్పుడు ఆ ఓటీపీ తమకు చెప్పాల్సి ఉన్నప్పటికీ సదరు వినియోగదారుడు అందుబాటులో లేకపోవడం, లేదా వచ్చిన మెసేజ్ అప్పుడే డిలీట్ చేస్తున్న కారణంగా గ్యాస్ డెలివరీ ఇవ్వలేకపోతున్నామన్నారు. వినియోగదారులు ఓటీపీ చెబితేనే గ్యాస్ డెలివరీ ఇచ్చే విధంగా ప్రభుత్వం కొత్త నిబంధన విధించిందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆముదాలవలస శ్రీశివానీ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ఒక ప్రకటనలో వెల్లడించారు. వినియోగదారులు గ్యాస్ బుక్ చేసేటప్పుడు వచ్చిన ఓటీపీని గ్యాస్ డెలివరీ అయ్యేంత వరకు తమ దగ్గరే ఉంచుకుని, గ్యాస్ డెలివరీ ఇచ్చే సమయంలో ఆ ఓటీపీని డెలివరీ బాయ్‌కు చెప్పాలని కోరారు.

# వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి




కోటబొమ్మాళి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా ఎక్కడికక్కడ మురికినీరు పేరుకుపోయిందని, దీని వలన వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి బావుల్లో క్లోరినేషన్, బావులు చుట్టు, పాఠశాల పరిసరాల్లోను బ్లీచింగ్ చల్లాలని ఆయన సూచించారు. వైద్యులు, ఎఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు గ్రామాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈయనతో పాటు ఈఓపీఆర్‌డి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# అన్న సమారాధనలతో ముగుస్తున్న వినాయక పూజలు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
ఒకప్పుడు వినాయక నవరాత్రులు వస్తున్నాయంటే రాత్రి వేళల్లో కాలక్షేపానికి బుర్రకథ, రికార్డింగ్ డాన్స్, పౌరాణిక నాటకాల ప్రోగ్రాంలు నిర్వహించేందుకు సుమారు రెండు నెలల ముందు వారిని కలిసి అడ్వాన్సులు చెల్లించేవారు. అప్పటికి మంచి కళాకారులతో కూడిన ప్రోగ్రాం దొరికేది కాదు. దీంతో వినాయక నవరాత్రులు వచ్చాయంటే కళాకారులకు పండగలా ఉండేది. కాగా ప్రస్తుతం మారుతున్న కాలమాన పరిస్థితులు, పోలీసుల చట్టపరిధి చర్యలు, వాతావరణ పరిస్థితులు వల్ల క్రమేపి కళలకు స్వస్తి చెప్పి నిమజ్జనం రోజున అన్నసమారాధనతో పూజలు ముగిస్తుండటం, కులమత బేధం లేకుండా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో ప్రతి ఒక్క పూజా నిర్వాహకులు ముఖ్యంగా నవరాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసే ఇతర కార్యక్రమాలు కన్నా అన్న సమారాధనకే భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు విరివిగా ఇవ్వడంతో నిర్వాహకులు కూడా తక్కువ ఖర్చుతో ఎక్కువ పేరు తెస్తున్న అన్నదానానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. వినాయక నవరాత్రులు సందర్భంగా మంగళ వారం కోటబొమ్మాళి చిన్నపొందరవీధిలో సుమారు 5వేలు మంది భక్తులకు, కొత్తకోట మెయిన్‌రోడ్డుపై సుమారు 3వేలు మంది భక్తులకు ఆయా కమిటీ సభ్యులు అన్నసమారాధన నిర్వహించారు.

# అన్నదానం మహాదానం

## - ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

## - ఎస్ఎం పురంలో 3 వేల మందికి అన్నదానం



ఎచ్చెర్ల, సెప్టెంబర్ 10, ప్రభాత వార్త :
దానాలు అన్నిట్లోనూ అన్నదానం మహాదానంతో సమానం అని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఎస్ఎం పురం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సూర శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలబడుతుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తులతో జరుపుకుంటూ లోక రక్షణ కోసం పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామాల్లోని యువత కలిసికట్టుగా ఉంటూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీర్చుకున్న భక్తులు ఎంతో సంతృప్తి చెందుతారని తెలిపారు. అందుకే గత కొన్నేళ్లుగా ఎచ్చెర్ల, శ్రీకాకుళం నగరంలోని అనేక ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం తనకు ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదని భావిస్తారని చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 3000 మంది గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# ఉప ముఖ్యమంత్రిని కలసిన గ్రామ సర్వేయర్స్ సంఘం నాయకులు



రణస్థలం, సెప్టెంబర్ 10, ప్రభాత వార్త :
ఇటీవల వరదల కారణంగా రాష్ట్రంలో పలు ముంపు ప్రాంతాల ప్రజలకు సహాయార్థం పంచాయతీ రాజ్ శాఖ అదీనంలోని గ్రామ వార్డ్ సచివాలయ శాఖలో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లు తమ యొక్క ఒక రోజు మూల వేతనం నుంచి విరాళంగా 80 లక్షల చెక్‌ను సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్స్ సంఘం తరపున అందించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో గ్రామ వార్డ్ సచివాలయంలో ఉద్యోగుల పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బూరాడ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు

## - రూ. కోటి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం





కోటబొమ్మాళి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
కోరిన కోర్కెలు తీర్చే స్థానిక శ్రీకొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు తాజాగా దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ, పాడిపరిశ్రమ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కొత్తమ్మతల్లి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వానికి నివేదించిన మేరకు ఎండోమెంట్ శాఖ స్పందిస్తూ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్వహణ కోసం కోటి రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. ఉత్సవాలు అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా ఒడిశా, ఛత్తీస్‌ఘఢ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల వంటి సుదూర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. అయితే ఆది, మంగళ, గురువారంలే కాకుండా శ్రావణ మాసంలో శుక్రవారాల్లో కూడా వేలాది మంది భక్తులు రావడంతో ఈ ఆలయం ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. అయితే ఈ ఉత్సవాలు జిల్లా కలెక్టర్, రెవెన్యూ, పోలీస్ వంటి శాఖలు సమన్వయంగా నిర్వహించాలని దేవాదాయశాఖ ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. దీనికి కేటాయించిన నిధులను శ్రీసూర్యనారాయణ దేవాలయం నిధుల నుంచి సమకూర్చడం జరుగుతుందని వెల్లడించింది. మంత్రి అచ్చెన్నాయుడు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. కొత్తమ్మతల్లి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా కృషి చేసిన మంత్రి అచ్చెన్నాయుడుకు స్థానిక దేవాదాయశాఖ అధికారులతో పాటు స్థానిక దేశం నేతలు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, కర్రి అప్పారావులతో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదర్శ ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



పాతపట్నం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పాతపట్నం ఆదర్శ పాఠశాల వృక్షశాస్త్ర ఉపాధ్యాయుడు అప్పలరాజు కె.వి. రత్నకుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు తులగాపు ప్రసాదరావు సన్మాన పత్రాన్ని రచిస్తే దాన్ని మురళి మాస్టారు విద్యార్థులకు చదివి వినిపించారు. ప్రిన్సిపాల్ రత్నకుమారి మాట్లాడుతూ అప్పలరాజు మాస్టారు సేవలు అనిర్వచనీయమని త్వరలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అప్పలరాజు మాస్టారు సేవలను కొనియాడి సత్కరించారు.

# స్వర్ణ భారతి పాఠశాల తనిఖీ చేసిన ఎంఇఓ



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
స్వర్ణభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌ను ఎంఈఓ కె.అప్పారావు వార్షిక తనిఖీ నిర్వహించారు. ఐదుగురు లైనింగ్ అధికారులతో తనిఖీ చేపట్టారు. రికార్డులు పరిశీలించారు. విద్యాబోధన, విద్యార్థుల సామర్థ్యం పరీక్షించారు. ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి తనిఖీలకు సహకరించారు.

# టెక్కలిపాడు, గొల్లపేట గ్రామాల్లో వైద్య శిబిరాలు



జలుమూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చల్ల వంశీకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం టెక్కలిపాడు, గొల్లపేట గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించబడింది. ముందస్తు చర్యల్లో భాగంగా సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ఫ్రైడే, డ్రైడేలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని దోమతెరలు వాడాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో అన్ని బావుల్లో క్లోరినేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చల్ల వంశీకృష్ణ చిన్నరాజులు, ఎఎన్‌ఎం ఆదిలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి స్వాతి, హెల్త్ అసిస్టెంట్ చిన్నారావు, రవి, వెంకటరావు, ఆశాలు శార్వాణి, అప్పలనరసమ్మ పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ రైతులకు జిల్లేడు ద్రావణం పంపిణీ



కొత్తూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
మండల కేంద్రమైన కొత్తూరులో ఎన్ఎఫ్ఏ ముసలయ్య డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం 200 లీటర్ల జిల్లేడు ద్రావణం పంపిణీ చేయడం జరిగింది. జిల్లేడు ద్రావణం వల్ల కలిగే ఉపయోగాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ ద్రావణం వల్ల ప్రధాన పంటకు వచ్చే పొటాష్ లోపం నివారిస్తుందని రైతులకు వివరించారు. అలాగే మొక్కకి కావల్సిన సూక్ష్మపోషకాలను కూడా అందిస్తుందన్నారు. వీటితో పాటు చిన్న చిన్న రసం పీల్చే పురుగులు కూడా నివారిస్తుందని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఎన్ఎఫ్ఎ ముసలయ్య, డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, పెంటయ్య, ఐసిఆర్ పి.రమణయ్య, మాధవి, భూదేవిలతో సహ పలురువు రైతులు పాల్గొన్నారు.

# 160 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు




సంతబొమ్మాళి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
జాతీయ అంధత్వ మరియు దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో సంతబొమ్మాళి మండలం ఆకాశ లక్కవరం ప్రాథమికోన్నత పాఠశాలలో 160 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారని ప్రధానోపాధ్యాయులు కె.కనకరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు కార్యక్రమంలో ప్రతి విద్యార్థికి కంటి పరీక్ష చేయడం వలన దృష్టిలోపం ఉన్నట్లయితే ముందుగానే గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో ఆప్తాల్మిక్ అధికారి ఎం.ఆర్.కె.దాస్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న 5 మందిని గుర్తించి ఉచిత కళ్లద్దాలకు సిఫార్సు చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు బి.సూర్యకళ, ఎంఎల్‌హెచ్‌ప జి.దేవి, ఆరోగ్య కార్యకర్త షేక్ నాగూర్ బిబి, ఆశా కార్యకర్త పి.రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వెచ్చా సంతోష్ చెప్పారు. ఈదుపురం పిహెచ్‌సిలో యూత్ క్లబ్ ఆఫ్ బెజ్జిపురం యూనిట్ ట్రక్కర్స్ ప్రోజెక్ట్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. 1097 టోల్ ఫ్రీ నెంబర్ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమ్య, హెల్త్ ఎడ్యుకేటర్ రవికుమార్, గోవిందమ్మ పాల్గొన్నారు.

# ఈనెల 12న ఆటల పోటీలకు ఎంపిక



వీరఘట్టం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
ఈ నెల 12వ తేదీన స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వివిధ ఆటల పోటీలకు సంబంధించి ఎంపికలను నిర్వహించనున్నట్లు స్థానిక ప్రధానోపాధ్యాయులు సుంబుర వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం హైస్కూల్ ఆవరణలో పీడీలు, వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో 17 సంవత్సరాలు మరియు 14 సంవత్సరాలు బాల, బాలికలకు మండల స్థాయిలో ఎంపికలు జరుగుతాయన్నారు. ఇందులో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికోయిట్ మొదలగు గేమ్స్ ఉంటాయని, కావున క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో మన్యం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ గౌరవ అధ్యక్షులు ఎం.ఎం.రామకృష్ణ, ఎస్వీ రమణ మరియు మండల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్దకొజ్జిరియా గ్రామంలో ఫీవర్ టెస్ట్‌లు



కంచిలి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
మండలంలో గల పెద్దకొజ్జిరియా గ్రామంలో సీజనల్ వ్యాధులు దృష్ట్యా ప్రజలకు జ్వరాలు ప్రబలకుండా ఫీవర్ టెస్ట్‌లు మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంఎస్‌పల్లి వైద్యాధికారి బి.సాయి హర్షిత, ఏఎన్‌ఎం, ఎంఎల్‌పిహెచ్, ఆశాలు, ఎంఎస్‌పల్లి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


శ్రీకాకుళం వార్త




# ఆహారంలో కొరవడుతున్న నాణ్యత..!



ఆమదాలవలస, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
పట్టణంలో చాలా హోటళ్లు, దాబాల్లో తినుబండారాల్లో కల్తీ జరుగుతూనే ఉంది. రంగు పూసి ఆహారాలను తయారు చేస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. పదేళ్ల క్రితం పట్టణంలో రంగులు పూసి ఆహార పదార్థాలు తయారీ చేస్తోన్న వాటిపై పట్టణానికి చెందిన ఓ వ్యక్తి కోర్టులో కేసు వేస్తే నేరం రుజువు కావడంతో సదరు వ్యాపారికి అపరాధ రుసుం విధించి శిక్ష వేసిన రోజులు కూడా ఉన్నాయి. కానీ వ్యాపారుల్లో మాత్రం చలనం రాలేదు. ఎప్పటిలాగే ఆహారపదార్థాల్లో రంగులు పూస్తున్నారు. కల్తీలు, నకిలీలకు తోడు అధికారుల పర్యవేక్షణ లోపించిన తరుణంలో ఏం తినాలన్నా భయపడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఆహార కల్తీ, నాణ్యతలపై పర్యవేక్షణ లోపించడంతో ప్రజారోగ్యంతో అక్రమార్కులు చెలగాటమాడుతున్నారు. కాచిన నూనెనే ఒకటికి మూడుసార్లు కాచి వంటలు చేయడం, మాంసం ఫ్రిజ్‌లో నాలుగైదు రోజులు ఉంచి వాటితోనే వంటకాలు చేయడం హోటళ్లలో పరిపాటిగా మారింది. కారం నుంచి చింతపండు వరకు బియ్యం నుంచి చికెన్ వరకు, తాగునీటి నుంచి నూనెల వరకు అన్ని కల్తీలమయమవుతున్నాయి. కాలే కడుపులతో ఆకలి తీర్చుకుందామనుకుని హోటళ్లకు వెళితే రోగాలు ఉచితంగా లభించే దుస్థితి ఏర్పడుతుంది. పట్టణంలో దాదాపు 40 హోటళ్లు, 7 దాబాలు ఉండగా అందులో కేవలం 20 హోటళ్లలో చికెన్‌తో తయారు చేసే పదార్థాలు ఉంటాయి. హోటళ్లు, దాబాల్లో ఎక్కువగా మాంసం వంటకాల్లో కల్తీ జరుగుతుంది. చికెన్ బిర్యానీ, చికెన్ కూరలు వంటి వాటిలో హోటల్ యజమానులు రంగులు వేసీ కల్తీ చేస్తున్నారు. దీంతో ఆహార పదార్థాలు పూర్తిగా రంగు మారి ఎంతో సువాసనలు వెదజల్లుతున్నాయి. వీటిని తినేవారికి వడ్డించడంతో రోగాలు బారిన పడుతున్నారు. మాంసం హోటళ్లలో చాలా వరకు ప్రతి ఆహార పదార్థానికి రుచి, రంగు రావాలని కల్తీ చేస్తూ వంటకాలు చేస్తున్నారు. దీంతో పాటు నూనెలను కూడా కల్తీ చేయడంతో కడుపులు చెడిపోయి తినేవారు అనారోగ్యాలకు గురవుతున్నారు. హోటళ్లల్లో కల్తీలు జరగకుండా మున్సిపల్ అధికారులు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. ప్రతినెలా తనిఖీలు చేస్తే ఆహార పదార్థాలలో ఏమి కలుపుతున్నారో తెలిసేది. కనీసం మున్సిపల్ అధికారులు పరిశీలన చేసే దాఖలాలు కూడా కనిపించక పోవడంతో కల్తీ రాజ్యం పెరుగుతుంది.

# ఇంకా మురికి నీటిలోనే పాఠశాల భవనాలు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
మండలంలో పలు పాఠశాల భవనాలు ఇంకా బురద మయంలో ఉన్నాయి. ముఖ్యంగా హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్నహరిశ్చంద్రపురం ప్రభుత్వ పాఠశాల, కోటబొమ్మాళి బాలికల పాఠశాల, తర్లిపేట పాఠశాలతో పాటు పలు పాఠశాలలు ఇంకా బురదలోనే ఉన్నాయి. దీంతో విద్యార్థులు నానా అవస్థలు పడాల్సి వస్తోంది. కొన్ని పాఠశాలలో ప్రైవేటు వ్యక్తులు పశువులు కట్టడం, ప్రహరీ గోడలు లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయా గ్రామస్తులు విమర్శిస్తున్నారు. చిన్నహరిశ్చంద్రపురం పాఠశాల లోతట్టు ప్రాంతం కావడం వల్ల వర్షం నీరు బయటకు వెళ్లకపోవడం, పిచ్చి మొక్కలు పెద్దఎత్తున పేరుకుపోయి అందులో ఉన్న అంగన్వాడీ కేంద్రం చుట్టూ కూడా మురికి నిల్వ ఉంటుందని, పాఠశాల ప్రాంగణంలోనే పశువులు కడుతున్నారని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలలను పరిరక్షించే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# సత్యసాయి ఆశీస్సులతో గర్భిణీలకు నారాయణసేవ



నరసన్నపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో మంగళవారం మారుతి నగర్ సత్యసాయి మందిరం ఆధ్వర్యంలో మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 60మంది గర్భిణీ స్త్రీలకు నారాయణసేవ చేశారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం తల్లి ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని, సత్యసాయి అనుగ్రహ ఆశీస్సులతో పండంటి బిడ్డలను కనాలని నారాయణసేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల సహాయకులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రతి నెల 9వ తేదీన ఇదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జరుగుతుందని సాయి సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ ఎం.అమ్మాయమ్మ సమితి కన్వీనర్ ఎం.ఎల్.నాయుడు, జామి రామకృష్ణ, ఆర్.నిర్మల, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# జేసీఐ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
జేసీఐ వారోత్సవాల్లో భాగంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక డెంటిస్ట్ డాక్టర్ మోహన్ వెంకటేష్ వైద్య సేవలందించారు. అనంతరం డిగ్రీ కళాశాలలో సీపీఆర్‌పై అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ ట్రైనర్ రూప, అధ్యక్షులు షన్ముఖరావు, ఢిల్లేష్, కాళ్ల జయదేవ్ యాదవ్, ప్రిన్సిపాల్ శిరీష, డిగ్రీ ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్ పాడి తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల మాధ్యమంపై గందరగోళం

ఆమదాలవలస, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :
పది పరీక్షల మాధ్యమంపై గందరగోళం ఏర్పడిందని డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి పేడాడ కృష్ణారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. అప్పటి ప్రభుత్వం 2022లో 84, 85 జీఓల ద్వారా విద్యాశాఖ ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. 1 నుంచి 10 తరగతుల వరకు సింగిల్ మాధ్యమంలో బోధించాలని ఆదేశించడమైందని చెప్పారు. దీంతో పాటుగా 2024-25 విద్యా సంవత్సరానికి మార్చి 2025లో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలోనే పరీక్షలు రాయాలని కూడా పేర్కొనడం గందరగోళానికి దారి తీస్తుందన్నారు. పై ఉత్తర్వులు మాతృభాష మాధ్యమానికి ఆటంకంగా ఉందనే భావనతో భాషాభిమానులైన గుంటుపల్లి శ్రీనివాస్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ పక్షాన డబ్బీరు రమేష్ పట్నాయక్ హైకోర్టును ఆశ్రయించినట్టు గుర్తు చేశారు. కేసు న్యాయస్థానం పరిధిలో ఉందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మానవ వనరుల శాఖ మంత్రి బదులిస్తూ ఆంగ్ల మాధ్యమంతో పాటు మాతృభాషా మాధ్యమాలను కూడా ప్రోత్సహిస్తామని ప్రకటన చేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఇంత వరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు భాషా మాధ్యమంపై ఒక స్పష్టమైన ఆదేశాలను జారీ చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా మార్చి 2025లో పదవ తరగతి పరీక్షలు రాయదలచిన విద్యార్థులు ఏ మాధ్యమంలో చదువుకోవాలో, ఏ మాధ్యమంలో పది పరీక్షలు రాయాలో తెలియని అయోమయానికి గురి కావడం జరుగుతుందని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాబడి మూడు నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులు ఏ మాధ్యమంలో బోధించాలో తేల్చుకోలేని గందరగోళ పరిస్థితులకు గురి కావడం జరుగుతుందన్నారు.


**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ అయిన శ్రీ పైడి రవికుమార్, తండ్రి సత్యనారాయణ, నివాసం : గుజరాతీపేట, శ్రీకాకుళం టౌన్ మరియు మునిసిపాలిటీ వారు నాకు ఇచ్చిన భోగట్టాపై యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీ పైడి రవికుమార్, తేది. 15.07.2024 శ్రీకాకుళం పట్టణం పి.యన్.కోలనీలో వున్న తన ఇంటి నుండి ఆర్.టి.సి. కాంప్లెక్స్ వైపు వెలుతుండగా తన యొక్క ఒరిజినల్ రిజిష్టర్ సేల్ డీడ్ తేది.27.07.1993, డాక్యుమెంట్ నెంబర్ 2469/1993, తీసుకుని వెలుతుండగా మార్గమధ్యంలో సదరు ఒరిజినల్ సేల్ డీడ్ పోగొట్టుకున్నారు. నా క్లయింట్ మాత్రమే షెడ్యూల్ దాఖలా ఆస్తికి పూర్తి హక్కు మరియు అనుభవముదారు అయి యున్నారు. కనుక సదరు రిజిష్టర్ సేల్ డీడ్ ఎవరికైన దొరికినట్లయితే నా క్లయింటుకు గాని, నాకు గాని అందజేయ వలసిందిగా నా క్లయింట్ కోరుతున్నారు. నా క్లయింటుకు తేది 25.08.2024న శ్రీకాకుళం 2వ పట్టణ పోలీసుస్టేషన్ వారు నాట్ ట్రేస్‌డ్ సర్టిఫికేట్ జారీచేసియున్నారు. నా క్లయింటు సదరు ఆస్తిని నా క్లయింటు ప్రక్కనవున్న ఆస్తి హక్కు దారులతోపాటు అభివృద్ధి పరచి అపార్ట్‌మెంట్ నిర్మించడానికి M/s. సిద్ధి వినాయక కనస్ట్రక్షన్స్, విశాఖపట్నం వారితో డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ డాక్యుమెంట్ డీడ్ నెం.4775/2023 తో ఎంటర్ అయివున్నారు. సదరు ఆస్తిపై ఎవరికైనా హక్కు లేదా అనుబంధము ఉన్నట్లయినను, విక్రయానికి, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా గాని, ఇతర బ్యాంకులలో గాని లోను తీసుకుని సదరు ఆస్తిని తాకట్టు చేయుటకు ఏమైనా ఆక్షేపణలు మరియు అభ్యంతరములు ఉన్నట్లు అయితే ఈ ప్రకటన ప్రచురించిన నాటి నుండి 7 రోజులు లోగా నాకుగాని, నా క్లయింట్ కు గాని తెలియజేయవలెను.

**రిజిష్టర్డు సేల్ డీడ్ తేది. 27.07.1993,**
**డాక్యుమెంట్ నెం.2469/1993**

**షెడ్యూలు :**
శ్రీకాకుళం జిల్లా, పట్టణంలో మచ్చువానిపేట రోడ్డు, 3వ బ్రిడ్జి రోడ్డు, 3 ప్రతులు మొత్తం విస్తీర్ణం 178.611 చ॥గ॥లు సర్వే నెంబర్ 277-1 లో గలదు.

**కోత తిరుమలరావు,** న్యాయవాది
ఇల్లిసిపురం, శ్రీకాకుళం,
సెల్: 9440550455

11-9pg10.qxd:11-9pg10.qxd 1/1/02 5:53 AM Page 1






# హైదరాబాద్ ఆతిథ్యంలో ప్రొ కబడ్డీ ఆరంభం

**అక్టోబరు 18 నుండి నంబరు 9 వరకూ తొలి దశ**

**ఫస్ట్ మ్యాచ్ బెంగళూరు బుల్స్‌తో తెలుగు టైటాన్స్ ఢీ**

**లీగ్‌లోని 12 టీముల్లో తెలంగాణ, ఆంధ్ర ప్లేయర్లు నిల్**

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)-2024, సీజన్ 11కు సంబంధించి షెడ్యూల్‌ను ప్రకటించారు. ఆరంభ దశ మ్యాచ్‌లకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. అక్టోబరు 18వ తేదీ నుండి ఈ ప్రొ కబడ్డీ లీగ్ టోర్నమెంట్ ప్రారంభం కానుండగా, హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరగనున్న తొలి పోరులో బెంగుళూరు బుల్స్‌తో తెలుగు టైటాన్స్ జట్టు తలపడనుంది. అదే రోజు జరగనున్న రెండో మ్యాచ్‌లో యు ముంబాతో దబంగ్ ఢిల్లీ పోటీ పడుతుంది. ఈ విధంగా రోజుకు రెండు మ్యాచ్‌లు చొప్పున ప్రతీ రోజూ రాత్రి ఒక జట్టు 8 గంటలకు, మరో జట్టు 9 గంటలకు జరగనున్నాయి. ఇందుకుగాను మూడు వేదికల్లో ప్రొ కబడ్డీ లీగ్ మ్యాచ్‌లు నిర్వహించాలని నిర్ణయించగా, అక్టోబరు 18వ తేదీ నుండి నవంబరు 9వ తేదీ వరకూ హైదరాబాద్‌తో తొలి దశ పోటీలు జరగనున్నాయి. ఆ తర్వాత నవంబరు 10వ తేదీ నుండి డిసెంబరు 1వ తేదీ వరకూ నోయిడాలోని ఇండోర్ స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. అనంతరం డిసెంబరు 3వ తేదీ నుండి 24వ తేదీ వరకూ పుణేలో లీగ్ సాగనుంది. ఇక ప్లే ఆఫ్స్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను తర్వాత ప్రకటించానున్నారు. ఈ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్, బెంగుళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ కేసీ, యు ముంబా, తమిళ్ తలైవాస్, పుణెరి పల్టాన్, హర్యానా స్టీలర్స్, బెంగాల్ వారియర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, గుజరాత్ జెయింట్స్, యూపీ యోదాస్, పట్నా ఐరేట్స్ జట్లు పాల్గొంటున్నాయి. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన కబడ్డీ ప్లేయర్లకు ఇందులో నిరాశే ఎదురైంది. ఒక్క ఆటగాడిని కూడా వేలంలో ఫ్రాంచైజీలు కొనుగోలు చేయలేదు. ఈ రెండు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలుగు టైటాన్స్ ఫ్రాంచైజీ కూడా ఇక్కడ నుండి ఒక్క ప్లేయర్‌ను తీసుకోకపోవడం గమనార్హం. చివరకు జమ్మూ కశ్మీర్ నుండి కూడా ఇద్దరు ప్లేయర్లు ఎంపిక అవ్వగా, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్ నుండి ఒక్కొక్కరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రొ కబడ్డీ టోర్నలో హర్యానా రాష్ట్రానికి చెందిన ఆటగాళ్లదే పూర్తి ఆధిపత్యం నడుస్తోంది. ఆ రాష్ట్రం నుండి అత్యధికంగా 106 మంది ఆటగాళ్లు ఈ ప్రొ కబడ్డీ టోర్నీలో భాగమయ్యారు. ఆ తర్వాత మహారాష్ట్ర నుండి 39 మంది, తమిళనాడు నుండి 22 మంది, ఉత్తరప్రదేశ్ నుండి 21 మంది కబడ్డీ ప్లేయర్లు ఈ ఫ్రాంచైజీ లీగ్‌లో పాల్గొనబోతున్నారు.

## రెండో రోజూ అఫ్ఘాన్, న్యూజీలాండ్ మ్యాచ్ రద్దు



**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో తొలిసారిగా టెస్టు మ్యాచ్ ఆడేందుకు సిద్ధమైన ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు వరుసగా అడ్డంకులు తప్పడం లేదు. రెండో రోజు మంగళవారం ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ మళ్లీ రద్దయింది. దీంతో ఇరు జట్ల ఆటగాళ్లు తీవ్ర అసంతృప్తితో స్టేడియం నుండి నిష్క్రమించారు. భారత్‌లోని నోయిడా వేదికగా సోమవారం ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన టెస్టు మ్యాచ్ వర్షం కారణంగా అసలు టాస్ పడ లేదు. దీంతో రెండో రోజు మంగళవారం మరో అర్ధగంట అదనంగా మ్యాచ్‌కు కేటాయిస్తూ అంపైర్లు నిర్ణయం తీసుకున్నారు. అయితే నోయిడా స్పోర్ట్స్ కాంప్లెక్స్ మైదానంలో సరైన వసతి లేని కారణంగా ఈ రోజు కూడా ఒక్క బంతి కూడా పడకుండా మ్యాచ్ రద్దయింది. కాగా స్వదేశంలో మ్యాచ్‌లు నిర్వహించే పరిస్థితి లేఇన కారణంగా ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తటస్థ వేదికలను ఎంచుకుంటోంది. ఈ క్రమంలో తొలిసారిగా కివీస్‌తో టెస్టు ఆడేందుకు భారత్‌లోని గ్రేటర్ నోయిడా మైదానాన్ని ఎంచుకుంది. ఇందుకు సంబంధించిన భారత్ క్రికెట్ నియంత్రణ మండలి నుండి కూడా ఆమోదం రావడంతో ఇరు జట్లు నాలుగు రోజుల క్రితమే నోయిడా చేరుకున్నాయి. అయినా వర్షంతో పాటు, స్టేడియంలో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులో లేకపోవడంతో ఎండ కాస్తేనే తప్ప గ్రౌండ్ ఆరే పరిస్థితి లేదు. దీంతో రెండు రోజులుగా నోయిడాలో వర్షం లేకపోయినా, వాతావరణం మాత్రం పొడిగా లేదు. అయినప్పటికీ సూపర్ ఫ్యాన్లతో ఆరబెట్టేందుకు సిబ్బంది ప్రయత్నించినా గ్రౌండ్ చక్కబడ లేదు. ఫలితంగా రెండో రోజు కూడా ఆట రద్దు చేయాల్సి వచ్చింది.

## ఆసీస్‌తో నేటి తొలి టి20కై ఇంగ్లండ్ జట్టు రెడీ

**ఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో ఇంగ్లండ్ తలపడనుంది. ఇందులో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగుతున్న తొలి మ్యాచ్ కోసం తుది జట్టును మంగళవారం ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ మ్యాచ్‌లో ముగ్గురు ఇంగ్లండ్ ఆటగాళ్లు జేకబ్ బేథెల్, ఓవర్టన్, జోర్డన్ కాక్స్ టీ20లో అరంగేట్రం చేయనున్నారు. రెగ్యులర్ కెప్టెన్ జోస్ బట్లర్ గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం కావడంతో ఫిల్‌స సాల్ట్ ఇంగ్లండ్ తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. సౌతాంప్టన్ వేదికగా బుధవారం ఈ మ్యాచ్ జరగనుంది. భారత్ కాలమానం ప్రకారం రాత్రి 11 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఇక ఆసిస్‌తో తొలి టీ20 కోసం ఇంగ్లండ్ జట్టులో ఫిల్ సాల్ట్ (కెప్టెన్), విల్ జాక్స్, జోర్డన్ కాక్స్, లియామ్ లివింగ్‌స్టోన్, జేకబ్ బెథెల్, సామ్ కర్రన్, జేమీ ఓవర్టన్, జోఫ్రా అర్చర్, అదిల్ రషీద్, సాకిబ్ మహమూద్, రీస్ టాప్లే ఉన్నారు.

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్‌కు వెళ్లేదెవరు?

### టీమిండియా బరిలో 7 టి20, 10 టెస్ట్

**ఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఏ టీమ్‌లు చేరుకుంటాయనేది ఆసక్తిక రంగా మారింది. అగస్టు 7న శ్రీలంకతో చివరి మ్యాచ్ ఆడిన భారత్ జట్టు ఇప్పుడు మళ్లీ రంగంలోకి దిగేందుకు సిద్ధమైంది. వచ్చే ఆరు నెలల్లో టీమిండియా 7 టీ20లు ఆడనుంది. కానీ మధ్యలో 10 టెస్టు మ్యాచ్‌లు కూడా ఆడాల్సి ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ కావడంతో ఈ మ్యాచ్‌లే టీమిండియాకు నిర్ణయాత్మకం కానున్నాయి. ఈ మ ఊడు సిరీస్‌ల ద్వారా టీమిండయా వరల్డ్ టెస్ట్ ఛాంపియణ్‌షిప్ ఫైనల్ ఫైట్ కూడా ఖరారు కానుంది. బంగ్లాదేశ్‌లో 2 మ్యాచ్‌లు, న్యూజిలాండ్‌తో 3 మ్యాచ్‌లు క్లీన్‌స్వీప్ చేస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్ ఆడటం ఖాయం. దీని ప్రకారం ఈ నెల 19వ తేదీ నుండి బంగ్లాదేశ్‌తో ప్రారంభం




కానున్న సిరీస్ ద్వారా భారత్ జట్టు తిరిగి టెస్టు క్రికెట్‌లోకి రానుంది. ముఖ్యంగా ఈ నెల 19 నుండి జనవరి 7 వరకూ 3 టెస్టుల సిరీస్‌లు ఆడనుంది. ఈ టెస్టు సిరీస్‌లో భారత్ జట్టు మొత్తం 10 మ్యాచ్‌లు ఆడనుంది. ఇక్కడ బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్టు టీమిండియాకు ప్రత్యర్థులుగా కనిపించడం విశేషం. ఈ సిరీస్‌లు భారత్‌కు చాలా కీలకం. ఈ మూడు సిరీస్‌ల ద్వారా టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరే అవకాశం తప్పనిసరి. బాంగ్లాదేశ్‌తో 2 మ్యాచ్‌లు, న్యూజిలాండ్‌తో 3 మ్యాచ్‌లు క్లీన్ స్వీప్ చేస్తే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్ ఆడటం ఖరారవుతుంది. ఇక బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌లతో జరిగే సిరీస్‌లో టీమిండియా కొన్ని మ్యాచ్‌లు ఓడిపోతే ఆస్ట్రేలియాతో జరిగే 5 మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్ నిర్ణయాత్మకమవుతుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా పర్యటకు ముందే బంగ్లాదేశ్, కివీస్‌లతో జరిగే సిరీస్‌లను చేజిక్కించుకుని తద్వారా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవాలని టీమిండియా పట్టుదలతో ఉంది.




## జీరో స్కోరుకే ఆరుగురు ఔట్

### మంగోలియాపై 13 బంతుల్లో మలేసియా గెలుపు

**ఢిల్లీ:** కొద్ది రోజుల క్రింత కేవలం 17 పరుగులకే ఆలౌట్ అయి టీ20 క్రికెట్‌లో రెండో అత్యల్ప స్కోరుకు ఇన్నింగ్స్ ముగించినమంగోలియా జట్టు, ఇప్పుడు మరో ఘోర పరాజయాన్ని చవి చూసింది. మలేషియాతో జరిగిన మ్యాచ్‌తో మంగోలియా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో అత్యంత చెత్త జట్టుగా గుర్తింపు తెచ్చుకుంది. జట్టులోని ఆరుగురు బ్యాట్స్‌మెన్లు ఒక్క పరుగు కూడా చేయ కుండా జీరో స్కోరుతో ఔట్ కాగా, ఒక్కరే 8 పరుగులు చేయడం మినహా, మిగిలిన వారు 4 పరుగుల కంటే ఎక్కువ స్కోరు చేయలేకపోవడం, ఒక బ్యాట్స్‌మెన్ మాత్రమే ఏకైక బౌండరీ కొట్టడం ఈ మ్యాచ్‌కు హైలెట్స్‌గా నిలిచింది. మలేషియాలోని యూకేఎం ఓవల్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ క్వాలిఫయర్ మ్యాచ్‌లో మంగో లియన్ జట్టు మరోసారి పేలవ ప్రదర్శన చేసి 31 పరుగులకే ఆలౌట్ అయింది. అయితే ఈ లక్ష్యాన్ని ఛేదించిన మలేషియా జట్టు కేవలం 13 బంతుల్లోనే విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మంగోలియా అతికష్టం మీద 16.1 ఓవర్లలో 31 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ జట్టులోని ఆరుగురు బ్యాట్స్‌మెన్లు అసలు ఖాతా తెరవ లేక సున్నాకే పెవిలియన్ చేరారు. ఓపెనర్ మోహన్ వివేకానందన్ 26బంతుల్లో 8పరుగులు చేసి జట్టులో టాప్ స్కోరర్‌గా నిలివడం విశేషం. అతనుతప్ప మరే ఇతర బ్యాట్స్‌మెన్లు 4 పరుగుల కంటే ఎక్కువ స్కోరు చేయలేకపోయారు. ఇక ఈ మ్యాచ్‌లో ఒకే ఒక్క మంగోలియన్ బ్యాట్స్‌మన్ మాత్రమే ఏకైక బౌండరీని కొట్టాడు. ఎంఖ్‌బాత్ బత్‌ఖుగ్ 5 బంతుల్లో ఒక బౌండరీతో 4 పరుగులు చేశాడు. మలేషియా తరపున విరణ్ దీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 4 ఓవర్లలో కేవలం 5 పరుగులిచ్చి 4 వికెట్లు తీశాడు. వీరితో పాటు రిజ్వాన్ హైదర్, పవన్‌దీప్ సింగ్, విజయ్ ఉన్ని, మహ్మద్ అమీర్, సయ్యద్ అజీజ్ ఒక్కో వికెట్ తీశారు. ఇక మంగోలియా ఇచ్చిన 31 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన మలేషయా కెప్టెన్ సయ్యద్ అజీజ్ అత్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను కేవలం 11 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 281.82 స్ట్రైక్ రేట్ వద్ద అజేయంగా 31 పరుగులు చేశాడు. కాకపోతే జుబైద్ 3 పరుగుల సహకారం అందించాడు. ఈ ఓటమితో మంగోలియా టీ20 ప్రపంచకప్ అర్హత కల కూడా గల్లంతైంది. కాగా మంగోలియా ఇప్పటికే కువైట్, హాంకాంగ్, మయన్మార్, సింగపూర్, మాల్దీవుల చేతిలో ఘోర పరాజయం పాలైంది.

## ఆ కంపెనీతో రూ.కోట్లు సంపాదించిన సెబి చీఫ్

### కాంగ్రెస్ మరో ఆరోపణ

**ముంబై, సెప్టెంబరు 10:** హిండెన్‌బర్గ్ ఆరోపణల తర్వాత నుంచి రెగ్యులేటరీ సంస్థ సెబి చీఫ్ మాధవి పురీ బుచ్‌ను మరిన్ని వివాదాలు చుట్టుముడుతున్నాయి. తాజాగా ఆమెపై కాంగ్రెస్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. సెబి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తూ ఆమె ఉద్దేశపూర్వకంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడ్డారని ఆరోపించింది. తన సొంత కంపెనీ నుంచి రూ.కోట్లు గడించారని పేర్కొంది. సెబీలో చేరిన తర్వాత తన సొంత అడ్వైజరీ కంపెనీ అగోరా ప్రైవేట్ లిమిటెడ్ కార్యకలాపాలు నిలిచిపోయినట్లు మాధవి చెప్పారు. కానీ ఆ సంస్థ సర్వీసులు కొనసాగడమే కాకుండా, 2016-2024 మధ్యరూ.2.95 కోట్ల మేర ఆదాయం గడించింది. ఈ కంపెనీకి మహీంద్రా అండ్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, పిడిలైట్, ఐసిఐసిఐ, విసు లీజింగ్ అండ్ ఫైనాన్స్, సెర్‌కార్ప్ వంటివి క్లయింట్‌లుగా ఉన్నాయి. ఒక్క మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ నుంచే ఆ కంపెనీకి రూ.2.59 కోట్ల ఆదాయం వచ్చింది. ఇది సెబి నిబంధనలను ఉల్లంఘించడమే అని కాంగ్రెస్ ఆరోపించింది. అంతేకాకుండా మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ నుంచి మాధవి భర్త దావల్ రూ.4.78 కోట్ల మేర ఆదాయం పొందారని కాంగ్రెస్ తెలిపింది. మాధవి సెబి బోర్డులో పూర్తిస్థాయి సభ్యురాలుగా ఉన్న సమయంలోనే ఆమె భర్త ఈ ఆదాయాన్ని అందుకున్నారు అని ఆరోపించింది. కాగా ఇటీవల కూడా ఆమెపై కాంగ్రెస్ ఆరోపణలు చేసిన విషయం విదితమే. ముంబైలో మాధవికి చెందిన ఓ ప్రాపర్టీని సెబి దర్యాప్తు చేస్తున్న




ఓ సంస్థకు అద్దెకి ఇచ్చినట్లు పేర్కొంది. దాన్నుంచి ఆమె ఆదాయం పొందుతున్నట్లు ఆరోపించింది. మాధవి 2017లో సెబీలో చేరారు. 2022లో చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే 2019 నుంచి ఈ కంపెనీని తన భర్తే నిర్వహిస్తున్నారని మాధవి గతంలో తెలిపారు. అగోరాలోని తన వాటాలన్నింటిని 2022లో తన భర్తకు బదిలీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికీ అందులో ఆమెకు వాటాలున్నట్లు కొన్నికథనాలు చెబుతున్నాయి.

## 'ఇవి' సబ్సిడీపై కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** ఎలక్ట్రిక్ వాహనాలకు అందించే సబ్సిడీలకు తాను వ్యతిరేకం కాదని కేంద్ర రోడు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. రానున్న రెండేళ్లలో ఈవీ ధర పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఉంటుందన్నారు. భారత ఆటోమోటివ్ కాంపోనెంట్ మాన్యు ఫ్యాక్చరర్స్ అసోసియేషన్ 64వ వార్షిక సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో మంత్రి ఈవీలకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై ఈవీలకు ప్రభుత్వం అందించే రాయితీ అవసరం లేదని తెలిపినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. అవి కాస్తా వైరల్‌గా మారడంతో మంత్రి దీనిపై తాజాగా స్పష్టతనిచ్చారు. 'ఈవీలకు సంబంధించి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలకు నేను వ్యతిరేకం కాదు. దీనికి భారీ పరిశ్రమల శాఖ మంత్రిగా నన్ను బాధ్యత వహించాలని, ఈవీలకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరితే ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఈవీలు ప్రారంభమైనప్పుడు ఒక కిలోవాట్ అవర్ సామర్థ్యం కలిగిన లిథియం అయాన్ బ్యాటరీ ధర 150 డాలర్లుగా ఉండేది. ప్రస్తుతం దాని ధర 108-110 డాలర్లుగా ఉంది. ఇది రానున్న



రోజుల్లో రూ.8,300కు తగ్గుతుందని విశ్వసిస్తున్నాను. ఉత్పత్తి ఖర్చులు తగ్గినందున సబ్సిడీ లేకుండా కూడా కంపెనీలు వాటి ఖర్చులను నిర్వహించవచ్చని అంచనా వేశాను అని తెలిపారు. వచ్చే రెండేళ్లలో ఈవీ ధర పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఉంటుంది. కంపెనీల నిర్వహణ ఖర్చులు తగ్గుతున్నాయి. భవిష్యత్తులో సబ్సిడీల అవసరం ఉండకపోవచ్చు. ఒకవేళ ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారీ పరిశ్రమల శాఖ ఈ విభాగానికి మరింత రాయితీలు అవసరమని భావిస్తే, నేను దాన్ని వ్యతిరేకించను అని స్పష్టం చేశారు.

## భారత్‌లో ట్యాబ్లెట్ పిసిల జోరు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ట్యాబ్లెట్ పిసిల అమ్మకాలు భారత్‌లో జోరుగా సాగుతున్నాయి. 2024 ఏప్రిల్-జూన్‌లో దేశవ్యాప్తంగా 18.4 లక్షల యూనిట్లు కస్టమర్ల చేతుల్లోకి వెళ్లాయి. గతేడాది 2023 ఏప్రిల్-జూన్‌తో పోలిస్తే ఈ యేడాది జూన్ త్రైమాసికంలో అమ్మకాలు రెండింతలకుపైగా పెరిగి 129 శాతం వృద్ధి నమోదు చేయడం విశేషం. మార్కెట్ రీసెర్చ్ కంపెనీ ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ ప్రకారం రెండవ త్రైమాసికంలో ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం పెద్ద ఎత్తున ట్యాబ్లెట్ పిసిలను కొనుగోలు చేయడం, అలాగే గతేడాది ఏప్రిల్-జూన్‌లో అమ్మకాలు తక్కువగా ఉండడం 2024 జూన్ త్రైమాసికంలో అధిక వృద్ధి రేటుకు కారణం అయింది. 2023 ఏప్రిల్-జూన్‌లో 8లక్షల ట్యాబ్లెట్ పిసిలు అమ్ముడయ్యాయి. ట్యాబ్లెట్ పిసిల విపణిలో జూన్‌త్రైమాసికంలో 48.7 శాతం వాటాతో శామ్‌సంగ్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. కమర్షియల్ సెగ్మెంట్‌లో 54.1, కంజ్యూమర్ విభాగంలో 38శాతం వాటాను శాంసంగ్ సాధించింది. ఈ కంపెనీ విక్రయాలు ఏకంగా మూడింతలై 9,01,000 యూనిట్లకు చేరుకున్నాయి. ఏసర్ 23.6 శాతం,



ఆపిల్ 9.5, లెనోవో 6.9, షావోమి 4.7శాతం వాటాతో ఆ తర్వాతి స్థానాల్లో పోటీపడుతున్నాయి. ఏసర్ అమ్మకాలు 27 వేల నుంచి 4,37,000 యూనిట్లకు పెరిగాయి. ఆపిల్ 12.3 శాతం వృద్ధితో 1,76,000 యూనిట్ల సేల్స్ సాధించింది. లెనోవో విక్రయాలు 2.8శాతం క్షీణించగా, షావోమి 85.8 శాతం దూసుకెళ్లింది. స్లేట్ ట్యాబ్లెట్ విభాగం గతేడాదితో పోలిస్తే 178.1శాతం పెరిగింది. డిటాచేబుల్ ట్యాబ్లెట్స్ సెగ్మెంట్ 23.6శాతం వార్షిక వృద్ధి నమోదు చేసింది.

## మారుతి నుంచి కొత్త 'ఇవి' కారు

**ముంబై, సెప్టెంబర్ 10:** ప్రముఖ వాహన తయారీ కంపెనీ మారుతి సుజుకి త్వరలో 500 కి.మీ. పరిధి తో కొత్త ఇవి కారును విడుదలచేయడానికి సిద్ధంగా ఉందని సంస్థ ఎంఇ, సిఇఒ హిసాషి టేకుచి సెప్టెంబరు 10న తెలిపారు. ఇండస్ట్రీ బాడీ సియామ్ 64వ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 60 కిలోవాట్-అవర్ బ్యాటరీతో నడిచే కొత్త ఈవీని లాంచ్ చేయబోతున్నాం. ఎగుమతులను పెంచడానికి మరిన్ని ఉత్పత్తులను తీసుకొస్తున్నాం. మా ఉత్పత్తులు, సేవలు, పరిష్కారాలు కస్టమర్ విశ్వాసాన్ని పెంచే విధంగా ఉంటాయని అన్నారు. ఈవీ వాహనాలపై పెద్ద ఎత్తున దృష్టి పెట్టాం. వీటిని యూరప్, జపాన్ మార్కెట్లకు ఎగుమతి చేస్తామని ఆయన అన్నారు. దేశీయ మార్కెట్లో కర్బన ఉద్గారాలను తగ్గించడానికి తమ కార్లలో అన్ని రకాల సాంకేతికతలను వినియోగించుకోవాలని చూస్తున్నాం. ఈవీలు, హైబ్రిడ్ కార్లు కాకుండా, జీవ ఇంధనాలు, హైడ్రోజన్ వంటి మోడళ్లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు కలిగి ఉన్నామని సిఇఒ తెలిపారు. అలాగే ఎగుమతులను 2023 నాటికి పెంచుకోవాలని యోచిస్తున్నట్లు టేకుచి చెప్పారు. ప్రపంచంలో చాలా దేశాలు జీవ ఇంధనాల శక్తిని ఉపయోగిస్తున్నప్పటికీ, భారత్ వేగంగా జీవ ఇంధనాలలో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా మారగలదని, మిగతా దేశాలు భారత్ నుంచి నేర్చుకోవం ప్రారంభించగలవని ఆయన అన్నారు. ప్రత్యేకత దృష్ట్యా అభివృద్ధిచెందిన దేశంగా ఎదగగలదని చెప్పారు.




# వాణిజ్యం

## ఆపిల్ ఫోన్ల అమ్మకాలను పెంచనున్న ఐఫోన్ 16

**వాషింగ్టన్, సెప్టెంబర్ 10:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీ ఆపిల్ తాజాగా ఐఫోన్ 16 సిరీస్‌ను విడుదల చేసిన విషయం విదితమే. ఈ మోడల్ భారత్‌లో ఆపిల్ ఫోన్ల అమ్మకాల కు భారీ ఊతం కల్పిస్తుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. 2024 చివరి నాటికి సుమారు 1.3 కోట్ల ఐఫోన్‌లను విక్రయించడానికి కపంఎనీకి వీలు కల్పిస్తుందని, దీంతో ఆపిల్ వాల్యూమ్‌పరంగా 8శాతం మార్కెట్ వాటాను పొందగలదని విశ్లేషకులు అంచనా వేశారు. ముఖ్యంగా రాబోయే పండుగ సీజన్‌కు ముందు ఫోన్ లాంచ్ కావ డం వల్ల ప్రీమియం స్మార్ట్‌ఫోన్ సెగ్మెంట్‌లో అమ్మకాలపరంగా ఐఫోన్ 16తో పాటు ఇతర ఆపిల్ ఉత్పత్తులు కూడా రికార్డు స్థాయిలో విక్రయాలను నమోదు చేస్తాయని అంచనా. ఇండస్ట్రీ ఇంటెలిజెన్స్ గ్రూప్ సైబర్ మీడియా రీసెర్చ్ హెడ్ ప్రభు రామ్ మాట్లాడుతూ, ఈ కొత్త మోడల్ భారత్‌లో ఆపిల్ వృద్ధి వేగాన్ని మరింత వేగవంతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఎక్కువ మంది కొనుగోలుదారులు పాత మోడల్‌ను విడిచి పెట్టి తాజా ఐఫోన్ మోడల్‌లకు ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. భారతదేశంలో లాంచ్ చేసిన త్రైమాసికం కాలంలో ఐఫోన్ 15తో పోలిస్తే ఐఫోన్ 16 సిరీస్ సంవత్సరానికి 30శాతం పెరుగుతుందని విశ్లేషణ పేర్కొంది. కంపెనీ 2024లో దాదాపు 12.5-13మిలియన్ల ఐఫోన్లను రవాణా చేస్తుందని అంచనా వేస్తున్నాము. అవి భారత్‌లో వాల్యూమ్‌పరంగా దాదాపు 8 శాతం కంటే ఎక్కువ మార్కెట్ వాటాను చేరుకోవడానికి సిద్ధంగాఉన్నాయని విశ్లేషకుల వెల్లడి. రాబోయే నెలల్లో పండుగల కోసం ఐఫోన్ 14, 15, మ్యాక్‌బుక్స్, ఐప్యాడ్‌లు వంటి ఉత్పత్తులపై ధర తగ్గుదలతోపాటు, పలుఆఫర్లు కూడా లభించనుండగా వినియోగదారుల నుంచి వీటి కొనుగోళ్లకు డిమాండ్ పెరిగే అవకాశాలు ఎక్కువ గా ఉన్నాయని కూడా తెలిపింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాల నేపథ్యంలో దేశీయ సూచీలు రాణించాయి. అమెరికా మార్కెట్లు కోలుకోవడంతో ఆసియా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ట్రేడయ్యాయి. దీనికి విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు తోడవ్వడంతో మన సూచీలు రాణించాయి. నిఫ్టీ మళ్లీ 25వేల మార్కు ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,768.72 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయం కాసేపు ఒడుదుడుకులు ఎదుర్కొన్నా, తర్వాత లాభాల్లోనే కొనసాగిందిద. ఇంట్రాడేలో 82,196.55 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచీ, చివరికి 361.75 పాయింట్ల లాభంతో 81,921.29 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 104.70 పాయింట్లు పెరిగి 25,041.10 వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.97గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71 డాలర్లు వద్ద ట్రేడయ్యాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.